f/manamnews
www.manamnews.com
# మనం
జనం కోసం అక్షర యజ్ఞం..
తిరుపతి | సోమవారం • 3-4-2023 • సంపుటి:7 • సంచిక:88 • పేజీలు:8 • వెల:రూ.5
AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM
చైత్రమాసం, సోమవారం, తిథి: త్రయోదశి, ఉ.6.24 నుంచి రేపు ఉ.8.05 వరకు, నక్షత్రం: పుబ్బ, ఉ.7.24 నుంచి రేపు ఉ.9.36 వరకు, వర్జ్యం: సా.4.08-5.53 వరకు, దుర్ముహూర్తం: ఉ.11,55-మ.12.43, రాహుకాలం: ఉ.7.44-9.16 వరకు

## ఇస్రో మరో ఘనత..

**పునర్వినియోగ లాంచ్ వెహికల్ ల్యాండింగ్ మిషన్ సక్సెస్**



**బెంగళూరు, ఏప్రిల్ 2:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘనత సాధించింది. పునర్వినియోగ లాంచ్ వెహికల్ ల్యాండింగ్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. కర్ణాటక చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్)లో ఆదివారం పునర్వినియోగ లాంచ్ వెహికల్ అటానమస్ ల్యాండింగ్ మిషన్‌ని చేపట్టింది. డీఆర్డీవో, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌తో కలిసి సంయుక్తంగా పునర్వినియోగ లాంచ్ వెహికల్ ల్యాండింగ్‌ను పరీక్షించినట్లు ఇస్రో తెలిపింది. ప్రపంచంలోనే తొలిసారి రెక్కలున్న లాంచ్ వెహికల్‌ను హెలికాప్టర్ ద్వారా 4.5 కిలోమీటర్ల ..మిగతా 2లో



2

## పాకిస్తాన్‌లో ఆకలి కేకలు..

ఇప్పటికే 20 మంది మృతి..
50 ఏళ్ల గరిష్టానికి ద్రవ్యోల్బణం



## నేడు సూరత్ కోర్టుకు రాహుల్..

**జైలు శిక్షపై అప్పీలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై రాహుల్ గాంధీ అప్పీల్ చేయనున్నట్లుగా సమాచారం. మోదీ ఇంటిపేరు ఉద్దేశించి చేసిన చేసిన వ్యాఖ్యలపై కోర్టు దోషిగా నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్షను విధించిన విషయం తెలిసిందే. తీర్పుపై అప్పీల్ చేసుకునేందుకు కోర్టు నెల రోజుల సమయం ఇచ్చింది. మెజిస్ట్రేట్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సెషన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. సోమవారం విచారణకు రానున్నట్లు పేరు తెలుపేందుకు ఇష్టపడని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తెలిపారు. ఈ ..మిగతా 2లో



## వైజాగ్ స్టీల్ ప్లాంట్
# ప్రైవేటీకరణను ఆపండి..


**కేంద్రం కుట్రలకు పాల్పడుతోంది : కేటీఆర్**

రూ.5 వేల కోట్లు కేటాయించాలి
విశాఖ ఉక్కు తెలుగు ప్రజల హక్కు
కార్పొరేట్లకు రూ.12లక్షల కోట్ల రుణమాఫీ చేశారు
విశాఖపై ఎందుకు కనికరించరు..
కేంద్రానికి మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించే కుట్రలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తూనే ఉందని తీవ్రంగా మండిపడ్డారు. తాజాగా కేంద్రం దొడ్డిదారిన స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుకు కట్టబెట్టే కుతంత్రానికి తెరలేపిందన్న కేటీఆర్... వర్కింగ్ క్యాపిటల్, ముడి సరుకు కోసం నిధుల సమీకరణ పేరిట స్టీల్ ప్లాంట్ తాళాలను ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు ఏకంగా నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు.

**విశాఖ ఉక్కుకు రూ.5 వేల కోట్లు కేటాయించాలి**

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్న ..మిగతా 2లో



## కరోనా కలవరం..

**దేశంలో భారీగా పెరుగుతున్న కేసులు**

**24 గంటల్లో 3,823 పాజిటివ్‌లు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 :** భారతదేశంలో గత 24 గంటల్లో 3 వేల 823 కొత్త కోవిడ్ -19 కేసులు నమోదయ్యాయి. ఇది నిన్నటితో పోలిస్తే 27 శాతం పెరిగిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్‌లో నిన్న 2 వేల 994 ఉండగా కొత్తగా కరోనా కేసులు నమోదయ్యాయి. అయితే ప్రస్తుతం కేసుల సంఖ్య 16 వేల 354కి పెరిగాయి. దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ కింద ఇప్పటివరకు 220.66 కోట్ల డోస్‌ల కోవిడ్-19 వ్యాక్సిన్‌ను అందించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భారతదేశంలో రోజువారీ కోవిడ్ కేసులు గతంలో కంటే ఇవాళ్టితో పోలిస్తే 27% పెరిగిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. 3,824 మందికి కరోనా వైరస్ పాజిటివ్‌గా వచ్చిందని తెలిపింది. శుక్రవారం, దేశంలో రోజువారీ కోవిడ్ కేసులు 3,095.. శనివారం 2995 వద్ద ఉంది. ఇంతలోనే కరోనా కేసులు పెరుగుతుండటం కలవరపెడుతుంది. మొత్తం యాక్టివ్ పేషెంట్ల సంఖ్య 18 వేల 389కు పెరిగింది. వైరస్ బారిన పడిన వారు మొత్తం ఇన్ఫెక్షన్లలో 0.04% (4,47,22,605). మరోవైపు, రికవరీల ..మిగతా 2లో



## అల్లరి మూకలను తలకిందులుగా వేలాడదీస్తాం

**బీహార్‌లో బీజేపీని గెలిపించండి..**
**కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

**పాట్నా, ఏప్రిల్ 2:** సీఎం నితీష్ కుమార్ అధికార దాహం వల్లే లాలూ ప్రసాద్ యాదవ్ ఒడిలో కూర్చున్నారని విమర్శించారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బీహార్ నవడాలో పర్యటించిన ఆయన జేడీయూ-ఆర్జేడీ-కాంగ్రెస్ మహాఘటబంధన్ కూటమిపై విమర్శలు గుప్పించారు. ఆదివారం నవడా జిల్లాలోని హిసువా ప్రాంతంలో జరిగిన బహిరంగ ..మిగతా 2లో



2

## పెరిగిన పొలిటికల్ హీట్..

# మంత్రులు, ఎమ్మెల్యేల్లో టెన్షన్

కీలక నిర్ణయం దిశగా సీఎం జగన్
కొత్త జోష్ నింపేలా కార్యాచరణ
నేడు ఎమ్మెల్యేలతో భేటీ



**అమరావతి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** ఏపీలో ఎన్నికల రాజకీయం మొదలైంది. ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీ ముఖ్య నేతలతో భేటీ అవుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత టీడీపీ ఇక విజయం తమదే అంటూ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇటు కేబినెట్ విస్తరణ.. పాలనా పరంగా కీలక నిర్ణయాలకు సీఎం జగన్ సిద్ధమవుతున్నారు. ఈ సమయంలో పార్టీ సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు తాజా పరిణామాల నేపథ్యంలో సీఎం ..మిగతా 2లో



## రాహుల్ గాంధీ పది జన్మలెత్తినా.. సావర్కర్ కాలేరు

**కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ఇటీవల అనర్హత వేటు అనంతరం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'నా పేరు సావర్కర్ కాదు. క్షమాపణలు చెప్పను' అని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మండిపడ్డారు. రాహుల్ పది జన్మలెత్తినా సావర్కర్‌లా మారలేరని పేర్కొన్నారు. ఢిల్లీలో ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా ఠాకూర్ ..మిగతా 2లో

## బెజవాడలో మరోసారి డ్రగ్స్ కలకలం..



**బెంగుళూరు నుంచి బెజవాడకు వచ్చిన కిలో ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**విజయవాడ, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** బెజవాడలో మరోసారి ఎండీఎంఏ డ్రగ్స్ కలకలం సృష్టించాయి. బెంగుళూరు నుంచి బెజవాడ వచ్చిన కిలో ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఏపీఎస్ఆర్టీసీ అనంతపురం డిపో బస్ ద్వారా డ్రగ్స్ బస్టాండ్ చేరుకున్నట్లు గుర్తించారు. ఆర్టీసీ డ్రైవర్ వైవీఎస్ రావుకి స్కూల్ బ్యాగ్ ఇచ్చి బెజవాడలో అందజేయాలని ఓ ఆగంతకుడు ఇచ్చినట్లు విచారణలో తెలిసింది. బస్సు విజయవాడ చేరుకున్న తర్వాత అర్ధరాత్రి డ్రైవర్ వైవీఎస్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్యాగ్‌లో ఉన్న బట్టల్లో ఓ ప్యాంటు నడుము చుట్టూ ఉన్న ఓ అంగుళం మందం పట్టీలో నిందితులు డ్రగ్స్‌ను పెట్టి ..మిగతా 2లో

## మంత్రి వర్గంలో మార్పులా?
# అదంతా పబ్లిసిటీ స్టంటే

గడువుకు ముందే ఎన్నికలొచ్చే ఛాన్స్ లేదు
175 సీట్లలో జనసేనకు ఎన్ని సీట్లిస్తారో బాబు చెప్పాలి
మాజీ మంత్రి పేర్ని నాని



**అమరావతి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** మంత్రివర్గంలో మార్పులు ఏవీ లేవని, ఎన్నికలు గడువుకంటే ముందే వచ్చే అవకాశమే లేదన్నారు మాజీ మంత్రి పేర్ని నాని. ఇంకా సంవత్సరం ఉంది. 175 స్థానాల్లో ..మిగతా 2లో



## జనాకర్షక పథకాల కన్నా... జనహిత పథకాలే మిన్న

ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు 2

## మేం సైగ చేస్తే మొత్తం ఖాళీ అవుతుంది

టీడీపీలో ఆ ఇద్దరు మినహా అందరూ సిద్దంగా ఉన్నారు
చంద్రబాబు మైండ్ గేమ్ ఆడుతున్నారు
సీఎంపై ఎమ్మెల్యేలకు నమ్మకముంది
మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి



**అమరావతి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు. వైసీపీ వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవాలంటే టీడీపీ నుంచి ఇద్దరు మినహా మిగిలిన వారంతా సిద్దంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వైసీపీ నుంచి 45మంది ఎమ్మెల్యేలు టీడీపీతో టచ్‌లో ఉంటే డబ్బులు ఇచ్చి నలుగురు ఎమ్మెల్యేలను ఎందుకు కొనుక్కున్నారని ప్రశ్నించారు. హైప్ చేసుకోవం మినహా ప్రచారంలో నిజం లేదన్నారు. సీఎం జగన్ నాయకత్వంపైన పార్టీలోని ప్రతీ ఎమ్మెల్యేకు నమ్మకం ఉందని.. అందరూ సంతోషంగా ఉన్నారని బాలినేని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత టీడీపీ మైండ్ గేమ్ తీవ్రతరం చేసింది. వైసీపీ నుంచి 40 మందికి పైగా ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని టీడీపీ నేతలు ప్రచారం ..మిగతా 2లో

## చుక్కల భూములపై సీఎం చారిత్రాత్మక నిర్ణయం



జీవో విడుదలతో రైతుల్లో సంతోషం
మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

**అమరావతి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** చుక్కల భూములకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జీవో విడుదల చేయడంతో రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని.. వీఆర్వో నుంచి ఫైల్ రావాలంటే ఆరు నెలలు పట్టేదని ఆయన విమర్శించారు. చాలా భూములకు సంబంధించి పరిష్కారం లభించలేదన్నారు. రైతుల సమస్యలు చూసి జగన్ మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. చాలా చోట్ల రైతులు భూములను సాగు చేసుకుంటున్నారని.. వీరికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అభ్యంతరాలు లేని భూములను ..మిగతా 2లో



## ముందస్తుకి వెళ్ళే ఛాన్స్ లేదు

మంత్రి వర్గం మార్పు ముఖ్యమంత్రి నిర్ణయం
రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ 2

### మంచిమాట

పువ్వులతో నిండిన తోట
ఎలా అందంగా ఉంటుందో
మంచి ఆలోచనలతో నిండిన
మనసు కూడా అంతే
అందంగా ఉంటుంది.

శుభోదయం

మనం



## పాకిస్తాన్‌లో ఆకలి కేకలు..

ఇస్లామాబాద్, ఏప్రిల్ 2 : తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంతో దాయాది దేశం పాకిస్తాన్ అల్లాడుతోంది. కనీసం అక్కడి ప్రభుత్వం ప్రజలకు తినేందుకు తిండిని కూడా ఇవ్వలేకపోతోంది. ఎక్కడ చూసినా ఆహారం కోసం తొక్కిసలాటలు, కొట్లాటలు జరుగుతున్నాయి. పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్, పంజాబ్, సింధ్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా ఇలా అన్ని ప్రాంతాల్లో ఆకలి కేకలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఇతర దేశాల నుంచి వచ్చే తిండి గింజలు ప్రజలకు చేరకముందే రాత్రికి రాత్రి మాయం అవుతున్నాయి. పాకిస్తాన్ ద్రవ్యోల్బణం 50 ఏళ్ల గరిష్టానికి చేరుకుంది. మార్చిలో 35.37 శాతానికి చేరుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం నెలవారీ ద్రవ్యోల్బణం 3.72 శాతం కాగా.. గతేడాది సగటు ద్రవ్యోల్బణం రేటు 27.26 శాతంగా ఉంది. దీంతో పాకిస్తాన్ వ్యాప్తంగా నిత్యావసరాలు, పెట్రోల్, డిజిల్, గ్యాస్ ఇలా అన్నింటి రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. రాజకీయ అస్థిరత, ఉగ్రవాదం, సైన్యం పెత్తనం ఇలా సవాలక్ష సవాళ్లు పాకిస్తాన్ ముందు ఉన్నాయి. మరోవైపు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీ 1.1 బిలియన్లను విడుదల చేయకపోవడంతో పాకిస్తాన్ లో తిండికోసం అంతర్యుద్ధం చెలరేగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. 22 కోట్ల జనాభా ఉన్న పాకిస్తాన్‌లో రంజాన్ మాసంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆహార పంపిణీ కేంద్రాల వద్ద భారీ ఎత్తున ప్రజల క్యూ లైన్లు కనిపిస్తున్నాయి. సరుకులు తీసుకునేందుకు భారీ ఎత్తున జనాలు రావడంతో తొక్కిసలాట జరుగుతోంది. గత 10 రోజుల్లో ఇలా తొక్కిసలాటల్లో 20 మంది ప్రజలు చనిపోయారు. శుక్రవారం కరాచీలో జరిగిన ఘర్షణల్లో 12 మంది మరణించారు. ముఖ్యంగా దిగుమతులపై ఆధారపడిన పాకిస్తాన్ వద్ద ప్రస్తుతం విదేశీమారక నిల్వలు అడుగంటాయి.

## ఇస్రో మరో ఘనత..

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తుకు తీసుకెళ్లినట్లు పేర్కొంది. అనంతరం ఆకాశం నుంచి సురక్షితంగా రన్‌వేపై ల్యాండింగ్ చేసినట్లు వెల్లడించింది. కాగా, ఆదివారం ఉదయం 7:10 గంటలకు భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా తిరిగి వినియోగించే లాంచ్ వెహికల్ 4.5 కిలోమీటర్ల ఎత్తుకు ఎగిరినట్లు ఇస్రో తెలిపింది. అనంతరం ఇంటిగ్రేటెడ్ నావిగేషన్, గైడెన్స్, కంట్రోల్ సిస్టమ్ను ఉపయోగించి దానికదే రన్వేపై ల్యాండ్ అయినట్లు చెప్పింది. చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్)లో ఆదివారం ఉదయం 7:40 గంటలకు ఆటోమేటిక్ ల్యాండింగ్‌ను అది పూర్తి చేసినట్లు వెల్లడించింది. మరోవైపు మానవరహిత రీయూజబుల్ లాంచ్ వెహికల్ అంతరిక్షం నుంచి చాలా వేగంగా, ఖచ్చితత్వంతో వచ్చి భూమిపై ల్యాండ్ అయ్యిందని ఇస్రో తెలిపింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, సెంటర్ ఫర్ మిలిటరీ ఎయిర్వర్తినెస్ అండ్ సర్టిఫికేషన్, ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్, ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ వంటి సంస్థలు ఈ పరీక్షకు సహకరించినట్లు పేర్కొంది. విజయవంతమైన ఈ ప్రయోగానికి సంబంధించిన వీడియో క్లిప్‌ను ట్విట్టర్లో షేర్ చేసింది.

## నేడు సూరత్ కోర్టుకు రాహుల్..

(మొదటిపేజీ తరువాయి)

విషయంపై రాహుల్ తరపున న్యాయవాదులను స్పందించగా.. ఆయన స్పందించలేదు. 2019లో కర్ణాటకలోని కోలార్‌లో ఓ ఎన్నికల సభలో నీరవ్ మోదీ, లలిత్ మోదీ, నరేంద్ర మోదీ.. దొంగలందరూ మోదీ ఇంటిపేరుతోనే ఉన్నారెందుకు? అంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీనిపై బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పూర్ణేష్ మోదీ సూరత్ కోర్టు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై పలుమార్లు విచారణ జరిపిన కోర్టు.. మే 23న రాహుల్‌ను దోషిగా నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్షను విధించింది. ఆ తర్వాతి రోజు వయనాడ్ నుంచి ఎంపీగా కొనసాగుతున్న రాహ్వు లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. మరో వైపు రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించిన తర్వాత 14 రాజకీయ పార్టీలు సంయుక్తంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిష్ప ఏప్రిల్ 5న విచారణ జరిపేందుకు కోర్టు అంగీకరించింది.

## అల్లరి మూకలను తలకిందులుగా వేలాడదీస్తాం

(మొదటిపేజీ తరువాయి)

సభలో ప్రసంగించారు. బిహార్‌లో రామనవమి రోజుల చెలరేగిన మతఘర్షణల గురించి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. జంగిల్ రాజ్ లాలూ ప్రసాద్ యాదవ్‌తో ఉన్న ప్రభుత్వం బిహార్‌లో శాంతిని నెలకొల్పుతుందా..? అని ప్రశ్నించారు. నేను ససారం వెళ్లాల్సి ఉంది, అయితే దురదృష్టవశాత్తు అక్కడ మతఘర్షణలు చెలరేగాయి. ప్రజలు చంపబడుతున్నారు, బుల్లెట్ల కాల్పులు, టియర్ గ్యాస్ షెల్లింగ్ జరుగుతు న్నాయని అమిత్ షా అన్నారు. జేడీయూ నేతలకు ఎన్డీయే తలుపులు మూసుకుపోయాయని ఆయన జేడీయూతో ఇకపై బంధం ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ తప్పుడు ఆశలతో జీవిస్తున్నారని, నితీష్ కుమార్ ప్రధాని కలలు నెరవేరవు అని అమిత్ షా అన్నారు. లాలూ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిహార్‌లో జంగిల్ రాజ్ తిరిగి వచ్చిందని ఆరోపించారు. అయోధ్యలో రామ మందిరాన్ని కాంగ్రెస్, జేడీయూ, ఆర్జేడీ, టీఎంసీ వ్యతిరేకించాయని, కానీ మోదీ అక్కడ ఆకాశమంత ఎత్తైన ఆలయాన్ని నిర్మిస్తున్నారని అన్నారు. ససారం, బీహార్ షరీఫ్ పట్టణాల్లో మత హింసను అరికట్టడంలో బీహార్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. 2025లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకువస్తే అల్లరిమూకలను తలకిందులుగా వేలాడదీస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేశారు. బీహార్‌లో చెలరేగిన మతఘర్షణలు సమసిపో వాలని కోరారు. అంతకుముందు ససారం వెళ్లాల్సిన అమిత్ షా, మత ఘర్షణల కారణంగా అక్కడ 144 సెక్షన్ విధించడం వల్ల ఆయన పర్యటన రద్దు అయింది.

## రాహుల్ గాంధీ పది జన్మలెత్తినా.. సావర్కర్ కాలేరు

(మొదటిపేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. 'సావర్కర్‌ను అవమానించినందుకు రాహుల్ గాంధీని దేశం ఎప్పటికీ క్షమించదు. ఆయన పది జన్మలెత్తినా.. సావర్కర్ కాలేరు. సావర్కర్ తన జీవితమంతా స్వాతంత్ర్యం కోసం పోరాడారు. రాహుల్ మాత్రం తన సమయాన్ని.. బ్రిటిషర్ల సాయంతో భారత ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకే కేటాయించా రు' అని ఠాకూర్ విమర్శించారు. మరోవైపు.. బిహార్, పశ్చిమ బెంగాల్‌లలో ఇటీవల చెలరేగిన హింసాత్మక ఘటనలు దురదృష్టకరమని పేర్కొన్నారు. బిహార్లో జంగిల్ రాజ్(ఆటవిక పాలన) తిరిగి వచ్చిందని ఆరోపించారు. 'బిహార్‌లో శాంతిభద్రతలు దిగజారాయి. లాలూ హయాం లో ఉన్న జంగిల్ రాజ్.. మళ్లీ నితీశ్ కుమార్, తేజస్వీ యాదవ్‌ల హయాం లో తిరిగి రావడం దురదృష్టకరం' అని ఠాకూర్ వ్యాఖ్యానించారు. మరోవైపు బెంగాల్లో.. సీఎం మమతా బెనర్జీ నిద్రపోతున్నారని విమర్శిం చారు. 'దీదీ నిద్రపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆమె కేవలం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ఇలాగైతే.. ముఖ్యమంత్రిగా ఉండి ప్రయోజనం ఏంటీ?' అని ప్రశ్నించారు.

# మంత్రులు, ఎమ్మెల్యేల్లో టెన్షన్..

(మొదటిపేజీ తరువాయి)

జగన్ స్పష్టత ఇస్తారని తెలుస్తోంది. ముందస్తు ఎన్నికల ప్రచారం వేళ సీఎం ఏం చెప్పబోతున్నారనేది ఉత్కంఠను పెంచుతోంది. ఎన్నికలకు సిద్ధం అవుతున్న సీఎం జగన్ కీలక సమావేశం ఏర్పాటు చేసారు. ఇప్పటికే పలు మార్లు గడప గడపకు ప్రభుత్వం వర్క్ షాప్‌ను సీఎం జగన్ నిర్వహిం చారు. ఎమ్మెల్యేలకు ప్రజల్లో ఉన్న గుర్తింపు.. వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయిం పు పైన సంకేతాలు ఇస్తూ వచ్చారు. కొందరు ఎమ్మెల్యేలకు పని తీరు మెరుగు పర్చు కోవాలంటూ స్పష్టం చేసారు. ఇక.. నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యే లు దూరం కావటం వారితో పాటుగా మరో ఇద్దరు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేయటంతో ఆ నలుగురిని పార్టీ సస్పెండ్ చేసింది. అనూహ్యంగా నాలుగు పట్టభద్రుల నియోజకవర్గాలు.. ఎమ్మెల్యే కోటా ఎమ్మె ల్సీ స్థానంలో టీడీపీ విజయం సాధించింది. ఈ సమయంలో పార్టీ నేతలతో సీఎం జగన్ ఎన్నికల దిశగా కీలక నిర్ణయాలకు సిద్ధం అవుతున్నారు.

**కొత్త జోష్ నింపేలా కార్యాచరణ**

ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్.. పట్టభద్రుల నియోజకవర్గాల్లో టీడీపీ గెలుపు తరువాత పార్టీలో ఎటువంటి నైరాశ్యం లేకుండా సీఎం జగన్ మార్గదర్శకం చేయనున్నారు. పార్టీ నేతల్లో జోష్ నింపుతూ.. టీడీపీ గెలుపు ఎలా సాధ్య మెంది.. దీని ద్వారా వైసీపీ పైన ఎటువంటి ప్రభావం ఉంటుందనే అంశాన్ని సీఎం వివరించే అవకాశం ఉంది. అదే సమయంలో గత సమావేశంలో దాదాపు 22 మంది ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపర్చుకోవటంపైన సీఎం సూచనలు చేసారు. ఇప్పుడు పార్టీలో టికెట్లు ఇవ్వరనే కారణంగా ఇద్దరు ఎమ్మెల్యేలు దూరం కావటంతో.. సీట్ల విషయంలో ఎమ్మెల్యేలకు సీఎం జగన్ ఏం చెప్పబోతున్నారనేది ఆసక్తికరంగా మారుతోంది. అదే సమయంలో గెలుపే ప్రామాణికంగా సీట్ల కేటాయింపు ఉంటుందనే అంశం మరోసారి స్పష్టం చేస్తారని.. పార్టీని నమ్ముకున్న వారికి సీట్లు రాకున్నా వారి సేవలను మరో విధంగా ఉపయోగించు కుంటామని సీఎం చెబుతారని తెలుస్తోంది.

**మంత్రివర్గ విస్తరణ పైనా క్లారిటీ**

ఏపీలో మంత్రివర్గ విస్తరణ ఖాయమనే ప్రచారం సాగుతోంది. దీని పైన ఈ భేటీలో ముఖ్యమంత్రి జగన్ స్పష్టత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ ప్రక్షాళన గురించి సీఎం కీలక వ్యాఖ్యలు చేసారు. ఇప్పుడు తాజా పరిణామాల నేపథ్యంలో ప్రచారం సాగుతున్నట్లుగా ప్రక్షాళన ఉంటుందా లేదా అనేది స్పష్టత ఇస్తారని తెలుస్తోంది. ఇక, కొద్ది రోజులుగా ఏపీలో ముందస్తు ఎన్నికలు వస్తాయంటూ ప్రచారం సాగుతోంది. గతంలో ఇదే తరహా ప్రచారాన్ని పార్టీ నేతలు ఖండించారు. దీని పైన సీఎం జగన్ తేల్చి చెప్పే అవకాశం కనిపిస్తోంది. మంత్రివర్గ విస్తరణ.. ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు పైన ముఖ్యమంత్రి ఏం చెప్పబోతున్నారనే ఉత్కంఠ మంత్రులు.. ఎమ్మెల్యేల్లో కనిపిస్తోంది,

# పెరిగిన పొలిటికల్ హీట్..

### ఆసక్తికరంగా సుజనా, కన్నా, నక్కా ఆనంద్, ఆలపాటి భేటీ

అమరావతి, ఏప్రిల్ 2 (మనం న్యూస్): గుంటూరు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నివాసానికి ఆదివారం బీజేపీ ఎంపీ సుజనా చౌదరి రావడం చర్చకు దారి తీసింది. సుజనా చౌదరి చేరుకున్న కాసేపటికే టీడీపీ నేతలు కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్ బాబు కూడా అక్కడికి చేరుకోవడంతో రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ మొదలైంది. ఈ వ్యవహారం జిల్లా రాజకీయాల్లోనే కాదు రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. గుంటూరులో సుజనా చౌదరి, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్ బాబు, ఆలపాటిల భేటీతో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ పెరిగింది. సాధారణ సమావేశం అంటూనే రాజకీయాలపై నేతలు చర్చించడం మరింత ఇంట్రెస్టింగ్గా మారింది. అయితే సమావేశం అనంతరం నేతలంతా కలిసి పనిచేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఏపీలో అరాచక పాలనను అంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు బీజేపీ ఎంపీ సుజనా చౌదరి. ప్రజలు తిరుగుబాటు చేయకుంటే యువత భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమరావతిలో బీజేపీ నేత సత్యకుమ్వా దాడి చేయడం దారుణమన్నారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని సుజనా చౌదరి హెచ్చరించారు. అమరావతి రాజధానికే కేంద్రం కట్టుబడి ఉందని.. సుజనా చౌదరి చెప్పారన్నారు ఆలపాటి రాజేంద్రప్రసాద్. మరోవైపు అందరం కలిసికట్టుగా ముందుకెళ్తామని సంకేతాలిచ్చారు. ఏపీలో కొద్దిరోజులుగా పొత్తులపై ప్రచారం నడుస్తోంది. ఈ క్రమంలోనే బీజేపీ, టీడీపీ నేతలు భేటీ కావడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. మరోవైపు కలిసి నడవాల్సిన అవసరం ఉందని ఇరు పార్టీల నేతలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం పొత్తులకి బలాన్నిస్తోంది.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపండి..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి కేటీఆర్... స్టీల్ ఉత్పత్తి రంగాన్ని నాన్ స్ట్రాటజిక్ రంగంలోకి మార్చడంలోనే కేంద్ర ప్రభుత్వం కుట్ర దాగి ఉందన్నారు. ఒకప్పుడు సిమెంట్ పరిశ్రమలను ప్రైవేటు పరం చేసిన ప్రభుత్వాలు... ప్రస్తుతం స్టీల్ పరిశ్రమను కూడా అదే రీతిన ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. నష్టాలను సాకుగా చూపించి తన కార్పొరేట్ కంపెనీల మిత్రులకు రూ.12.5 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిన ప్రధాని మోదీకి... వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో కనీసం కనికరం ఎందుకు ఉండటం లేదని ప్రశ్నించారు. విశాఖ ఉక్కుకు కేంద్రం రూ.5 వేల కోట్లు కేటాయించాలన్న కేటీఆర్... ఉక్కు ఉత్పత్తులను కేంద్రం కొనాలని పేర్కొన్నారు. సెయిల్లో విశాఖ ఉక్కు విలీనంపై పరిశీలించాలని లేఖలో కోరారు.

**వైజాగ్ స్టీల్ ప్లాంట్ తెలుగు ప్రజల హక్కు**

సెయిల్ సంస్థ ఈ దిశగా ముందుకు వస్తే తెలంగాణ ప్రభుత్వం ఎన్నాళ్లుగానో డిమాండ్ చేస్తున్న బయ్యారం స్టీల్ ప్లాంట్‌తో పాటు కడపలోనూ మరో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఈకో సిస్టం ఏర్పడుతుందని కేటీఆర్ అన్నారు. ప్రస్తుతం మూలధనం అందించి స్టీల్ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే పేరుతో ఏర్పాటు చేసిన ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ నోటిఫికేషన్ కేంద్రం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలన్న చిత్తశుద్ధి బీఆర్ఎస్‌కు ఉందన్న కేటీఆర్... వైజాగ్ స్టీల్ ప్లాంట్ తెలుగు ప్రజల హక్కు అని, దాన్ని కాపాడుకోవడం కోసం తెలుగువారందరూ కలిసి రావడం అవసరమని భావిస్తున్నామన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలకు సంఘీభావం తెలపాలని ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోటా చంద్రశేఖర్‌కు సూచించిన కేటీఆర్... కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఆపేందుకు లక్షలాది పీఎస్‌యూ కార్మికులు బీఆర్ఎస్‌తో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

# జనాకర్షక పథకాల కన్నా... జనహిత పథకాలే మిన్న

హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్): దేశంలో జనాకర్షక పథకాల కన్నా జనహిత పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లో స్వర్ణ భారత్ ట్రస్ట్, యశోద హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ముచ్చింతల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించన వెంకయ్యానాయుడు మాట్లాడుతూ.. పేదలకు దీర్ఘకాలిక మేలు కలగాలంటే తాత్కాలిక, జనాకర్షక పథకాల బదులు శాశ్వత ప్రాతిపదికన జనహితమైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేయాలని అన్నారు. అందుకోసం జనహితమైన విద్య, వైద్యం, నైపుణ్యాల పెంపు పథకాలకు నిధులు కేటాయించి అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలకు సూచించారు. పాశ్చాత్య ధోరణుల ఒరవడిలో కొట్టుకుపోతూ చిన్న పిల్లలు, యువత సహజసిద్ధమైన ఆహారం కానటువంటి జంక్‌ఫుడ్ తింటూ అనారోగ్యాలు కొని తెచ్చుకుంటున్నారని ప్రస్తావించారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు నిత్యం ఉదయం 6 గంటలకు నిద్ర లేచి వ్యాయామం, యోగా, ధ్యానం చేసినట్లైతే ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని తెలిపారు. మానవ మేధస్సు, సృజనాత్మక శక్తి ఉండాలంటే యువత సొంతంగా ఆలోచించాలి తప్ప.. ప్రతిదీ గూగుల్‌పై ఆధారపడవద్దని అన్నారు. అలాగే కొనసాగితే కొద్ది రోజుల్లో సొంత ఆలోచనలు పోయి పూర్తిగా నిస్తేజమవుతారని హెచ్చరించారు. అతిగా మొబైల్ ఫోన్ల వాడకం కూడా సరికాదని.. ప్రకృతితో మమేకమై పుస్తక పఠనంపై ప్రత్యేక దృష్టి సారిస్తే చురుకు పెరుగుతుందని సూచించారు. నెల్లూరు, విజయవాడ, హైదరాబాద్లో స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా, వైద్యం సేవలతో పాటు గ్రామీణ మహిళలు, యువత సొంత కాళ్లపై నిలబడేందుకు అవసరమైన నైపుణ్యాల పెంపు కోసం వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉపాధికి ఉత్తమ బాటలు వేస్తున్నామని వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. స్వర్ణ భారత్ ట్రస్టు సేవలను ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం కొనియాడారు. అట్టడుగు వర్గాల పేదలను గుర్తించి వారికి సేవ చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కామినేని శ్రీనివాస్, యశోద హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ సురేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. 'పేదలకు దీర్ఘకాల మేలు కలగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక, జనాకర్షక పథకాల బదులు శాశ్వత ప్రాతిపదికన జనహితమైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేయాలి. శాశ్వత జనహితమైన విద్య, వైద్యం, నైపుణ్యాల పెంపు పథకాలకు నిధులు కేటాయించి అమలు చేయాలి. పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో హైదరాబాద్, నెల్లూరు, విజయవాడలో స్వర్ణ బారత్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నాము' అని వెంకయ్య నాయుడు అన్నారు.

## ముందస్తుకి వెళ్ళే ఛాన్స్ లేదు

అమరావతి, ఏప్రిల్ 2 (మనం న్యూస్): ఏపీలో మళ్ళీ ముందస్తు ముచ్చట నడుస్తోంది. ఒకవైపు జగన్ తన మంత్రివర్గంలో మార్పులు చేర్పులు చేస్తారంటూ ఊహాగానాలు వార్తలుగా వస్తున్నాయి. అయితే ఇదంతా మీడియా తన రేటింగ్స్ పెంచుకోవడానికే చేస్తున్న హంగామా అని మాజీ మంత్రి పేర్నినాని కొట్టిపారేశారు. తాజాగా రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ తనదైన రీతిలో స్పందించారు. ఏపీలో ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఛాన్స్ లేదని అంటున్నారు రాజమండ్రి ఎం.పి. మార్గాని భరత్. ప్రజలు ఆశీర్వదించినట్టుగా ఐదేళ్లు పాలన కొనసాగుతుందని ఎంపీ భరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న సమీక్ష సమావేశానికి రాజమండ్రి అసెంబ్లీ ఇన్‌ఛార్జ్‌గా వెళ్లతానని చెప్పారు. భరత్ రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి వర్గం మార్పు ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు ఉంటుందని అన్నారు. మరో ఐదేళ్లు ప్రజలను ఆశీర్వదించాలని కోరుతూ జగన్ సూచనలు మేరకు పనితీరు మెరుగుపర్చుకోవడానికి మంచి వేదిక అవుతుందని పేర్కొన్నారు. నవరత్నాలు అందరికి అందించడానికి ప్రయత్నిస్తామన్నారు. సంక్షేమ పథకాలే మమ్మల్ని మళ్లీ గెలిపిస్తాయనే ఆశాభవంతో ముందుకు వెళతామని అంటున్నారు ఎంపీ మార్గాని భరత్. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ పై మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు 60 మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చంద్రబాబు చెప్పారు.మొన్న 40 మంది, ఇప్పుడు 20 మంది ఉన్నారని అంటున్నారు. ఎమ్మెల్యేలు టచ్ లో ఉంటే 175 స్థానాలలో చంద్రబాబు ఒంటరిగా పోటీ చేయాలి. ఒంటరిగా ఎన్నికలను ఎదుర్కొనే దమ్ము చంద్రబాబుకు, ఆయన దత్తపుత్రుడుకు లేదు. ముందస్తు ఎన్నికలకు రావాల్సిన అవసరం మాకు ఏముంది? అని వెల్లంపల్లి ప్రశ్నించారు. రాజకీయంగా ప్రజలను డైవర్ట్ చేయడానికే చంద్రబాబు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. దత్తపుత్రుడు వారాహి వాహనం ఉందా ఆమ్మేశాడా? రాబోయే ఎన్నికల్లో జగన్ 175 స్థానాలు గెలిచి చంద్రబాబునీ, దత్తపుత్రుడు ను హైద్రాబాద్ పంపిస్తాం అన్నారు.



## అసాధారణంగా సీఏల అరెస్టులు

### ఏపీ ప్రొఫెషనల్స్ ఫోరం అధ్యక్షుడు నేతి మహేశ్

విజయవాడ, ఏప్రిల్ 2 (మనం న్యూస్): రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేదని ఏపీ ప్రొఫెషనల్స్ ఫోరం అధ్యక్షుడు నేతి మహేశ్ అన్నారు. ఛార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) అరెస్టులు అసాధారణంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ప్రఖ్యాత బ్రహ్మయ్య అండ్ కో సంస్థ ఆడిటర్ శ్రావణ్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులపై ప్రైవేటు కేసులు వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 'ఛార్టర్డ్ అకౌంటెంట్ల అరెస్టులలో చట్టబద్ధత ఎంత? అనే అంశంపై విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం నేతి మహేశ్ మీడియాతో మాట్లాడారు. అక్రమ అరెస్టులతో రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలు రావడం లేదని నేతి మహేశ్ విమర్శించారు. చార్టర్డ్ అకౌంటెంట్ ప్రొఫెషన్‌ను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్నారు. దీనిపై ఐక్యంగా పోరాడాలని నిర్ణయించామని.. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేకపోవడంపై ప్రజలు కూడా పోరాడాలని మహేశ్ పిలుపునిచ్చారు. సీఏలను అన్యాయంగా అరెస్టు చేస్తే తీవ్ర ప్రభావం ఉంటుందని హైకోర్టు సీనియర్ న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ అన్నారు. రాజకీయ లబ్ధి కోసం చేసే సీఏల అరెస్టును అందరూ ఖండించాలని చెప్పారు.

## కరోనా కలవరం..

(మొదటిపేజీ తరువాయి)

సంఖ్య 4,41,73,335 (98.77%)కి పెరిగింది. ఇప్పటివరకు కరోనా మహ మ్మారి కారణంగా మొత్తం 5,30,881 మంది ప్రాణాలు (1.19%) కోల్పోయా రని కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కరోనా టీకా విషయా నికొస్తే, రెండు సంవత్సరాల క్రితం జనవరి 16న ప్రారంభమైన దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ కింద 2.2 బిలియన్ల కంటే ఎక్కువ మందికి కోవిడ్-19 వ్యాక్సిన్లు వేశారు. ఇందులో గత 24 గంటల్లో 2,799 డోస్లు ఇవ్వబడ్డాయి. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు.

## మంత్రి వర్గంలో మార్పులా? అదంతా పబ్లిసిటీ స్టంటే

(మొదటిపేజీ తరువాయి)

జనసేనకు ఎన్ని సీట్లు ఇస్తున్నాడో చంద్రబాబు చెప్పాలి. నారాయణ కమ్యూనిస్టు పార్టీని చంద్రబాబుకు తాకట్టు పెట్టాడు. రాహుల్ గాంధీకి ఎన్ని ఇస్తున్నావ్. బీజేపీలో ఉన్న ఆదినారాయణ రెడ్డి వంటి టీడీపీ నేతలకు ఎన్ని సీట్లు ఇస్తున్నావ్. 175 స్థానాల్లో పోటీ చేసే ధైర్యం లేదు. ఇంత మంది కలిసి వస్తే గానీ పోటీ చేసే పరిస్థితి లేదన్నారు. పవన్ కళ్యాణ్, బాలకృష్ణ లాగా చంద్రబాబు కూడా సినిమా డైలాగులు రాయించుకున్నట్లు ఉన్నాడు అని మండిపడ్డారు. చంద్రబాబు వై నాట్ పులివెందుల అంటున్నాడు. రండి చంద్ర బాబు గానీ, పవన్ కళ్యాణ్ గానీ పులివెందుల నుంచి పోటీ చేయండి. నేను ఆహ్వానిస్తున్నాను. కలిసి పోటీ చేసినా విడివిడిగా పోటీ చేసినా సరే. జగన్‌ను ఓడించగలం అనే ధైర్యం ఉంటే రండి. 21 ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరిగితే నాలుగు గెలిచి ప్రపంచాన్ని గెలిచినట్లు సంబరాలు చేసుకున్నాడు చంద్రబాబు. చంద్రబాబువి ఉత్తర కుమార ప్రగల్భాలు. అమరావతి ప్రాంతంలో టెంట్లు వేసి అద్దె మైకు గాళ్ళను పిలిచి మాట్లాడించాడు అన్నారు.

## బెజవాడలో మరోసారి డ్రగ్స్ కలకలం..

(మొదటిపేజీ తరువాయి)

కుట్టేశారు. ప్యాంట్‌లో కుట్టిన భాగాన్ని చించి డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ వైవీఎస్ రావును పోలీసులు విచారించారు. అసలు ఏం జరిగిందంటే.. బెంగళూరులోని కెంపెగౌడ బస్‌స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 6 గంటలకు బెజవాడ వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ వద్దకు ఓ వ్యక్తి వచ్చాడు. బ్యాగ్‌లో బట్టలు ఉన్నాయని, విజయవాడలో తన స్నేహితుడు వచ్చి తీసుకుం టాడని, అతని ఫోన్‌నంబరు డ్రైవర్‌కు ఇచ్చాడు. విజయవాడ వచ్చాక, రాత్రి 10.30కు బస్సును గ్యారేజీలో పెట్టి బయటకు వస్తుండగా ఓ యువకుడు వచ్చి బ్యాగ్‌ను తీసుకున్నాడు. అదే సమయంలో టాస్క్‌ఫోర్స్, పటమట పోలీసులు డ్రైవర్‌ను, యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ బ్యాగ్ తనిఖీ చేయగా.. ఓ ప్యాంటులో ఎండీఎంఏ డ్రగ్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రైవర్ గతంలో ఎప్పుడైనా ఇలా తీసుకొచ్చేవారా అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు. పార్సిల్‌ను తీసుకునేందుకు వచ్చిన యువకుడు ఎవరెవరికి సరఫరా చేస్తున్నా డు, ఎవరెవరికి చేరుతోందన్న అంశాలను రాబడుతున్నట్లు తెలుస్తోంది. గత నెలలో కూడా ఇలాంటి ఓ ఘటన జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన సతీష్.. పాయసం మిక్స్ డబ్బాలో కాకినాడకు 46 గ్రాముల ఎండీఎంఏను తరలిస్తూ విజయవాడ బస్టాండ్‌లో దొరికిపోయాడు. ఇతను బెంగళూరులో అబ్దుల్ మిషాల్ అహ్మద్ అలియాస్ మిషాల్ నుంచి తీసుకున్నాడు.

## మేం సైగ చేస్తే మొత్తం ఖాళీ అవుతుంది

(మొదటిపేజీ తరువాయి)

చేసారు. దీని పైన వైసీపీ నేతలు సీరియస్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇదే అంశం పైన స్పందించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి వైసీపీ తెచ్చుకోవాలనుకుంటే చంద్రబాబు, అచ్చెన్నాయుడు తప్ప అందరూ వస్తారని వ్యాఖ్యానించారు. ఉప్పల్లో ఐపీఎల్ మ్యాచ్: ట్రాఫిక్ అడ్వైజరీ ఇలా, మెట్రో, బస్సుల సేవలు మంత్రివర్గ విస్తరణ, ముందస్తు ఎన్నికలపై జరగుతున్న ప్రచారాలు మీడియా సృష్టి తప్ప ఏమీ లేదని స్పష్టం చేసారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రం అప్పుల పాలైందని చంద్రబాబు అంటున్నారని..గత ప్రభుత్వ హాయంలో ఉన్న అప్పులు ఎంతో చెప్పాలన్నారు. ఇప్పుడు తీసుకున్న అప్పులు ఎంతో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేసారు. టీడీపీ ప్రభుత్వ హాయాంలో తెచ్చిన అప్పులు దేని కోసం ఖర్చు చేసారో ప్రజలకు సమాధానం చెప్పాలని బాలినేని డిమాండ్ చేసారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ.. ప్రజలకు చెప్పిన ప్రతీ మాట నిలబెట్టుకున్నామని.. కాబట్టే ప్రజల దగ్గరకు ధైర్యంగా వెళ్లగలుగుతున్నామని బాలినేని వివరించారు. ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నా ఎన్నో కుయుక్తులు పన్ని కోర్టులకు వెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. పేదల స్థలాల పైన కోర్టుకు వెళ్లలేదని టీడీపీ నేతలు ప్రమాణం చేయగలరా అంటూ సవాల్ చేసారు. ముఖ్యమంత్రి జగన్‌కు వస్తున్న ఆదరణతో కుట్రలు.. అసత్య ప్రచారంతో టీడీపీ కుయుక్తులు పన్నుతోందని బాలినేని ఆరోపించారు.

## చుక్కల భూములపై సీఎం చారిత్రాత్మక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

రెగ్యులర్ చేయమని చెప్పారన్నారు. చంద్రబాబు హయాంలో వీటిని నిషేధిత జాబితాలో పెట్టారన్న ఆయన.. రైతుల కష్టాలు చూసి జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నిర్ణయంతో నెల్లూరు జిల్లాలోనే 40 వేల ఎకరాల మేర రైతులకు ప్రయోజనం కలగనుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ త్వరలోనే జిల్లాలో పర్యటించి రైతులకు పత్రాలు అందిస్తారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

**చుక్కల భూములు అంటే..**

1924 –1946 మధ్య కాలంలో రెవిన్యూ వాళ్లు ఒక సర్వే చేశారట. ఆ సర్వే జరుపుతున్నపుడు కొన్ని చోట్ల భూముల యజమాని అందుబాటులో లేడని యజమాని కాలమ్ నింపకుండా చుక్కలు పెట్టారు. ఇలాంటి చుక్కలు పెట్టిన భూములే చుక్కల భూములు. రెవిన్యూ వాళ్ల వాడుకలో ఇవి 'డాటెడ్ ల్యాండ్స్'. భూములు లేని రైతులు, పేదలకు ఈ భూములు కేటాయించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది.

# విశ్వనాథశెట్టి భౌతికాయానికి నివాళలర్పించిన ఎం. పీ. ఎమ్మెల్సీలు



రామకుప్పం, ఏప్రిల్ 2, మనం న్యూస్ : రామకుప్పం స్థానిక సర్పంచ్ బి. వి మురళి తండ్రి బి. విశ్వనాథ శెట్టి మరణం పట్ల ఆదివారం చిత్తూరు జిల్లా ఎం. పీ రెడ్డెప్ప ఎమ్మెల్సీ కె. ఆర్ భరత్ ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు సీనియర్ వై ఏస్సార్ నాయకుడు అనారోగ్యంతో ఉండి ఆదివారం ఉదయం 3 గంటలకు మరణించారు సమాచారం అందుకున్న ఎం. పీ రెడ్డెప్ప ఎమ్మెల్సీ భరత రామకుప్పం సర్పంచ్ బి. వి మురళి స్వగృహానికి చేరుకొని విశ్వనాథ శెట్టి బౌతికాయానికి నివాళలర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సంతాపవ్యక్తం చేశారు వీరితోపాటు మండల వై సి. పీ అధ్యక్షుడు బాబూరెడ్డి జడ్. పీ. టి.సి నితిన్ ఎం. పీ. పీ సుబ్రహ్మణ్యం సర్పంచులు ఎం. పీ. టి. సిలు వై. సి. పీ నేతలు నివాళలర్పించారు

## రోడ్డు మరమ్మతుల కార్యక్రమం



కుప్పం, ఏప్రిల్ 2, మనం న్యూస్ : కుప్పం మండలం వానగుట్టపల్లి పంచాయితీ రాగిమాను మిట్ట గ్రామం లో రంజాన్ పండుగ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ , నియోజకవర్గ తెలుగు యువత మణి వారి సహకారంతో జె సీబీ ద్వారా రోడ్డు మరమ్మత్తులు చేయించారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రాష్ట్ర టీడీపీ మైనార్టీ విభాగం కార్యదర్శి గని వుల్లా, స్వామి, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేయండి

### కుప్పం అసెంబ్లీ కన్వీనర్ శివ శంకర్



కుప్పం, ఏప్రిల్ 2, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ జాతీయస్థాయి లో రూపొందించుకున్న మార్గదర్శకాలు ప్రకారము ఏప్రిల్ 7 నుండి 17 వరకు ప్రతి పోలింగ్ బూత్ కు 11 మందితో కమిటీ వేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు బూత్ స్వశక్తి కరణ అభియాన్ కన్వీనర్ బిజెపి మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ప్రముఖులను కోరారు. ఆదివారం కుప్పం సుజ్ఞానంద ఆశ్రమంలో కుప్పం అసెంబ్లీ కన్వీనర్ శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో బిజెపి సంస్థ గత నిర్మాణం కొరకు చేపట్టవలసిన చర్యల గురించి అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడారు. అలాగే ప్రతి మండలానికి ఒక వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేయడం, ప్రతి శక్తికేంద్రానికి కమిటీని వేసుకోవడం, ప్రతి పోలింగ్ బూత్ కు కమిటీ ఏర్పాటు చేసుకోవడం 17 తారీకు లోపు జరగాలని కోరారు. తరువాత పార్లమెంట్లో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్మ మాట్లాడిన ప్రసంగాన్ని వినిపించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజసింహ ప్రభాకర్ బిజె రామకృష్ణ, వడివేలు రామచంద్ర కాశీనాథ్ గజేంద్ర, వెంకటేష్ రాఘువులు శక్తి వేలు తదితరులు పాల్గొన్నారు

## కంటి చూపు లేని వారికి కంటి వెలుగునిస్తున్న శ్రీకాళహస్తి జైన్ సంఘం



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 2, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్ వి ఎస్ జైన్ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు ఆదివారం ఉదయం తిరపతి కార్పొరేట్ అరవింద్ హాస్పిటల్ సహాయ సౌజన్యంతో జైన్ మందిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు మందిరంలో శ్రీకాళహస్తి మరియు చుట్టుపక్కల ఉన్న పేద ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు ఇ నేపథ్యంలో జై సంగం అధ్యక్షులు కొఠారి రమేష్ మాట్లాడుతూ జై సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల ఒకటవ ఆదివారం రోజున పేద ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత ఆపరేషన్ కూడా నిర్వహిస్తున్నామని 20 సంవత్సరాల నుంచి దాదాపు 3000ఆపరేషన్లు ఉచితంగా చేపించామని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో నీమిచంద్ గౌరవ్, పవన్ కుమార్ , సుధీర్ ,విజయ్ , మనోజ్, వికాస్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ్ ఫౌండేషన్ తరపున పరీక్ష సామాగ్రి వితరణ కార్యక్రమం



కుప్పం, ఏప్రిల్ 2, మనం న్యూస్ : కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కుప్పం మండలంలోని పరమసముద్రం వద్ద గల డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ గురుకులం(బాలికలు) లో పరీక్షా సామాగ్రి వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీధర్ ,సబ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ,సంస్థ చైర్మన్ డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఐ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి అని అన్నారు.అదేవిధంగా కళ్యాణ్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఎస్ ఐ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు రేపటి నుండి జరగబోయే పరీక్షలు బాగా రాయాలని అన్నారు.సంస్థ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక రంగంలో కాకుండా వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందాలని అన్నారు.అదేవిధంగా క్రమశిక్షణ తో కూడిన విద్యను అలవాటు చేసుకోవాలి అని అన్నారు.ఈ సందర్భంగా 68 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి ని సి ఐ ,ఎస్ ఐ మరియు సంస్థ చైర్మన్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సంస్థ దక్షిణ భారతదేశ కార్యదర్శి మనోహర్ రెడ్డి,వినోద్, బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మూడో విడత ఆసరా పంపిణీ కార్యక్రమం




శాంతిపురం, ఏప్రిల్ 2, మనం న్యూస్: ఆదివారం మండల సచివాలయ కేంద్ర ప్రాంగణంలో వెలుగు శాఖ నిర్వహించిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ రెడ్డప్ప ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఇలాంటి అక్క చెల్లెమ్మలు ఉండడం అదృష్టం అన్నారు. అధికారం కోసం ఏ గడ్డైనా తినే నేతలను నమ్మవద్దని ఇచ్చిన మాటను తప్పకుండా పాటించే వ్యక్తులను ఆదరించాలని అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంచి పని చేయడం వల్లే ఎంత మంది మహిళలు తమకు అధికారాన్ని కట్టబెట్టారని ఎంపీ ఉద్దేశించారు. తమకు ఈ పదవులు రావడం వెనుక ఆంధ్రప్రదేశ్ మహిళా మణుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం ఆడి తప్పకుండా ప్రతి సంవత్సరం మహిళల ఖాతాలలోకి ఆసరా డబ్బులను జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు అలాంటి వ్యక్తిని రానున్న కాలంలో మహిళలు ఆదరించి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని సభాముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కేఆర్జె భరత్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా కరోనా విలయతాండం చేస్తుంటే కుప్పం శాసనసభ్యుడుగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు నారా లోకేష్ కుప్పం ప్రజలను ఎందుకు పరామర్శించలేదని సూటిగా ప్రశ్నించారు. నారా చంద్రబాబునాయుడు కొడుకు లోకేష్ కుప్పం నుంచి యువగళం పేరుతో పాదయాత్రను ప్రారంభించి ఇప్పటికీ కొనసాగిస్తున్నాడన్నారు. తాను కుప్పంలో పాదయాత్ర ప్రారంభించే సమయంలో ప్రజలను ఎందుకు కలవలేకపోయాడని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ వెలుగు మహిళా సంఘాలకు జగనన్న ఇస్తున్న ఈ ఆసరా పథకం ద్వారా ధైర్యంతో మహిళలు ఆర్థిక అభివృద్ధి పొందుతున్నారని అన్నారు. రానున్న కాలంలో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇదే సంక్షేమ పథకాలు కొనసాగించేలా ఆయనను ఆశీర్వదించాలని మహిళా సంఘాల వారిని కోరారు. ఈ సభలో మరో ముఖ్య అతిథి జిల్లా పరిషత్ అధ్యక్షుడు జి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబునాయుడు ది వేసిన చేయని ఆయన కుప్పం ప్రజలనే కాకుండా రాష్ట్ర ప్రజలను కూడా సంక్షేమ పథకాలు అందజేయకుండా మోసం చేసిన వ్యక్తిని అన్నారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎక్కడ మాట తప్పకుండా నిర్ణీత సమయానికి మహిళా మణులకు అందజేస్తున్నారని అన్నారు అలాంటి వ్యక్తిని అన్నలా భావించి ఆదరించాలని ఆయన కోరారు. జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మహిళా మణులకు 9 కోట్ల 17 లక్షల రూపాయలను ప్రతి సంవత్సరం మాట తప్పకుండా అందజేస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని అలాంటి ముఖ్యమంత్రిని మన రాష్ట్ర ప్రజలు మరోసారి ఆదరించి సంక్షేమ పథకాల అమలుకు అవకాశం కల్పించాలని కోరారు. ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు గత మూడు సంవత్సరాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందచేస్తూ వారికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాబోయే కాలంలో ప్రతి ఒక్కరూ నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొలుత వెలుగు శాఖ, జడ్ బి ఎన్ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాళ్లను ఎంపీ ఎన్ రెడ్డప్ప ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ జెడ్పీ చైర్మన్ జి శ్రీనివాసులు పరిశీలించారు. అంతకుమునుపు మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి మాట్లాడుతూ మోసం చేసే వ్యక్తులను ఆదరించవద్దని రాష్ట్ర ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని కోరారు.వెన్నుపోటు ద్వారా మామను చంపి పదవిని పొందిన చంద్రబాబునాయుడు కంటే ప్రజల ఆశీర్వాద బలంతో ముఖ్యమంత్రిగా ఎన్నికైన సీఎం జగన్మోహన్ రెడ్డిని మహిళలు ఆదరిస్తున్నారని బుల్లెట్ దండపాణి పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు ఆసరా పథకం గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రసంగించారు. అనంతరం మహిళలకు నేతలు ఆసరా మెగా చెక్కును అందజేశారు.అంతకు మునుపు ఆసరా కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నపిల్లలు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కాగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన వెలుగు సంఘాల ఏసి చంద్రశేఖర్ ఏపీఎం గ్రీటా వెలుగు శాఖ సిబ్బందిని ఎంపీ,ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్లు, అభినందించారు.ఏ కార్యక్రమంలో రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పెద్దన్న నాగభూషణమ్మ సుబ్బరాజు జెఎం కృష్ణమూర్తి నాగమ్మ చంద్రప్ప విశాలాక్షి సుకుమార్ జిల్లా బీసీ అధ్యక్షుడు ఎం సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు సర్పంచులు ఉప సర్పంచ్లు వివిధ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు కార్యకర్తలు నేతలు పాల్గొన్నారు.


# దాడుల్లో 10 మందికి తీవ్రగాయాలు



మదనపల్లె, ఏప్రిల్ 2, మనం న్యూస్ క్రైమ్ : వేర్వేరు చోట్ల జరిగిన మూడు దాడుల్లో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. వాల్మీకిపురం మండలం ఇందిరమ్మకాలనీకి చెందిన అంజప్ప కుటుంబ సభ్యులు శనివారం రాత్రి రాములోరి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గ్రామంలో డీజే ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మండలంలోని విఠలం గ్రామానికి చెందిన కొందరు యువకులు డీజే వద్ద డ్యాన్సులు వేసే క్రమంలో గొడవపడుతుండగా అంజప్ప వారిని మందలించి పక్కకు పంపేశాడు. అయితే యువకులు అంజప్పపై తిరగబడడంతో గొడవ జరిగింది. కాగా స్థానికులు ఇరువర్గాల వారికిసర్దిచెప్పడంతో వివాదం సద్దు మణిగింది. ఇదిలావుండగా ఆదివారం విఠలంకు చెందిన కిశోర్, ప్రతాప్, రాజు, చంటి మరికొందరు కలసి ఇందిరమ్మకాలనీకి చేరుకుని అంజప్ప కుటుంబీకులతో గొడవ పెట్టుకున్నారు. ఈనేపథ్యంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరగడంతో ఘర్షణకు దారి తీసింది. ఇందులో భాగంగా యువకులుఆగ్రహావేశాలతో అంజప్ప (55), ఇతని కుమారుడు హరికృష్ణ(43) లపై ఇనుపరాడ్లు, కత్తులతో దాడి చేశారు.రామసముద్రం మండలం బైరాజు పల్లెకు చెందిన చంద్రమోహన్(38) పై ఆర్థిక వివాద గొడవల్లో భాగంగా అదేఊరికి చెందిన గంగిరెడ్డి కుటుంబీకులు మూకుమ్మడిగా దాడి చేశారు. అలాగే మదనపల్లె మండలం మాలేపాడుకుచెందిన చిన్ననరసింహులు, చెన్నప్ప కుటుంబీకులు గ్రామంలో తాగునీటి కోసం గొడవకు దిగారు. ఈక్రమంలోఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఘర్షణపడ్డారు. ఈ దాడిలో చిన్న నరసింహులు కుటుంబీకులు. సుమ(40), ప్రకాష్(24), చందు (25), మరో వర్గానికి చెందిన చెన్నప్ప(60). ఈయన కుటుంబ సభ్యులు నరసింహులు (27), అశ్విణి(22), శిల్ప (21)లు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను జిల్లాప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు విచారిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

## మండల కేంద్రంలో పరీక్షలు రాయనున్న 394 మంది విద్యార్థులు


### గదుల్లో గాలి,వెలుతురు వసతులతో పూర్తి స్థాయి ఏర్పాట్లు



తిరుపతి, ఏప్రిల్ 2, మనం న్యూస్: మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్ ఆవరణలో నేటి నుండి జరగనున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి స్థానిక మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి స్థాయి ఏర్పాట్లు సిద్ధమైనాయి. మండలంలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో సహా మూడు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలు రాస్తున్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ' ఎ ' మరియు ' బి ' రెండు కేంద్రాలలో పరీక్షలు జరగనుండగా ..ఎ కేంద్రంలో 201 మంది విద్యార్థులు.. బి కేంద్రంలో 193 మంది విద్యార్థులు పరీక్షలు రాయను న్నారు. మొత్తం 394 మంది విద్యార్థులు రెండు కేంద్రాలలో ఈ ఏడాది పరీక్షలు రాస్తున్నారు. విద్యార్థులకు రాయడానికి అవసరమైన బల్లలు మండలంలోని ఉన్నత పాఠశాలల నుంచి తెప్పించి సమకూర్చారు.ప్రశాంతవాతావరణంలో పకడ్బందీగా నేడు ప్రారంభం కానున్నాయి.


## ఏప్రిల్ 5, 6వ తేదీల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

### ముక్కోటికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు





తిరుమల, ఏప్రిల్ 2, మనం న్యూస్: తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఉత్సవం ఏప్రిల్ 5, 6వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండాటీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఏప్రిల్ 5న ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 6వ తేదీన ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సింది వస్తుంది కావున గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తుంది. పోలీసుశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఫాల్గుణ మాసంలో ఉత్తరఫల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు తుంబురు తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన తీర్థస్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామివారిని భక్తులు దర్శించుకుంటారు. ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే తుంబురు తీర్థ ముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ ముక్కోటిలో టిటిడి అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

## ఆటో స్కూటీ కొని పలువురి తీవ్ర గాయాలు



బంగారుపాలెం, ఏప్రిల్ 2, మనం న్యూస్: మండలంలోనిబోడబండ్ల గ్రామం నుంచి, ఓ కార్యానికి వెళ్లి తిరిగి కాటప్ప గారి పల్లి కి వస్తుండగా, ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో స్కూటర్ ఢీకొట్టుకోవడంతో ఆరు మందికి గాయాలైనవి. ఎనిమిది మంది ప్రయాణిస్తుండగా ఇద్దరికీ ఎటువంటిగాయాలు కాలేదు.ఆటో, టు వీలర్ పల్సర్ ఆదివారం మధ్యాహ్నం 2..30 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగినది. వెంటనే క్షత గాత్రులను బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య నిమిత్తం చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం బంగారు పాలెం ప్రభుత్వ హాస్పటల్ నుండి చిత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కు ఆరు మందిని తరలించడం జరిగినది.ఈ సంఘటనలో, స్కూటర్లో వెళుతున్న వ్యక్తి పేరు సునీల్(19) ఆటోలో ప్రయాణిస్తున్న వారు బి దొరస్వామి, ( 80) కే చంగల్ రాయులు( 63) కే ప్రభాకర్( 36) వెంకటేష్ (22) కే ధనుష్ (9) వీరందరిని ప్రస్తుతం మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.





## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రెడ్డప్ప, ఎంఎల్సి భరత్



రామకుప్పం, ఏప్రిల్ 2, మనం న్యూస్ : రామకుప్పం స్థానిక బి. ఆర్ అంబెడ్కర్ గురుకులాన్ని ఆదివారం చిత్తూరు జిల్లా ఎం. పీ రెడ్డెప్ప ఎం ఎల్ సి భరత్ కలసి ఆకస్మికంగా సందర్శించారు. వీరు గురుకులపాఠశాలలో వసతుల గురించి, వారికి అందుతున్నా సౌకర్యాల గూర్చి అరా తీసారు. పిల్లలతో కలిసి సమస్యలు ఉన్నాయా అని అడిగితెలుసుకున్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారాలేదా అని తెలుసుకొని మెనూని ఖచ్చితంగా పాటించాలని సిబ్బందికి తెలిపారు విద్యార్థులతో ఈ రోజు ఉదయం అల్పాహారం గురించి అడిగితెలుసుకొని బోధనా ఎలా వుంది. సమస్యలు గురించి అడిగి తీసుకున్నారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా రంగానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని, ప్రభుత్వం గురుకులాలు బాగా అభివృద్ధి చెందుతున్నాయని, పిల్లలు తమ సమయాన్ని బాగా సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యార్థుల చదువులకోసం అన్నివసతులు కల్పిస్తుందాన్నారు. ఆశయాలకు అనుగుణంగా బాగా చదువు కోని మంచి మార్కులు సాధించిన ఉన్నత చదువులు చదవాలన్నారు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన పిల్లలు యిక్కడ చదువుతున్నారని పుంగనూరు కి సంబందించిన పిల్లలతో ఎం పీ రెడ్డప్ప కాసేపు ముట్టటించారు ఎంపి రెడ్డప్ప ఎం ఎల్సి భరత్ ఈ పాఠశాల కు మంచి పేరు వుందన్నారు విద్యార్థులు స్పరట్స్ కిట్ కావాలని కోరగా తక్షణ సహాయం క్రింద పదివేల రూపాయల విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎం పీ రెడ్డప్ప తో బాటు, ఎం ఎల్ సి భరత్ గారు, పాఠశాల ప్రిన్సిపాల్ మన్సూర్ అలీ, పీ డి వెంకటరమణా రెడ్డి, అధ్యాపకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా లియో క్లబ్స్ స్థాపన కార్యక్రమం




కుప్పం, ఏప్రిల్ 2, మనం న్యూస్ : ప్రజా సేవలో విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బి.సి.ఎన్. విద్యాసంస్థలో రెండు లియో క్లబ్స్ ను స్థాపించడం జరిగింది .

ఈ సందర్భంగా బి.సి.ఎన్. విద్య సంస్థల చైర్మన్ మాట్లాడుతూ చదువుతో పాటు , విద్యార్థి దశలోనే సమాజ సేవ కార్యక్రమంలో కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో లియో ఫ్యూచర్ మరియు కుప్పం డిగ్రీ కాలేజీ లో లియో అమిగోస్ ను స్థాపించడం జరిగిందని తద్వార ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందాలని దీనికి సహకరించిన లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ సబ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు . లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్ జి ఒ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా విద్యార్థుల్లో సేవ గుణాలను పెంపొందించాలనేదే లయన్స్ క్లబ్ ముఖ్య ఉదేశమనే తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వినూత ప్రకాష్ గారు లియో క్లబ్స్ ను స్థాపించినందుకు చైర్మన్ నాగరాజూ ను ధన్యవాదాలు తెలియచేసారు . ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ 317ఈ కి చెందిన ప్రముఖులు నాగరాజ్ రావు , చంద్ర రెడ్డి , జ్యోతి రామన్ , సుధా రెడ్డి , రాజేష్ దుఆ , గంగాధర్ , రాజా రెడ్డి , లెక్చరర్స్ మాధవన్ , గంగాధర్, ఘనంగా లియో క్లబ్స్ స్థాపన కార్యక్రమం ... ప్రజా సేవలో విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బి . సి . ఎన్ . విద్యాసంస్థలో రెండు లియో క్లబ్స్ ను స్థాపించడం జరిగింది . ఈ సందర్భంగా బి . సి . ఎన్ . విద్య సంస్థల చైర్మన్ మాట్లాడుతూ చదువుతో పాటు , విద్యార్థి దశలోనే సమాజ సేవ కార్యక్రమంలో కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో లియో ఫ్యూచర్ మరియు కుప్పం డిగ్రీ కాలేజీ లో లియో అమిగోస్ ను స్థాపించడం జరిగిందని తద్వార ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందాలని దీనికి సహకరించిన లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ సబ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు . లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్ జి ఒ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా విద్యార్థుల్లో సేవ గుణాలను పెంపొందించాలనేదే లయన్స్ క్లబ్ ముఖ్య ఉదేశమనే తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వినూత ప్రకాష్ గారు లియో క్లబ్స్ ను స్థాపించినందుకు చైర్మన్ నాగరాజ్ గారిని ధన్యవాదాలు తెలియచేసారు . ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ 317ఈ కి చెందిన ప్రముఖులు నాగరాజ్ రావు , చంద్ర రెడ్డి , జ్యోతి రామన్ , సుధా రెడ్డి , రాజేష్ దుఆ , గంగాధర్ , రాజా రెడ్డి , లెక్చరర్స్ మాధవన్ , గంగాధర్. లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సతేంద్రశేఖర్ , సెక్రటరీ సోమశేఖర్ , కోశాధికారి సెంథిల్ , క్లబ్ అడ్మినిస్ట్రేటర్ సెల్వం , డైరెక్టర్స్ శివకుమార్ , ఆజాద్ , ప్రసాద్ , శివ , హరికృష్ణ , సురేష్ , దివాకర్ , ప్రకాష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

# ఏప్రిల్ 3 నుండి 18 వరకు ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు



తిరుపతి, ఏప్రిల్ 2, మనం న్యూస్: ఏప్రిల్ 3 నుండి 18 వరకు ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష ల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాల విభజన అనంతరం మొదటి సారి తిరుపతి జిల్లాలో 152 పరీక్షా కేంద్రాల్లో 28412 అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో పోలీస్ బందోబస్తు , పరీక్ష పత్రాల ఎస్కార్ట్ బద్రతతో తరలింపు చేయనున్నామని అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ పదవ తరగతి హాల్ టికెట్ కలిగిన విద్యార్థుల కు ఉచితంగా పరీక్ష కేంద్రాలకు ప్రయాణం చేయవచ్చని, ఆలస్యం లేకుండా విద్యార్థులు పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి వుండదని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులకు ఉదయం 9:30 గం. నుండి ప్రారంభం అయ్యి మధ్యాహ్నం 12.45 గం.ల వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు.

# వెంకట్రమణారెడ్డి లేని లోటు తీరనిది


## - అంత్యక్రియల్లో ఎమ్మెల్యే



కురబలకోట, ఏప్రిల్ 2, మనం న్యూస్: మండల వైఎస్సార్ సీపీ నాయకుడు పిచ్చలవాండ్లపల్లె గ్రామం బోడేవాండ్లపల్లెకు చెందిన దయ్యాల వెంకట్రమణారెడ్డి (61) అంత్యక్రియల్లో ఆదివారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు. శనివారం వెంకట్రమణారెడ్డి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. అతని స్వగ్రామం వెళ్లి ఎమ్మెల్యే మృత దేహాన్ని సందర్శించారు. కుటుంబీకులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ వెంకట్రమణారెడ్డి గ్రామంలో కీలక నాయకుడిగా ఎదిగారన్నారు. ఇంకా ఎంతో భవిష్యత్తు ఉండేదన్నారు. పార్టీకి, ప్రజలకు నమ్మకమైన సేవలు అందించారన్నారు. పార్టీకి కూడా శక్తి వంచనలేకుండా పని చేశారన్నారు. ఇతని అకాల మరణం పార్టీకి, గ్రామ ప్రజలకు తీరని లోటన్నారు . ఊహించని ఇతని మరణం కలచివేసిందన్నారు. ఇతని కుటుంబానికి అండదండగా ఉంటామన్నారు. అతని కుమారుడు దయ్యాల అశోక్ రెడ్డికి ఎమ్మెల్యే భుజం తట్టి ధైర్యం చెప్పారు.

# పుట్టపర్తిలో జరిగిన సంఘటనపై వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

## - తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్



తిరుపతి, ఏప్రిల్ 2, మనం న్యూస్: పుట్టపర్తి లో జరిగిన సంఘటనపై వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ పార్లమెంట్ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ పుట్టపర్తి లో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం,దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.అధికార పక్షం తప్పులు చేసినప్పుడు.. ప్రతిపక్షం వాటిని వేలెత్తి చూపించడం ఆనవాయితీ. యువగలం పాదయాత్రలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మా యువ నాయకుడు నారా లోకేష్ గారు స్థానిక ఎమ్మెల్యే దుద్దగుంట శ్రీధర్ రెడ్డి అవినీతిపై చేసిన ఆరోపణలపై వాస్తవాలను చెప్పేందుకు బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి పై వైకాపా నాయకులు కార్యకర్తలు లేనిపోని ఆరోపణలు చేస్తూ.. చేసిన తప్పులు, అవినీతిని కప్పిపుచ్చుకొని ఎందుకు మా పార్టీ నాయకులు, కార్యకర్తల పై దాడులు చేయడం దారుణం. శ్రీధర్ రెడ్డి పై వచ్చిన ఆరోపణలకు సవాలు తీసుకున్నప్పుడు.. దాన్ని నిరూపించుకోవాలి గానీ ఇలా చేసిన అవినీతి అక్రమాలకు కప్పిపుచ్చుకునేందుకు తప్పించుకునే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పై దాడులు చేసి డైవర్షన్ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు శ్రీధర్ రెడ్డి.... గుర్తుంచుకో. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేసిన వైకాపా నాయకులు కార్యకర్తలపై తక్షణం పోలీసులు తగు చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వాలు మారుతుంటాయి ఇలా ఏకపక్షంగా పోలీసులు వ్యవహరించారు వెంటనే వారిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ వారికి తెలియజేస్తున్నాను.

# కరుడు కట్టిన అంతరాష్ట్ర దొంగ అరెస్ట్



తిరుపతి, ఏప్రిల్ 2, మనం న్యూస్: గత సంవత్సరం నవంబర్ నుండి జనవరి వరకు తిరుచానూరు, యం.ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 09 దొంగతనాలు చేసిన అంతరాష్ట్ర దొంగలను తిరుపతి సి.సి.యస్ పోలీస్ స్టేషన్ వారు అరెస్ట్ చేసారు. కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా యస్.పి కార్యాలయంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి, ఐ.పి.యస్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ పట్టుబడిన అంతరాష్ట్ర దొంగ మహేష్ ఇటీవల కాలంలో తిరుచానూరు, యం.ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 09 దొంగతనాలు జరిగిన కేసులో ప్రధాన ముద్దాయి. ఇతనిపై మన రాష్ట్రంలోనే కాక తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు మరియు మహారాష్ట్ర రాష్ట్రములలో సుమారు 200 కు పైగా కేసులు ఇతనిపై ఉన్నది. తెలంగాణా రాష్ట్రంలో పిడి యాక్ట్ కూడా నమోదు చేసి ఉన్నారు. ఇతను జైలు శిక్ష అనుభవించి కూడా బైలు పై వచ్చి అలవాటు పడిన నేరస్తుడిగా మారి దొంగతనాలు చేస్తున్నాడు. తిరుపతి లో జరిగిన దొంగతనాలలో సాంకేతిక పరమైన అంశాలలో గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. ఇక్కడ కూడా ఇతనిపై పిడి యాక్ట్ నమోదు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం మోస్ట్ వాంటెడ్ అంతరాష్ట్ర దొంగలు రేణిగుంట రోడ్డు నారాయణాద్రి హాస్పిటల్ పరిసర ప్రాంతాల యందు సంచరించుచున్నట్లు క్రైమ్ పోలీస్ వారికి సమాచారం అందింది. వెంటనే క్రైమ్ ప్రత్యేక బృందాలు పకట్బంది ప్రణాళికతో నిన్నటి దినం 01.04.2023 సాయంత్రం 04 గంటలకు తిరువీదుల మహేష్ మరియు అతని అనుచరుడు కుంట్రపాకం మహేష్ అను ముద్దాయులను చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. అనంతరం అతని ద్వారా చోరికి సంబంధించిన సొత్తు సుమారు 513 గ్రాముల బంగారు, 200 గ్రాముల వెండి ఆభరణాలు మరియు చోరీకి ఉపయోగించిన యమహా అల్ఫా (మెరూన్ కలర్) ఏపీ-03-బిపి-6114 ను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. తిరుపతి నగరం అధ్యాత్మిక నగరం ఇక్కడికి పలు రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటారు. ఇదే అదునుగా భావించి భక్తుల ముసుగులో కొందరు తిరుపతికి వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీటిని అరికట్టడానికి ఇప్పటికే ప్రత్యేక క్రైమ్ బృందాలను కూడా ఏర్పాటు చేసి ఉన్నాము. వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలు అప్రమత్తంగా ఉండి సుదూర ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అవసరమైన ఆభరణాలను ఉంచుకొని మిగిలిన బ్యాంక్ లాకర్ లో భద్రంగా దాచు కోవడం ఉత్తమమైన పద్ధతి. పోలీస్ శాఖ ఉచితంగా ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరాలను మీరు ఊర్లకు వెళ్ళినప్పుడు మీ ఇంటిలో ఏర్పాటు చేయడానికి తిరుపతి పోలీస్ శాఖా వారు సిద్దంగా ఉన్నారు. వాటిని ఉపయోగించుకోవాలని కోరుచున్నాము. అలాగే అవకాశం ఉన్నవారు ఇండ్లకు సి.సి. కెమరాలను ఏర్పాటు చేసుకొని డివిఆర్/ఎన్‌విఆర్ లను రహస్య ప్రదేశాల భద్రపరుచుకొని మొబైల్ యాప్ ద్వారా సి.సి కెమరా దృశ్యాలను ఎప్పటికప్పుడు మీరు వీక్షించే విధంగా చూసుకోవచ్చు. తప్పని సరిగా బయట ఊర్లకు వెళ్ళినప్పుడు సంబందిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం తెలిపిన యెడల ఆ ప్రాంతంలో భద్రతను పెంచుటకు అవకాశం ఉంటుంది. నగరంలోని కాలనీలు, వీధులలో, పరిసర ప్రాంతాలలో పోలీసు పెట్రోలింగ్ చేస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా క్రైమ్ మరియు లా పోలీసు బృందాలు సమన్వయంతో 24గీ గస్తీ నిర్వహిస్తున్నారు. అంతేకాక పగలు దిశ టీం వారు, మఫ్టీ క్రైమ్ పార్టీ వారు, డే బ్ల్యూ కోట్స్ వారు ఇలా పోలీసు వారు దొంగతనాల నివారణకు మరియు అసాంఘిక కార్యాకలాపాలు జరుగకుండా కట్టడి చేస్తున్నారు. కావున తిరుపతి ప్రజలు కూడా తగిన భద్రతా పరమైన అంశాలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రతిభ చూపిన అడిషనల్ యస్.పి క్రైమ్స్ విమలా కుమారి , డి.ఎస్.పి తిరుపతి క్రైమ్స్ సురేష్, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాసులు, చల్లని దొర, యస్.ఐ లు రెడ్డెప్ప, సుభాన్ నాయక్ మరియు సిబ్బంది హెచ్.సి గోపి కృష్ణ, బసవరాజు రమేష్, వెంకట్రావు, పి.సి లు యుగంధర్, ప్రసాద్, మోహన్ కుమార్, నాగార్జున, హెచ్.జి జయవేలు లను జిల్లా ఎస్పీ గారు అభినందిస్తూ రివార్డ్ అందజేశారు. అరెస్టు కాబడిన ముద్దాయిలు: 1.తిరువీధుల మహేష్, వయ సు 33 సంవత్సరములు, తండ్రి లేట్ టి.చెన్నకేశవులు, వయసు 21 సంలు, తండ్రి పి.పరమేశ్వర్లు, పరవాయ గుంత, సీతానగరం, గుంటూరు జిల్లా. 2.కుంట్రపాకం మహేష్, వయసు 34 సంలు, ౧/శీ కే.రాజారత్నం, డోర్ నెం. 8-60, లెప్రసీ హాస్పిటల్, తిరుపతి అని వివరాలు తెలిపారు.



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



తిరుపతి, ఏప్రిల్ 2, మనం న్యూస్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ మరియు రాష్ట ఉపాధ్యాయ సంఘం ( రా) సంయుక్తంగా తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భీమినేని మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి స్థానిక తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ టూరిజం ,కల్చర్ అండ్ యూత్ అడ్వాన్స్మెంట్ మంత్రివర్యులు శ్రీమతి ఆర్కే రోజా హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళా లోకం నేడు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు . ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో ఆ ప్రదేశం మంగళకరమైన ప్రదేశ ంగా ఉంటుందన్నారు. తల్లిగా, సహధర్మచారిణిగా అక్క ,చెల్లెమ్మగా ఇలా అన్ని రకాలైన పాత్రలను గురుతర బాధ్యతతో సమపాళ్లలో పోషిస్తున్నది మహిళలే అన్నారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలందించిన మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు .అనంతరం లయన్స్ క్లబ్ మరియు రాష్ట్రోపాధ్యాయ సంఘ ప్రతినిధులు మంత్రి రోజా ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి .శేఖర్, తిరుపతి అర్బన్ మండల ఎంఈఓ ప్రభాకర్ రాజు ,తొట్టంబేడు మండల ఎంఈఓ మంజు భారతి ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మునికృష్ణ నాయుడు, సభ్యులు రాజేంద్రప్రసాద్ ,భాస్కర్, ఎమ్మార్ రాజా, సురేష్ ,లోకేష్ బాబు. ఎస్ టి యు నాయకులు: ధనుంజయ నాయుడు ,హరి ప్రసాద్ రెడ్డి ,మురళీకృష్ణ, రమేష్ నాయక్, రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శుభాశీస్సులు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి




రేణిగుంట, ఏప్రిల్ 2, మనం న్యూస్ ప్రతినిధి: విప్పమాని పట్టడా గ్రామపంచాయతీ నందు వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ వారి యొక్క ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తమ యొక్క సొసైటీ తరపున అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ వి లక్ష్మీపతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డీ పాల్గొని తమ గ్రామపంచాయతీలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ విద్యాభ్యాసించిన తర్వాత ఇది ఒక ప్రథమ ఘట్టం గా భావించి విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆర్గనైజేషన్ తరపున కోరారు అదేవిధంగా పరీక్షకు వెళ్లే సమయంలో ఏదైనా అసౌకర్యం కలిగిన ఇంట్లో తల్లిదండ్రులకు వీళ్ళు లేకపోయినా ఏదైనా సమస్య ఉన్న దానికి సంబంధించి అవసరం తన దృష్టికి తీసుకువస్తే సహాయం చేయగలనని పరీక్షా సమయానికి తీసుకు వెళ్ళడానికైనా తమ వంతు సహకారం అందించగలరని పరీక్షా సమయాల్లో మీకు కావాల్సినటువంటి సామగ్రిని ఈ పరీక్ష జరుగు కాలం నందు మీకు ఏదైనా విద్య పరంగా డౌట్స్ ఉంటే వాటిని పరిష్కరించడానికి మన గ్రామ పంచాయతీ నందు గల మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు ఒక ఉపాధ్యాయుని నియమిస్తానని గతంలో చదువుకున్న చదువు సంబంధించి ఏదైనా డౌట్స్ ఉంటే మీరు పరిష్కరించుకొని రివిజన్ చేసుకునే అవకాశం కల్పిస్తానని సభాముఖంగా విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు అందరికీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు వాలంటీర్స్ విద్యా వాలంటీర్స్ హాజరు అయ్యారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి వచ్చి తమ యొక్క అమూల్యమైన సలహాలను సూచనలు ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించినందుకునా అందరికీ సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు

# చిన్న స్వామి నాయుడు కర్మ క్రియలకు హాజరైన బొజ్జల బృందమ్మ




తొట్టంబేడు, ఏప్రిల్ 2, మనం న్యూస్: మండలంలోని ఇలగనూరు పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నస్వామి నాయుడు కర్మ క్రియలకు దివంగత నేత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుమారులు గ్రామ కమిటీ అధ్యక్షులు సుశేఖర్ నాయుడును వారి తమ్ముడు నాగరాజు నాయుడును పరామర్శించారు.అనంతరం కొణతనేరి పంచాయితీ, గుర్రప్ప నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన లెక్కల మునిరత్నం నాయుడు అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతిలోని అమర హాస్పిటల్ నందు చికిత్స పొంది స్వగ్రామానికి చేరుకున్న ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి,వారి కుమారులు గుణ శేఖర్ నాయుడు, రవి నాయుడులను పరామర్శించారు. తరువాత బీసీ నాయకులైన గంపల ముత్యాలయ్య ఇటీవల చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి వారి సతీమణి పద్మను పలకరించారు. తరువాత సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరు వెంకట్ రామానాయుడు చెన్నై అపోలో హాస్పిటల్ నందు చికిత్స పొంది స్వగ్రామానికి చేరుకున్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, మాజీ పాల సొసైటీ చైర్మన్ రావిళ్ళమని రాజా నాయుడు, గుర్రప్ప నాయుడు కండ్రిగ మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, లక్ష్మయ్య నాయుడు, భాస్కరయ్య, బోనుపల్లి మాజీ సర్పంచులు రామానాయుడు, లక్ష్మమ్మ,ఇలగనూరు మాజీ సర్పంచ్ మధు నాయుడు, మునిరత్నం, మాజీ జెడ్పిటిసి సుబ్బరామయ్య, పెంచలయ్య, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మల్లీశ్వరి, రేణుకమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, తొన్నాటి సుబ్రహ్మణ్యం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, విజయ్, శంకర్ నాయుడు, నితీష్, జగదీష్, హేమంత్, కుప్పయ్య, గురవయ్య, లెక్కల రమేష్ నాయుడు, శోభ, జ్ఞానేందర్, పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం



వి కోట, ఏప్రిల్ 2, మనం న్యూస్: నేటి నుండి జరగనున్న పదో తరగతి పరీక్షలకు వి. కోట మండలంలోని పాఠశాలలు సర్వం సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో 1226 మంది విద్యార్థులు ఈ ఏడు పరీక్షల కు హాజరు కానున్నారన్నారు. మండలంలో వి కోట బాలుర ఉన్నత పాఠశాలలో ఏ , బి కేంద్రాలు, బాలికల ఉన్నత పాఠశాలలో ఒకటి , వి. కోటలోని ఇన్ ఫ్యాంట్ జీసస్ పాఠశాలతో పాటు గోనుమాకులపల్లి , కుంబార్లపల్లి ఉన్న త పాఠశాలల్లో మొత్తం 6 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనునట్లు వారు తె లిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామని తె లిపారు. విద్యార్థుల పరీక్షల సమయంలో ఎటువంటి తొందరపాటు పడ కుండా పరీక్ష సమయానికి ముందే పాఠశాలకు చేరుకోవాలని సూచిం చా రు. పరీక్షా సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా మారుమూల గ్రామీణ ప్రాంతాలఆర్టీసీ సేవలు కొనసాగుతాయని తెలిపారు.

# ఉన్సీగానిపల్లి గ్రామ మహిళలను పరామర్శించిన టిడిపి మహిళా నాయకురాళ్ళు



శాంతిపురం, ఏప్రిల్ 2, మనం న్యూస్: రామకుప్పం మండలం ఉన్సీగానిపల్లి కి చెందిన డ్వాక్రా మహిళలను వైయస్సార్ ఆసరా మీటింగ్ కి తీసుకెళ్లి మార్గమధ్యంలో టెంపో బోల్తాపడడంతో సుమారు 40 మందికి తీవ్ర గాయాల పాలయ్యారు వారిని చికిత్స నిమిత్తం పీఈఎస్ మెడికల్ కాలేజ్ కు తరలించడం జరిగింది. వారికి సరి అయిన ట్రీట్మెంట్ లేక హాస్పిటల్లో ఇబ్బందులు పడుతుంటే కనీసం వాళ్ళ పరిస్థితి ఏంటని కూడా అక్కడున్నా వైసిపి నాయకులు వారిని పట్టించుకున్న పాపాన పోలేదు అని, హాస్పిటల్ సిబ్బంది సరి అయిన ట్రీట్మెంట్ ఇవ్వకపోగా వారిని ఇంటికి వెళ్ళమని ప్రెషర్ చేస్తున్నారు అని కుప్పం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జిఎస్ అనసూయ అన్నారు.తెలుగు మహిళలు వారిని పరామర్శించి వారికీ బ్రెడ్ ఫ్రూట్స్ జ్యూస్ పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షురాలు కార్జాల అరుణ, కుప్పం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జిఎస్ అనసూయ,శాంతిపురం మండల అధ్యక్షురాలు శ్యామల,రామకుప్పం మండల అధ్యక్షురాలు పద్మమ్మ,పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు సుగుణమ్మ మరియు హేమ సుబ్బమ్మ రూప తదితరులు పాల్గొన్నారు.


# బోరు లారీ దగ్ధం.. ఒకరు మృతి



ఆత్మకూరు ఏప్రిల్ 02 మనం న్యూస్ మండల పరిధిలోని పడమటి కొత్తపల్లి గ్రామంలో బోరు లారీ దగ్ధమై ఒకరు మృతి చెందారు. సంఘటనా స్థలంలోని వారు,పోలీసులు తెలిపిన వివరాలను ఇలా ఉన్నాయి. బెలుగుప్ప మండలం కాలుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశులు బోరు బండి ఆదివారం ఆత్మకూరు పంచాయతీ గ్రామం పడమటి కొత్తపల్లిలో ఓ రైతుకు బోరు వేయడానికి వెళ్ళింది. పొలంలో బోరు వేసి, మరొక రైతుకు బోరు వేయడానికి వెళుతుండగా, పై భాగాన విద్యుత్ లైను ఉండడంతో, విద్యుత్తు తీగలను తప్పించడానికి, కూలీలు విద్యుత్ తీగలను ఎత్తడానికి ప్రయత్నించారు. అయితే ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు లారీకి తగలడంతో , లారీ పూర్తిగా దగ్ధం అయింది. డ్రైవర్ పెన్నప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు భాష(48) పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. అప్పటికే బోరు లారీ పూర్తిగాదగ్ధం అయిపోయింది. బ్రతుకుతెరువు కోసం బోరు లారీ తెచ్చుకొని జీవనం సాగిస్తున్నాను ప్రమాదవశాత్తు లారీ దగ్ధమవడంతో జీవనోపాధి కోల్పోయి దాదాపు అరవై లక్షలు పైగా నష్టం వాటిల్లినట్లు బోరు లారీ యజమాని వెంకటేశులు ఆవేదన వ్యక్తం చేశాడు. విషయమై ఆత్మకూరు మండల పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటి పట్టాల దందా గుట్టురట్టయ్యేదేప్పుడు

- తిలక్‌నగర్‌లో నకిలీ ఇంటి పట్టాలు హల్చల్ ?
- నిమ్మకు నీరెత్తినట్లు లేపాక్షి రెవిన్యూ అధికారులు
- ఇంటిపట్టాల బదిలీలకు నిబంధనలు పాటించరా?
- చట్టం ప్రకారం ఇంటి పట్టాలు బదిలీ చేయవచ్చా?
- పట్టాల బదిలీ కోసం లంచం ఇవ్వాల్సిందేనా !
- లావాదేవీలు అంత ఆ ఇద్దరు అధికారుల మధ్యనే !
- ప్రైవేటు పనుల్లో బిజీ అయిన తాసిల్దార్
- విచారణతోనే గుట్టు రట్టవుతుంది




లేపాక్షి ఏప్రిల్ 2 మనం న్యూస్: శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణానికి అతి సమీపం లో ఉన్న లేపాక్షి మండలం పులిమితి పంచాయతీ తిలక్ నగర్ లో కొంతమంది మండల రెవెన్యూ అధికారులు రాజ కీయ నాయకులు కొంతమంది ప్రైవేటు వ్యక్తులతో చే తులు కలిపి యథేచ్ఛగా నకిలీ పట్టాలు సృష్టిస్తున్నారు. ఇంటి పట్టాల బదిలీల లావాదేవీలు చేస్తున్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడు అన్న రీతిలో చట్ట విరుద్ధంగా నిబంధనలు పాటించకుండా వారికి తోచినట్టుగా మిగులు పట్టాలను తాత్కాలిక పట్టాలను స్వాహా చేసి నకిలీ పట్టాలు సృష్టించి , అదేవిధంగా మిగిలిన ప్రభుత్వ భూమిని 2 సెంట్ల పట్టాను తయారుచేసి దాదాపు 2 లక్షల నుండి 2.50 లక్షలకు బేరం పెడుతున్నారు. ఈ వ్యవహారం అంతా మండల ఆఫీసులోని ఓ ఇద్దరి ఉద్యోగులు ఓ ఇద్దరు అధికారుల కను సన్నల్లో నడుస్తోంది. మిగులు పట్టాల వసూళ్ల లావాదేవీలు ,పట్టా బదిలీ వసూళ్ల లావాదేవీలు రహస్య ముగా ఎవరి వాటాలు వారికి చేరుతున్నాయి. యజమాని బాగుంటే ఇల్లు బాగుంటుంది అదేవిధంగా తాసిల్దార్ బాగుంటే ఆఫీస్ మొత్తం కార్యాలయం బాగుంటుంది. తహసిల్దార్ ఉదయం అటెండ్ కావడమే ఆలస్యం వెంటనే ఏదో ఒక సాకు చెప్పి ఏళ్ళిపోటిన్నరనే విమర్శలు కురిపిస్తున్నారు .అదేవిధంగా ఉద్యోగులు కూడా అదే సాకుతో పని చేస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇల్లు లేని నిరుపేదలకు పంచాల్సిన తాత్కాలిక పట్టాలను మిగులు స్థలాన్ని ఇంటి పట్టాలుగా మలిచిగా అమ్మేస్తున్నారని జోరుగా చర్చ సాగుతోంది. లేపాక్షి మండలం పులిమితి పంచాయతీ సర్వే నంబర్లు 2/1 ,2/2, 4/1అ,1ఆ,1ఇ, 3/5,6 12/1,2,34 13/5,6 13/4,2,8 లలో ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం పట్టాలను మంజూరు చేసింది. అయితే ఇందులో ఎక్కువ శాతం 12 సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మార్వో ప్రభాకర్ బాబు ఎక్కువగా తాత్కాలిక ఇంటి ఖాళీ స్థలం పట్టాలను మంజూరు చేశారు.ఇదే అదునుగా భావించిన ఓ రెవిన్యూ ఉద్యోగి అప్పటినుండి ఇప్పటివరకు ఎవరైనా కొత్తగా వచ్చిన ఎమ్మార్వో లతో కుమ్మక్కై వేరొకరికి పట్టాను బదిలీ చేసి వారి వద్ద నుండి వేళల్లో మామూళ్లు వసూలు చేయడం ఆనవాయితీగా వస్తోంది అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి ..2021 సంవత్సరం నుండి 2023 మధ్యకాలంలో ఇంటి పట్టాల బదిలీలు అదేవిధంగా మిగులు అసైన్డ్ ఇంటి పట్టాల విక్రయాలు చట్ట విరుద్ధంగా నిబంధనలు పాటించకుండా జోరుగా జరిగాయని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పులిమితి పంచాయతీ తిలక్ నగర్ అసైన్డ్ ఇంటి పట్టాల పంపిణీ లో చాలా అవకతవకలు జరిగిన జరుగుతున్న ఇప్పటివరకు ఏ అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. నిరుపేదలకు చెందాల్సిన ఇండ్ల స్థలాలు ఎక్కువ శాతం బడాబాబులకు, రాజకీయ నాయకులకు, పెత్తం దారులుకు కబ్జాదారులకు సొంతమయ్యాయి.ఇక్కడి ఇంటి పట్టాల విషయంలో ఏ ఒక్క అధికారి కూడా విచారణ చెయ్యలేదు. నిరుపేదలకి ఇంటి పట్టాలు మంజూరు చేసినా కూడా వాటి స్థానంలో రెవెన్యూ అధికారులు కొంతమంది వారి బినామీ పేర్లతో కూడా పట్టా బదిలీ చేయించు కున్నారు అన్న వార్తలు ఊపందుకుంటున్నాయి. భారీగా ఇంటిపట్టాలు పంచుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత సంవత్సరం నుండి పై సర్వే నెంబర్లలోని మిగులు అసైన్డ్ భూములను ఇంటి పట్టాలుగా మలిచి రెవిన్యూ అధికారుల కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కుమ్మక్కై యదేచ్ఛగా అమ్ముతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో మండల తాసిల్దార్ పాత్ర ఎంత ఉన్నదనేది ఒక ప్రశ్నగా మిగిలిపోయింది. ఇంటి పట్టాల విషయంలోనూ ఇంటి పట్టాల బదిలీల విషయంలోనూ నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ జోరుగా లావాదేవీలు నడుస్తున్నాయి అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇల్లులేని నిరుపేదలకు ప్రభుత్వం అందించే ఇంటి పట్టా నిరుపేదలకు అందనంత ఎత్తులో ఉంది. ఇక్కడ కేవలం రాజకీయంగా పలుకుబడి ఉండి లేదా లంచం ఇస్తే తప్ప పట్టా చేతికి రాదు. చట్టం ప్రకారం ఇంటి పట్టా ఎవరికి ఇవ్వాలి అసలు బదిలీ చేయవచ్చా బదిలీ చేస్తే ఎలాంటి వారికి బదిలీ చేయాలి. చట్ట విరుద్ధంగా ఇక్కడ లావాదేవీలు శ్రీకారం చుడుతున్నారు రెవెన్యూ అధికారులు. 2022 సంవత్సరం నుండి 2023వ సంవత్సరం వరకు భారీగా నకిలీ పట్టాలు అదేవిధంగా ఇంటి పట్టా బదిలీలు ఎక్కువగా జరిగాయని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సంవత్సర కాలం నుండి విధులు నిర్వహిస్తున్న ఎమ్మార్వో కాటం బాబు తనకేది పట్టనట్లుగా ఇంటి పట్టాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని జోరుగా ప్రజలు మాట్లాడుకుంటున్నారు.. విధులను మరిచి వేరే వ్యవహారాల్లో బిజీ అయ్యారని ఆఫీస్ కి వెళ్ళినా కూడా రైతులతో ప్రజలతో మర్యాద లేకుండా అమర్యాదగా మాట్లాడుతున్నాడని , భూ సర్వేల పేరుతో ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ పేరుతో ఎంక్వైరీ పేరుతో సబ్ కలెక్టర్ ఆఫీసు పేరుతో ప్రతిదానికి అవే కారణాలు చెబుతూ ఆఫీసులో అందుబాటులో లేకుండా ఉన్నారని ప్రజలు రైతులు వాపోతున్నారు. ఏదేమైనా ఉన్నతాధికారులు విచారణ చేపడితే ఇండ్ల స్థలాల పట్టాల గుట్ట రట్టు అవుతుందని తెలుస్తోంది. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇస్తే ఇల్లు కట్టుకొని పట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉంటుందని కలలు కంటున్నారు. పట్టణానికి దగ్గర ఉన్న ప్రాంతం కాబట్టి ఇక్కడ బడా బాబులు రాజకీయ నాయకులు కొంతమంది రెవెన్యూ అధికారుల కన్ను ఈ తిలక్ నగర్ మీద పడింది. ఏదేమైనా ఇక్కడ అమ్మకాలకు పెద్ద పీట వేస్తున్నట్లు చర్చ సాగుతోంది. అసైన్డ్ ఇంటి పట్టాలు ఎంక్వయిరీ చేస్తే అసలు నిజాలు బయటపడతాయని తెలుస్తోంది.. మరిన్ని ఆధారాలతో ప్రత్యేక కథనం మనం దిన పత్రిక లో

## రాములవారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమం



చిలమత్తూరు ఏప్రిల్ 2 మనం న్యూస్ శ్రీరామనవమి పండుగ పురస్కరించుకుని వేడుకల్లో భాగంగా కోడూరు రాములవారి దేవస్థానం ప్రత్యేక పూజాకార్యక్రమం నిర్వహించారు..కనిశెట్టిపల్లి హనుమంతరెడ్డి రాముల వారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చిలమత్తూరు మండల ఎంపీపీ పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు .చిలమత్తూరు మండలంలో కోడూరు నందు వెలసిన శ్రీ కోదండరామాస్వామి బ్రహ్మోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం కనిశెట్టిపల్లిచెందిన హనుమంతరెడ్డి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంనిర్వహించారు. మండల ప్రజానీకం అష్టాష్వర్యం,ఎల్లవేళన వారిపై దేవుని యొక్క ఆశీస్సులు ఉండాలని పూజ నిర్వహించారు... సర్పంచ్ మురళీమోహన్ ,హనుమంతరెడ్డి, శంకరప్పలు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిటీసీలు, సర్పంచ్ లు ,ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



చిలమత్తూరు ఏప్రిల్ 2 మనం న్యూస్ కేంద్రం లో టేకులోడు వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో గత నెల రోజులు నుంచి ఏదో ఒక అసంఘటిత కార్యకలాపాలు గమనించిన ఆశ ఎం జె పి సెక్రటరీ కృష్ణమోహన్ ఆదివారం నాడు గురుకుల పాఠశాలను సందర్శించారు ఆయన మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న పరిస్థితులు ప్రతి ఒక్కటి గమనిస్తున్నామని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవు అని అన్నారు..రాష్ట్రం లో కెల్ల ఎక్కువ సిబ్బంది ఉన్న గురుకుల పాఠశాల ఇదే నని గుర్తు చేశారు.. విద్యార్థుల ను తమ తల్లిదండ్రులు ప్రభుత్వ గ్రూప్లో హాస్టల్లో పంపుతున్నారంటే సిబ్బందిపై నమ్మకంతోనే అలాంటి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే గురుకుల పాఠశాల కు యెనలేని మచ్చ అని విద్యార్థులను తమ సొంత పిల్లల మాదిరి చూసుకోవాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు... ఇకపై ఎక్కడ కూడా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

## అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు




హిందూపురం:రూరల్ మనం న్యూస్ ఏప్రిల్ 2 స్థానిక డిపో నుంచి ఏప్రిల్ 6 న పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసామని ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు ఏప్రిల్ 5 న సాయంత్రం 5 గం.లకు హిందూపురంలో బయలుదేరి ఏప్రిల్ 6 న ఉదయం 3 గం.లకు అరుణాచలం చేరును.గిరి ప్రదక్షిణ తర్వాత మధ్యాహ్నం 2 గం.లకు బయలు దేరి శ్రీపురం గోల్డెన్ టెంపుల్ మరియు కాణిపాకం శ్రీ సిద్ధి వినాయకుని దర్శించుకొని మరుసటి రోజు 4 గంటలకు హిందూపురం చేరును. టికెట్టు ధర ఒక్కొక్కరికి సూపర్ లగ్జరీ బస్సుకు రూ.1320 (రిజర్వేషన్ తో కలిపి). గా నిర్ణయించామన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని, అదనపు సమాచారం కోసం 7382863007, 9959225858,8977225997 నంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ శ్రీనివాస రావు తెలిపారు.


## 1560 కోట్ల ఆర్థిక వ్యవహారాలు నిర్వహించిన సుకో బ్యాంక్




బళ్ళారి, ఏప్రిల్ 02,మనం ప్రతినిధి సహకార రంగంలో విస్తరిస్తున్న సూకో బ్యాంక్ 2022- 23వ సంవత్సరం లో మొత్తం 1560 కోట్ల రూపాయల ఆర్థిక వ్యవహారాలు నిర్వహించినట్టు, 23.43% ప్రగతి సాధించిందని, దీనితో 18.65 కోట్లు లాభం గడించగా, పన్నులు ఇతరత్రా ఖర్చులు పోగా నిశ్చల లాభం 7.87% కోట్ల రూపాయలు లాభం గడిచినట్టు బ్యాంకు అధ్యక్షుడు మోహిత్ మస్కి, బ్యాంకు వ్యవస్థాపక నిర్దేశికులు, గిరీష్ శర్మ, బ్యాంక్ మేనేజ్మెంట్ కార్యదర్శి, వెంకటేశ రావు, ప్రకటించారు. ఆదివారం బ్యాంకు కార్యాలయం సభాంగణంలో నిర్వహించిన విలేకరులకు వివరాలు వెల్లడించారు. కర్ణాటక సహకార రంగంలో సూకో బ్యాంక్ ప్రతి ఏటా సమర్థవంతంగా వ్యవహారాలను నిర్వహిస్తూ, డిపాజిటర్ల సొమ్ముకు భద్రత కల్పించడమే కాకుండా, బ్యాంకుకు లాభాలు చేకూరేలా శ్రమిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తమ బ్యాంకు 29 బ్రాంచీలు కలిగినట్టు, 940 కోట్ల డిపాజిట్లు సేకరించి, 620 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేశామన్నారు. తమ బ్యాంకు అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండేలా ఆర్థిక వ్యవహారాలు నిర్వహిస్తుందన్నారు. సౌకో బ్యాంక్ ఆర్ ఆర్ ఆర్ డిపాజిట్ స్కీములు ప్రవేశపెట్టి రిజర్వ్ బ్యాంక్ రెపో రేట్ అనుగుణంగా డిపాజిటర్లకు రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8.70 శాతం వడ్డీడిపాజిటర్లకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతుల అనుకూలం కోసం కోల్ స్టోరేజీల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేసామని, అతి తక్కువ వడ్డీ ధరలో వ్యవసాయ రుణాలను కూడా అందించమన్నారు. తమ బ్యాంకు ఖాతాదారులు డిపాజిటర్లు సహకారంతో ఇంతటి అభివృద్ధి సాధ్యమైందని స్పష్టం చేశారు.

## చేనేత సమస్యలను పరిష్కరించండి

ధర్మవరం ఏప్రిల్ 02 మనం న్యూస్.చేనేత సమస్యలను పరిష్కరించే విధంగా తగిన చర్యలను చేపట్టాలని కోరుతూ ఆదివారం టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఏపీ ప్రధాన కార్యదర్శి జింకా చలపతి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి వెంకటనారాయణలు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జింకా చలపతి నారా లోకేష్ దృష్టికి పలు విషయాలను తెలుపుతూ ,గత మూడున్నర సంవత్సరాలుగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేనేత పరిశ్రమపై ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి వచ్చిందని, ప్రస్తుతం ఉన్న సమస్యలను తెలుపుతూ ఆదుకునే దిశగా తమ ద్వారా న్యాయం జరగాలని వారు కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని



ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయమును ధర్మారంలోనే ఏర్పాటు చేయాలని, చేనేత కార్మికులకు సిల్క్ రాయితీ స్కీమును పునరుద్ధించాలని వారు తెలిపారు. ప్రతి చేనేత కుటుంబానికి 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, కూలి మగ్గము తో పాటు అన్ని చేనేత అనుబంధ కార్మికులందరికీ నేతన్న నేస్తం కల్పించాలని, చేనేత పై జీఎస్టి ను ఎత్తివేయాలని తెలిపారు. అదేవిధంగా సబ్సిడీపై రా మెటీరియల్సు సరఫరా చేయాలని, చేనేత ఉత్పత్తులు అమ్మకం మద్దతు ధరను కూడా ఏర్పాటు చేయాలని, ధర్మారంలోనే మెగా చేనేత క్లస్టర్ను ఏర్పాటుకు కృషి చేయాలని, అదేవిధంగా రాష్ట్రంలో ఇంతవరకు ఆత్మహత్యలకు గురైన చేనేత కుటుంబాలకు ఇచ్చే ఎక్స్గ్రేషియా 1.5 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని వారు తెలిపారు. తమ ద్వారా రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటూ, చేనేత పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు శ్రీధర్, మంజునాథ్, వెంకటనారాయణ, రవికుమార్, రమణ, సురేష్ ,మల్లికార్జున, కేశవ, మద్దిలేటి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## లోకేష్‌కు ఘనస్వాగతం..



ధర్మవరం ఏప్రిల్ 02 మనం న్యూస్ యువగలం పాదయాత్రలో భాగంగా శనివారం సాయంకాలం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయ సమీపంలో నారా లోకేష్ కు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల సభ్యులతో కలిపి స్వాగతం పలికామని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల రాంకుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల సభ్యుల పిలుపుమేరకు మాత్రమే నారా లోకేష్ కు కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద స్వాగతం పలికి పలు సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగిందని, అయితే ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదన్నారు. తాను తెలుగుదేశం పార్టీకి మద్దతుదారుడుగా కొందరు తనను ప్రచారం చేస్తున్నారని ఇందులో ఎలాంటి వాస్తవము లేదన్నారు. తాను ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. తన ఎదుగుదలను చూసి తట్టుకోలేక ఇలాంటి ఆ వాస్తవ ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు.

## 6 వేల మైలురాయి దాటిన చాట్ బాట్ మొబైల్ ఫోన్ల రికవరీ

అనంతపురం. ఏప్రిల్ 02 మనం న్యూస్ ప్రతినిధి దేశంలోని 15 రాష్ట్రాల వారికి మన రాష్ట్రంలోని 18 జిల్లాల ప్రజలకు వారు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను జిల్లా ఎస్.పి.పక్కీరప్ప కాగినెల్లి అందజేసారు.ఆదివారం అయన తన కార్యాలయంలో 382మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారికి అందజేశారు.చాట్ బాట్ సేవలు ప్రారంభించిన తక్కువ సమయంలోనే ఇప్పటి వరకు రూ. 9.75 కోట్లు విలువ చేయు 6,026 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. మొబైల్ ఫోన్ల రికవరీలో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా పోలీసులు ప్రథమ స్థానంలో నిలిచారు.భారీ స్థాయిలో రికవరీ చేసి బాధితులకు ముట్టజెప్పడంలో శ్రమించిన జిల్లా పోలీస్ సాంకేతిక విభాగాన్ని రాష్ట్ర డి.జి.పి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి అభినందించడం జరిగింది. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు గతంలో సంబంధిత పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం ఉండేది కాదు.పోలీసులు పిర్యాదు కూడా తీసుకునే వారు కాదు. ఈ పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్లకు వెళ్లకుండా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకుండా ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసి ముట్టజెప్పాలనే సంకల్పంతో జిల్లా ఎస్.పి. పక్కిరప్ప కాగినెల్లి గత ఏడాది మార్చి 17 న 9440796812 వాట్స్ యాప్ సేవలను ప్రారంభించారు. ఇదికాక మరింత సులువైన సేవలను అందించడానికి గత ఏడాది జూన్ 26 న చాట్ బాట్ సేవలను ప్రవేశపెట్టడం జరిగింది.ఈ చాట్ బాట్ మొబైల్ ఫోన్ల రికవరి నేడు అరువేల మైలు రాయిని దాటింది.15 రాష్ట్రాల బాధిత ప్రజలకు మొబైల్ ఫోన్లు రికవరీ చేసి అందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ తో పాటు కర్నాటక 221, తెలంగాణ -130, కేరళ-39, మహరాష్ట్ర - 23, తమిళనాడు-20, ఒడిస్సా-06.. ఉత్తరప్రదేశ్ - 06, ఢిల్లీ- 08, భీహార్ -05, మధ్యప్రదేశ్ - 05, రాజస్థాన్ - 05, పంజాబ్ -02, పశ్చిమ బెంగాల్ - 03, గోవా-01, హర్యానా-02... ఇలా మొత్తం 476 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పజెప్పారు.మనరాష్ట్రంలోని 18 జిల్లాల బాధిత ప్రజలకు 5550ఫోన్లు రికవరీ చేసి అందించారు.వీటిలో అనంతపురం జిల్లా-3,497, సత్యసాయి జిల్లా- 935, కర్నూలు-532, కడప - 160, చిత్తూరు- 110, నెల్లూరు-55, తూర్పు గోదావరి- 50, గుంటూరు- 48, ప్రకాశం-34, తిరుపతి- 32, పశ్చిమ గోదావరి- 29, కృష్ణా- 19, విశాఖపట్నం-17, శ్రీకాకుళం-08, విజయవాడ-10, విజయనగరం-07, కాకినాడ-04, ఏలూరు-03 ... మొత్తం 5550 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేశారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 9.75 కోట్లు ఉంటుంది.




సత్ఫలితాలిస్తున్న ఉచిత డోర్ డెలివరీ...

ఇప్పటి వరకు ప్రొఫెషనల్ కొరియర్ సహకారంతో ఇతర రాష్ట్రాల, ప్రాంతాల, ప్రజలకు ఉచిత డోర్ డెలివరీ ద్వారా అందజేసిన మొబైల్ ఫోన్లు 108 కాగా ఇటీవల 22 ఫోన్లను పోగొట్టుకొని ఇక తమకు దొరకదని నిరాశతో ఉన్న సుదూర ప్రాంతాల ప్రజల ఇళ్ల వద్దకే ఫోన్లు ముట్టజెప్పుతుండటంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. సత్సంకల్పంతో అమలు చేస్తున్న చాట్ బాట్ సేవలు, ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా ఉచితంగా అందిస్తున్న డోర్ డెలివరీ సేవల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంతర్జాతీయ కళాకారుడు బెళగల్లు వీరన్న




బళ్ళారి, ఏప్రిల్ 2, మనం ప్రతినిధి: ప్రముఖ సీనియర్ రంగస్థలం నటుడు, అంతర్జాతీయ తోలుబొమ్మల ప్రదర్శన కళాకారుడు, బెలగల్లు వీరన్న, ఆదివారం ఉదయం సుమారు 8 గంటలకు, చె ళ్ళి కె ర తాలూకా పరిధిలోని తణుకు క్రాస్ వద్ద, జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగుళూరు వెళ్తున్న బెలగల్లు వీరన్న, తోపాటు అతని చిన్న కుమారుడు హనుమంతు కారు నడుపుతుండగా, అకస్మాత్తుగా కారు ముందు చక్రం తిరిగి వాహనం కంట్రోల్ కాక ఢీకొనడంతో, బెలగల్లు వీరన్న కు గాయాలు కావడంతో, పోలీసులు చెలకరే ఆసుపత్రికి తరలించగా, బెలగల్ల వీరన్న తుది శ్వాసను వదిలారు. బళ్లారి సమీపంలోని బెళగల్లు తాండాలో జన్మించిన వీరన్న, తమ కుల వృత్తిలో భాగమైన తోలుబొమ్మల ప్రదర్శనను, దేశ విదేశాలలో ప్రదర్శించిప్రజల మందనలు సంపాదించారు. విశ్వవిఖ్యాత రంగస్థలం నటుడు బళ్ళారి రాఘవ, ధర్మవరం కృష్ణమాచార్యులు, లాంటి పెద్ద కళాకారులతో సైతం బెళగల్ వీరన్న నాటకాలలో ప్రదర్శించడం గమనార్హం. భక్త ప్రహ్లాద నాటకంలో అతి చిన్న వయసులో బెలగల్లు వీరన్న ప్రహ్లాదుడుగా నటించడం ప్రేక్షకుల మన్ననలు పొందడమే కాకుండా, తోలుబొమ్మల కళ ప్రదర్శనల కోసం బృందాలను తయారు చేసి వాటితో స్విజర్లాండ్, ఇలాంటి విదేశాలకు వెళ్లి ప్రదర్శనలు ఇచ్చి అక్కడి ప్రజల మెప్పు పొందారు. మృదుస్వభావి, కన్నడ భాష ప్రేమి, నిగర్వి అయిన బెలగల్లు వీరన్న దరికి చేరని అవార్డులు లేనే లేవు. పలువురి ప్రముఖుల సంతాపం. ఆదివారం ఉదయం సీనియర్ రంగస్థలం నటుడు బెళగల్ వీరన్న రోడ్డు ప్రమాదం మృతి చెందడం పట్ల పలువురు ప్రముఖులు, తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాఘవ కళామందిరం, గౌరవాధ్యక్షుడు కొనుగోలు చెన్నప్ప, ప్రముఖ రంగ స్థల నటుడు, రమేష్ గౌడ పాటిల్, అలాప్ కళా సంఘం అధ్యక్షుడు, బజంత్రీ రమణప్ప, రంగస్థల నటుడు, పాత్రికేయుడు పురుషోత్తమ హంది యాల్, టి నాగభూషణ, లతోపాటు పలువురు బెళగల్ వీరన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# సింహం సింగిల్‌గానే వస్తుంది..

### రాష్ట్రంలో ఎగిరేది బీజేపీ జెండానే

### కేసీఆర్‌కు... మోదీని తిట్టడం తప్ప వేరే పని లేదు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్): ఏ సర్వేలు చూసినా ములుగులో ఎగిరేది బీజేపీ జెండానే అని స్పష్టంగా తెలుస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ములుగు జిల్లా పోలింగ్ బూత్ సమ్మేళన సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. సర్వేలన్ని బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని బండి సంజయ్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీ చేస్తామని, ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని, వచ్చే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసే ఆలోచనలో ఉన్నాయంటూ ఆరోపించారు. చివరికి కేసీఆర్ సర్వే కూడా బీజేపీదే విజయం అని తేల్చిందన్నారు. పాలించమని కేసీఆర్‌కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని ఉన్న పరిశ్రమలే మూతపడే స్థితికి తీసుకొచ్చాడన్నారు. కేసీఆర్ పరిశ్రమలు మూసివేయిస్తుంటే మోడీ రామగుండంలో మూతపడ్డ యూరియా ఫ్యాక్టరీని ఓపెన్ చేయించారన్నారు. కుర్చీ వేసుకుని కూర్చొని పోడు భూముల సమస్య పరిష్కారం చేస్తా అన్నారు. గిరిజన బిడ్డ మొదటి సారి రాష్ట్రపతి అవుతుంటే అడ్డుకునే కుట్ర చేశారంటూ ఆరోపించారు. విదేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు వేల కోట్లు కేసీఆర్ కుటుంబానికి ఎక్కడి నుంచి వచ్చాయో తెలపాలన్నాడు. రెండు సార్లు కేసీఆర్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పుల్లోకి తీసుకువచ్చాడని, మళ్లీ అవకాశం ఇస్తే రాష్ట్రం మరింతం దిగజారుతుందన్నారు. మోదీ దేశాన్ని శక్తి వంతమైన దేశంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నారు. కేసీఆర్ తెలంగాణలో బెంగాల్ తరహా పాలన సాగించేందుకు కుట్ర చేస్తున్నాడని బండి సంజయ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఏ మతానికి, కులానికి కొమ్ము కాయదు. అలాగని హిందూ సమాజానికి అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. మతఛాందస వాదులకు వ్యతిరేకమన్నారు. ఎక్కడ పచ్చ జెండాలు ఎగిరాయో అక్కడ కాషాయ జెండాలు ఎగరేసిన ఘనత బీజేపీది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదన్న సంజయ్.. రుణమాఫీ, నిరుద్యోగ భృతి వెంటనే క్లియర్ చేయాలన్నారు. గిరిజనుల అభివృద్ధ్కి ఎన్నికోట్లు ఖర్చు చేశారో కేసీఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మోదీని తిట్టడం తప్ప వేరే పని లేదు..**

సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులమయం చేసిన కేసీఆర్‌కు... మోదీని తిట్టడం తప్ప వేరే పని లేదని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీపై ముఖ్యమంత్రి ఇంతవరకూ ఎందుకు స్పందించట్లేదని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రం రంగాల్లోఅభివృద్ధి చెం దాలంటే.కచ్చితంగా డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిందేనని స్పష్టం చేశారు.

# టీఎస్పీఎస్సీ కమిటీ తొలగించి.. కొత్త కమిటీ వేయాలి

### టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం



హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్ ): ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మరోసారి స్పందించారు. తాము ప్రశ్నాపత్రాల వ్యాపారాల పోరాట కమిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో అన్ని పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, విద్యార్థి నేతలు కూడా ఉంటారన్నారు. టీఎస్పీఎస్సీ కమిటీని తొలగించి, కొత్తకమిటీ వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆ తర్వాతే భర్తీ చేయాలని కోరారు. ఈ లీకేజీ కారణంగా విద్యార్థులకు ఎంతో నష్టం జరిగిందని.. కాబట్టి ఒక్కొక్కరికి రూ. 1 లక్ష ఇవ్వాలని కోరారు. ఈ వ్యవహారంపై తాము ఒక పెద్ద కార్యక్రమాన్ని నిర్వహిద్దామని, హైదరాబాద్‌లో పెద్ద ధర్నా చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామగ్రామాన వెళ్లి ఈ లీకేజీ గురించి వివరిద్దామన్నారు. తమని అరెస్ట్ చేసినా సరే, విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు భరోసా కల్పిస్తామ న్నారు. ధర్నాకు ముందు పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేద్దామన్నారు. లేకలేక ఒక నోటిఫికేషన్ వేసి, దాని పేపర్లు కూడా అమ్ముకున్నారని ఆరోపించిన ఆయన.. ప్రజలకు ఇదే చెబుదామన్నారు. అంతకుముందు.. టీఎస్పీఎస్సీ విషయంలో ఉద్యోగులే ప్రశ్నాపత్రాలు లీక్ చేసి, వ్యాపారం చేస్తున్నారని కోదండరాం ఆరోపించారు. రాష్ట్రంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం మీద విద్యార్థులకు నమ్మకం పోయిం దని పేర్కొన్నారు. గ్రూప్ 1 ప్రశ్నాపత్రం లీకేజీ కేసును సీబీఐకి అప్పజె ప్పాలని, టీఎస్పీఎస్సీ పనివిధానం మీద సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మన్, సెక్రెటరీని వెంటనే తొలగిం చాలని కోరారు. పరీక్షల కొత్త షెడ్యూలను వెంటనే విడుదల చేయాలన్న ఆయన.. ప్రజలకు విశ్వాసం కల్పించాలంటే,సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని అడిగారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన అస్తవ్యస్తంగా ఉందని, విచ్చలవిడిగా పరీక్ష పత్రాలు లీక్ అవ్వడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. భూ నిర్వాసితుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా పనిచేస్తుందని కూడా ఆరోపణలు చేశారు. గతంలో లిఫ్టులు ఉన్న ప్రాంతంలోనే మరో కొత్త లిఫ్ట్ తేవడం.. ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేయడమేనని అన్నారు.

# జనాకర్షక పథకాల కన్నా... జనహిత పథకాలే మిన్న

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు



హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్): దేశంలో జనాకర్షక పథకాల కన్నా జనహిత పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లో స్వర్ణ భారత్ ట్రస్ట్, యశోద హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ముచ్చింతల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించన వెంకయ్యానాయుడు మాట్లాడుతూ.. పేదలకు దీర్ఘకాలిక మేలు కలగాలంటే తాత్కాలిక, జనాకర్షక పథకాల బదులు శాశ్వత ప్రాతిపదికన జనహితమైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేయాలని అన్నారు. అందుకోసం జనహితమైన విద్య, వైద్యం, నైపుణ్యాల పెంపు పథకాలకు నిధులు కేటాయించి అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలకు సూచించారు.పాశ్చాత్య ధోరణుల ఒరవడిలో కొట్టుకుపోతూ చిన్న పిల్లలు, యువత సహజసిద్ధమైన ఆహారం కానటువంటి జంక్‌ఫుడ్ తింటూ అనారోగ్యాలు కొని తెచ్చుకుంటున్నారని ప్రస్తావించారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు నిత్యం ఉదయం 6 గంటలకు నిద్ర లేచి వ్యాయామం, యోగా, ధ్యానం చేసినట్లైతే ఆరోగ్యవం తులుగా ఉండవచ్చని తెలిపారు. మానవ మేథస్సు, సృజనాత్మక శక్తి ఉండాలంటే యువత సొంతంగా ఆలోచించాలి తప్ప.. ప్రతిదీ గూగుల్‌పై ఆధారపడవద్దని అన్నారు. అతిగా మొబైల్ ఫోన్ల వాడకం కూడా సరికాదని.. నెల్లూరు, విజయవాడ, హైదరాబాద్లో స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా, వైద్యం సేవలతో పాటు గ్రామీణ మహిళలు, యువత సొంత కాళ్లపై నిలబడేందుకు అవసరమైన నైపుణ్యాల పెంపు కోసం వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉపాధికి ఉత్తమ బాటలు వేస్తున్నామని వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. స్వర్ణ భారత్ ట్రస్టు సేవలను ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం కొనియాడారు. అట్టడుగు వర్గాల పేదలను గుర్తించి వారికి సేవ చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కామినేని శ్రీనివాస్, యశోద హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ సురేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు దీర్ఘకాల మేలు కలగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక, జనాకర్షక పథకాల బదులు శాశ్వత ప్రాతిపదికన జనహితమైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేయాలి. శాశ్వత జనహితమైన విద్య, వైద్యం, నైపుణ్యాల పెంపు పథకాలకు నిధులు కేటాయించి అమలు చేయాలి. పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో హైదరాబాద్, నెల్లూరు, విజయవాడలో స్వర్ణ బారత్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నాము' అని వెంకయ్య నాయుడు అన్నారు.

# సత్తుపల్లిలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి


- జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు
- నిరంతరం ప్రజలతో ఉండి ప్రజలకు కోసం పాటుపడే వ్యక్తి పక్షాన నిలబడాలి
- రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి
- రైతుల పక్షపాతం ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం కేసీఆర్ ని రాబోయే ఎన్నికల్లో దీవించాలి
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



సత్తుపల్లి, ఏప్రిల్ 2 (మనం న్యూస్) : ప్రజలకు మంచి చేసే వ్యక్తులను సత్తుపల్లి ప్రజలు వివేకవంతులు మంచి చేసే వ్యక్తిని రాబోయే ఎన్నికల్లో ఎన్నుకుంటారని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు, ఆదివారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో వాసు రెడ్డి నందు ఫంక్షన్ హాల్ నందు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సభలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధు మాట్లాడుతూ, ప్రజలకు మంచి చేసే వారి పక్షాన నిలవాలని సత్తుపల్లి ప్రజలు వివేకవంతులని, ఇప్పటికే సండ్ర వెంకట వీరయ్య హాట్రిక్ విజయాలు అందించిన సత్తుపల్లి ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు, వచ్చే నవంబర్, డిసెంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కి మూడు విజయాలతో పాటు నాలుగో విజయం అందించాలని , సత్తుపల్లి గడ్డ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఖమ్మం జిల్లాలో బీ ఆర్ఎస్ పార్టీ పైన స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పైన ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, ధైర్యం ఉంటే మాపై ఆరోపణలు నిరూపించడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు, జిల్లాలో కొందరు సీతారామ ప్రాజెక్టుపై నీళ్లు రావు అని నిరాధారా ఆరోపణలు చేయటం, మీటింగ్ స్టేజి పైన ఆరోపణ చేయటం స్టేజి దిగిన తర్వాత కాంట్రాక్టులు దక్కించుకోవడం ఫ్యాషన్ గా మారిందన్నారు, అనంతరం రాజ్యసభ సభ్యులు, బండి పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ, రాత్రింబవులు తేడా లేకుండా ప్రజా శ్రేయ కోసం నిరంతరం కష్టపడె మంచి నాయకుడు సండ్ర వెంకట వీరయ్య రానున్న ఎన్నికల్లో సండ్ర వెంకట వీరయ్య తో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆశీర్వదించాలని ఆయన కోరారు, రాజ్యసభ సభ్యులుగా సత్తుపల్లి నియోజకవర్గానికి అనేక నిధులు కేటాయిస్తామని సత్తుపల్లి అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు, గడిచిన 15 సంవత్సరాల నుంచి సండ్ర వెంకట వీరయ్య పై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని మంచి చేసే వ్యక్తి పక్షాన మీరందరూ ఉండి సండ్ర వెంకట వీరయ్య గెలుపుకి కృషి చేయాలని ఆయన కోరారు, ఈ ఆత్మీయ సమ్మేళనాలు తో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొన్నాయి, కొత్త సాంప్రదాయానికి తెర తీసినా ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృతజ్ఞతాభినందనలు తెలిపారు, అనంతరం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు పక్షపాతిగా రైతులకు పెద్దపీట వేసి, రైతుబంధు రైతు బీమా తో పాటుగా నిన్న మొన్న వర్షాలు కు దెబ్బతిన్న పంటలకు రైతు సోదరులకు,పాటు గా కౌలు రైతు సోదరులకు కూడా 10,000 ఆర్థిక సహాయం అందించటం గొప్ప విశేషం, అన్నారు, బిజెపి, ఇతర రాజకీయ పార్టీలు మీ వద్దకు వచ్చినప్పుడు వారి వారి రాష్ట్రాలలో అభివృద్ధిని వివరించమని అడగండి ప్రశ్నించండి అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల పైన మోయలేని భారం మోపిందని పెట్రోల్ గ్యాస్ ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయాయన్న, సత్తుపల్లి ప్రజలు మీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పక్షాన నిలిచి సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు కృషిచేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞత పూర్వకంగా వ్యవహరించాలని ఆయన కోరారు, అనంతరం స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, గత 15 సంవత్సరాల నుంచి సత్తుపల్లి ప్రజలు నా వ్యక్తిత్వాన్ని నా విలువలను గుర్తించినారు కాబట్టే మూడుసార్లు విజయాలు అందించారు అని, గత రెండు ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు రాని వ్యక్తి నాపై ఆరోపణలు చేయటం విడ్డూరంగా ఉందని, కులం ఒకటైతే వేరే కులం పేరు చెప్పి గెలవలేదని, నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తూ అందరిని కలుపుకుపోతున్నానని, ఏ మతానికో ఏ కులానికో పక్షాన నేను ఎప్పుడూ నిలవలేదని ఆయన అన్నారు, పక్క రాష్ట్రంలో కోడిపందాలకు ,పేకాటలకు వెళ్ళేది మీరే, నేను ఏనాడు పేకాటకు కానీ, కోడిపందాలు కానీ, వెళ్లలేదని, వెళ్లినవారు ఎవరైతే ఉన్నారో వారి వీడియోలు నా దగ్గర ఉన్నాయి సమయం సందర్భం వాటిని ప్రజలకు వివరిస్తామన్నారు, ఎలాంటి తప్పు చేయలేదని అసాంఘిక కార్యక్రమాలకు నేను పాల్పడనని మీకు దమ్ముంటే ధైర్యం ఉంటే వచ్చే ఎన్నికల్లో మీ నాయకుడు పక్షాన సత్తుపల్లిలో పోటీ చేసి గెలవాలని ఆయన కోరారు, మీ పైన విశ్వసనీయత లేకపోవటంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మీకు స్థానిక గా స్థానం కల్పించలేదని గుర్తుపెట్టుకోవాలని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా డిసియమ్ యస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జడ్పిటిసి సభ్యులు కూసం పూడి రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క్ రఫీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యాగంటి శ్రీనివాసరావు, జడ్పిటిసిల మండల అధ్యక్షులు తుంబురు కృష్ణారెడ్డి, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి సొసైటీ చైర్మన్ కృష్ణయ్య, గంగారం సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, శ్రీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, పెనుబల్లి ఎంపీపీ అక్కినేని అలేఖ్య , పెనుబల్లి జడ్పిటిసి సభ్యులు చెక్కిలాల మోహన్రావు, కల్లూరు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పాలేపు రామారావు, జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ బాబు, పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కాంగ్రెస్, బీజేపీలది తెలంగాణపై కపట ప్రేమ

- -ప్రతిపక్షాలను నమ్మడం కుక్క తోక పట్టుకుని గోదారి ఈదడమే
- -మేం రైతుల కోసం ఆలోచిస్తున్నాం..
- -మోదీ అదానీ కోసం ఆలోచిస్తున్నాడు
- -త్వరలోనే పరీక్షలు, ఉద్యోగాలు
- -పేపర్ లీక్‌పై మంత్రి హరీష్ రావు స్పందన




హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్): టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ ఘటనపై మంత్రి హరీశ్ రావు స్పందించారు. అలా జరగకూడదని దురదృష్టకమని అన్నారు. పేపర్ లీక్ అయితే ప్రతిపక్షాలు బయటపెట్టాయా.. మా ప్రభుత్వమే గుర్తించిందని అన్నారు. నిందితులపై కేసులు పెట్టి బొక్కలో వేసిందని అన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే పరీక్షలు పెడుతామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని తెలిపారు. ప్రతిపక్షాల వలలో పడి అభ్యర్థులు మీ సమయం వేస్ట్ చేసుకోవద్దని సూచించారు. ప్రతిపక్షాలను నమ్ముకుంటే కుక్క తోక పట్టి గోదావరి ఈదినట్టే అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాయలున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు పడుతాయి.. మట్టి పనికైనా ఇంటి పనికైనా మనోడు ఉండాలే అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కి తెలంగాణపై ప్రేమ ఉంటది.. కాంగ్రెస్, బీజేపీ వాళ్లకి పెదవులపై ప్రేమ.. తెలంగాణపై కపట ప్రేమ అన్నారు. కేసీఆర్ తెలంగాణ పునర్నిర్మాణం కోసం పాటు పడుతున్నాడని అన్నారు.బీజేపోడు సమాధులు తవ్వుతా అంటాడు.. కాంగ్రెసోడు కూలగొడుతా అం టాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని వారి నాలుకకు నరం లేదని అన్నారు. కాళేశ్వరం దండగ అన్నారు.. వాళ్లవి అన్నీ గ్లోబెల్ ప్రచారాలు అని తెలిపారు.. కాళేశ్వరం దండగ కాదు పండుగ అని అన్నారు. కేసీఆర్ అనే అద్భుత దీపం రాదే రాదన్న తెలంగాణను తెచ్చిండని గుర్తు చేశారు. కానే కాదన్న కాళేశ్వరంని పూర్తి చేసి నీళ్లను అరకిలోమీటర్ పైకెత్తి నీళ్లను తెచ్చిండు పంట పండిందని తెలిపారు. ఢిల్లీలో కూర్చొని కాళేశ్వరం దండగ అంటున్నారు.. ఢిల్లీలో ఉన్నోనికి ఏం తెలుసు.. గల్లీలో ఉన్నోనికి కాళేశ్వరం గురించి తెలుసని హర్షం వ్యక్తం చేశారు. కాళేశ్వరానికి పెట్టిన పెట్టుబడి ఎప్పుడో తీరిపోయిందని అన్నారు మంత్రి. మహారాష్ట్ర నుంచి రైతులు మూడు బస్సులలో తెలంగాణ అభివృద్ధిని చూడటానికి వచ్చారని అన్నారు. దేశంలోని రైతులందరూ కేసీఆర్ వైపే చూస్తున్నారు.. మాకు కేసీఆర్ నాయకత్వం కావాలంటున్నారని తెలిపారు. మనం రైతుల కోసం ఆలోచిస్తున్నాం.. మోడీ అదానీ కోసం ఆలోచిస్తుందని ఎద్దేవా చేశారు. వడ్లు కొనమంటే కొనమని బీజేపీ చెప్పింది అదానీకెమో 12 వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తారు గానీ.. 4 వేల కోట్లు పెట్టి వడ్లు కొనడం చేతకాదా? అంటూ ప్రశ్నించారు. రైతు బిడ్డగా

రేతు చేయి కింద పడొద్దని కేసీఆర్ అనుకుం టున్నారని తెలిపారు. 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం సచివాలయం దగ్గర పెడుతున్నామని తెలిపారు. సచివాలయానికి ఓ వైపు అమరుల త్యాగస్థూపం.. మరో వైపు అంబేద్కర్ విగ్రహం అని స్పష్టం చేశారు. నెలకు 1500 కోట్లు ఖర్చు పెట్టి రైతులకు ఉచిత కరెంట్ ఇస్తున్నది సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు. జాతీయ స్థాయి అవార్డులు సాధించిన ఘనత సిద్దిపేట జిల్లాది అన్నారు. కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్లు పాలించిన ఎవరికి ఏం చేయలేదన్నారు. ఈ నెల 16 నుంచి గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ అందజేస్తాం.. రెండు సార్లు ఈ కిట్ ఇస్తామ న్నారు. మెనిఫెస్టోలో లేని పథకాలు కూడా ఇస్తున్నాం.. ఓట్ల కోసం ఇదంతా చేయట్లేదని తెలిపారు. సద్ది తిన్న రేవు తలవాలన్నారు. గతంలో లాగా రైతుల ఆత్మహత్యలు లేవు.. గంజి కేంద్రాలు లేవు అన్ని మాయమై పోయాయని మంత్రి హరీశ్ రావు అన్నారు.

# డిగ్రీ లేని వ్యక్తికి దేశంలోనే పెద్ద ఉద్యోగం

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్): దేశంలో నిరుద్యోగ రేటు 7.8 శాతంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. యువతకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. మోసపూరిత హామీతో దేశ యువతను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా బీజేపీ, ప్రధాని మోదీపై ఆమె విమర్శలు గుప్పించారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారని కవిత ప్రశ్నించారు. నిజమైన డిగ్రీ సర్టిఫికెట్లు ఉన్న వాళ్లకు దేశంలో ఉద్యోగాలు రావని.. కానీ, డిగ్రీ లేని వాళ్లకు మాత్రం దేశంలోనే అత్యున్నత ఉద్యోగం ఉందని మోదీని ఉద్దేశించి ఆమె పరోక్షంగా ట్వీట్ చేశారు. కాగా.. ప్రధాని మోదీ విద్యార్హతలకు సంబంధించి ఎలాంటి డిగ్రీలు చూపించాల్సిన అవసరం లేదని గుజరాత్ హైకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే, దీనిపై ప్రతిపక్షాలు తమదైన శైలిలో విమర్శలు చేస్తున్నాయి. ఈ తీర్పుతో ప్రధాని మోదీ విద్యార్హత విషయంలో అనుమానం మరింత పెరిగిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం అన్నారు. మోదీ విద్యావంతుడైతే పెద్ద నోట్ల రద్దు వంటి నిర్ణయాలు తీసుకుని ఉండకపోయేవారని విమర్శించారు.

# తీగలాగితే డొంక కదిలిందా?! మీకర్థమవుతోందా?

### టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్వీట్



హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసుపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ తీగలాగితే ప్రగతి భవన్ డొంక కదిలిందా.?! అంటూ రాసుకొచ్చారు. విచారణలో 'బావ'. టీఎస్‌పీఎస్సీలో బావమరిది.? మీకర్థమవుతోందా. అని ట్వీట్లో పేర్కొన్నారు. ఈమాటలకు టీఎస్ పీఎస్సీ సభ్యుడు లింగారెడ్డి బయోడేటా జత చేశారు. ప్రస్తుతం రేవంత్ ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అసలు ఆయన చెప్పిన బావబామ్మర్దులు ఎవరన్నదానిపై జోరుగా చర్చ సాగుతోంది.మరోవైపు పేపర్ లీక్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఇందులో భాగంగానే కమిషన్ సభ్యులకు నోటీసులు కూడా ఇచ్చింది. ఈ క్రమంలో టీఎస్పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, కమిషన్ సభ్యుడు లింగారెడ్డిలను సిట్ సుదీర్ఘంగా విచారించి వాంగ్మూలాలు నమోదు చేసింది. ఈ కేసులో అరెస్టయిన రమేష్, లింగారెడ్డి వద్ద పీఏగా పనిచేస్తున్నాడని, వీరిద్దరి మధ్య ఉన్న సంబంధాలపై సిట్ దర్యాప్తు చేస్తోంది. ఇది ఇలా ఉంటే.. ఇక మరోవైపు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి శుక్రవారం ఈడీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. లక్షల రూపాయలు చేతులు మారాయని, హవాలా కోణం కూడా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ లక్షలాది మంది ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందన్నారు. మనుషుల ముసుగులో మృగాళ్లు రాష్ట్రాన్ని పాలిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రిక్రూట్ మెంట్ ప్రక్రియ జాగ్రత్తగా జరగాలని రేవంత్ దుయ్యబట్టారు. ప్రశ్నపత్రాలు వందల కోట్లకు అమ్ముడుపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులపై అక్రమ అరెస్టులు, కేసులు పెడుతున్నారని రేవంత్ ఫైర్ అయ్యారు. అయతే రేవంత్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతుంది. ఆ బావబామ్మర్దులు ఎవరు? అంటూ ఉత్కంఠంగా మారుతుంది.

# 8న రాష్ట్రానికి ప్రధాని మోదీ..

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 8వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ప్రధాని రాకను పురస్కరించుకుని పలు రైల్వే అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే సిద్ధమవుతోంది. తెలుగు రాష్ట్రాల మధ్య సికింద్రాబాద్– తిరుపతి వరకు నడిచే రెండో వందేభారత్ రైలును అదేరోజు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. దీంతో పాటు ఎంఎంటీఎస్ రెండో దశ పనులను, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునఃఅభివృద్ధి పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభి ంచేందుకు రైల్వే శాఖ ఏర్పాట్లు చేస్తోంది.తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న నరేంద్రమోదీ రూ. 11,355 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకుని సికింద్రాబాద్ – తిరుపతి మధ్య సేవలనందించనున్న వందేభారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభిస్తారు. ఇది దేశంలో ప్రవేశపెట్టనున్న 13 వ రైలు. ఈ రైలు కారణంగా సికింద్రాబాద్ – తిరుపతిల మధ్య ప్రయాణ సమయం 12 గం. ల నుండి 08.30గం.ని.లకు తగ్గిపోతుంది. అనంతరం రూ. 715 కోట్లు ఖర్చు చేసి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నందు చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నారు.ఇందులో భాగంగా రాబోయే 40 సంవత్సరాల వరకు ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలను అందించటానికి వీలుగా రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 25,000 మంది ప్రయాణికుల నుండి రద్దీ సమయంలో 3,25,000 మంది ప్రయాణికులకు కూడా సౌకర్యాలను అందించగలిగేలా రైల్వే స్టేషన్ సామర్థ్యాన్ని పెంచనున్నారు. రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం ఉన్న 11,427 చదరపు మీటర్ల బిల్డింగ్ ఏరియాను అంతర్జాతీయ ప్రమాణాలతో 61,912 చదరపు మీటర్లకు పెంచటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. టెర్మినల్ బిల్డింగ్ నుంచి అన్ని ప్లాట్ ఫామ్స్ ను కలిపేలా 108 మీటర్ల ప్రత్యేక డబుల్ లెవెల్ వంతెనను ఈ స్టేషన్ నందు ఏర్పాటు చేయనున్నారు. ఆధునీకీకరణ పనులలో భాగంగా ఈస్ట్, వెస్ట్ మెట్రో స్టేషన్లకు, రాటిఫైల్ బస్ స్టేషన్ కు నేరుగా కనెక్టివిటీని ఏర్పాటు చేయనున్నారు. మల్టీలెవెల్ కార్ పార్కింగ్, వచ్చే/వెళ్ళే ప్రయాణికులకు ప్రత్యేక మార్గాల ఏర్పాటు వంటి అనేక వసతులను అభివృద్ధి పనులలో భాగంగా కల్పించనున్నారు.సికింద్రాబాద్ – మహబూబ్ నగర్ మధ్యన రూ. 1,410 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేసిన 85 కి. మీ. ల పొడవైన డబ్లింగ్ రైల్వే లైన్ ను జాతికి అంకితం చేయనున్నారు. సామాన్య ప్రజల రైలుగా మన్ననలు పొందిన ఎంఎంటీఎస్ ఫేజ్ – ఐఐ లో భాగంగా హైదరాబాద్ నగర శివారు పట్టణాల వరకు నిర్మించిన నూతన రైల్వే లైన్ల మీదుగా నడవనున్న 13 కొత్త ఎంఎంటీఎస్ సర్వీసులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్ – ఐఐ లో భాగంగా బొల్లారం మరియు మేడ్చల్ మధ్యన 14 కి. మీ. లు, ఫలక్ నుమా – ఉందానగర్ మధ్యన 14 కి. మీ. ల పొడవున కొత్త డబ్లింగ్ లైన్లను నిర్మించడం జరిగింది. ఈ అభివృద్ధి పనులు, వాటి ప్రయోజనాలకు సంబంధించి రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ప్రదర్శనను ప్రధాని తిలకించనున్నారు. ఇకపై నగరం శివారు ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే సామాన్య ప్రజలు అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించవచ్చు.అనంతరం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రధానమంత్రి చేరుకోనున్నారు. పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న తరువాత మొదట రూ. 7,864 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 6 జాతీయ రహదారులకు, రూ. 1,366 కోట్లతో బీబీనగర్ ఎయిమ్స్ నందు చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బీబీ నగర ఎయిమ్స్ నందు అకడమిక్ కోర్సులకు అనుగుణంగా బిల్డింగ్ బ్లాక్ ల నిర్మాణం, ఆడిటోరియం, స్టాఫ్ క్వార్టర్లు, హాస్టల్స్, గెస్ట్ హౌస్ లు, హాస్పిటల్ బ్లాక్ ఆధునీకీకరణ వంటి పనులను చేపట్టనున్నారు. ప్రాజెక్టుల భూమిపూజ కార్యక్రమం అనంతరం ప్రధానమంత్రి మోదీ బహిరంగ సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

## అరకులో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్‌కు ఘన సన్మానం..



బంగారుపాలెం, ఏప్రిల్ 2, మనం న్యూస్ : అరకులో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ కు ఆదివారం బంగార ుపాలి మండలం చిత్తూరు జిల్లా పంచాయతీలో సర్పంచ్ తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు మాజీ టిడిపి నాయకులు బంగారుపాలెం మండలం 170 గొల్లపల్లి కోకో ప్రకాష్ నాయుడు అరుకులో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ లో అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ ఘనంగా స్వాగతం పలికి పూలమాల తో వేసి సాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కోకో ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలు సర్పంచ్లకు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పంచాయతీలోని సమస్యలతో పాటు గ్రామాలను సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సర్పంచులకు రావలసిన నిధులు వచ్చే విధముగా చూడాల ని తెలిపారు. ఇక్కడికి వచ్చిన సర్పంచ్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్. పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ. పంచాయతీ రాజు చాంబర్ రాష్ట్ర కార్యదర్శి కుప్పల మురళి. తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌చే మెగా ఉచిత వైద్య శిబిరం..

రామకుప్పం ఏప్రిల్ 2 మనం న్యూస్ : రామకుప్పం స్థానిక శ్రీ వళ్ళిదేవసేన శ్రీ సుబ్రహ్మణ్యస్వామీ ఆలయం వద్ద నేడు సోమవారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం పీ. ఈ. ఎస్ వైద్యులచె ఉచిత మెగావైద్యశిబిరం జరుగుతుందని శనివారం మండల టి. డి . పీ శ్రేణులు తెలిపారు ఎన్. టి. ఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలవరకు ఎన్టీఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యశిబిరం జరుగుందని తెలిపారు ఈ శిబిరంలో బీ పి .షుగరు. గుండె సమస్యలు థైరాయిడ్ కడుపునొప్పి ఊపిరితిత్తుల సమస్య క్యాన్సర్ గడ్డలు శరీరంపై అన్ని రకముల గడ్డలు మూత్రకోస వ్యాధులు కిడ్నీ వ్యాధులు కిడ్నీలో రాళ్లు కాళ్ల నరాలు వాపులు మెదడులో కనితులు .చెవి .ముక్కు. గొంతు. సమస్యలు చిన్నపిల్లలకు అన్ని రకములైన సమస్యలు శ్రీ గర్భకోస వ్యాధులు చర్మవ్యాధులు కంటి సమస్యలు కీళ్ల నొప్పులు నడుమునొప్పి దీర్ఘకాలిక వెన్నునొప్పి విరిగిన ఎముకలకు మొదలగు వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. శిబిరములో శాస్త్ర చికిత్సకు ఎంపిక చేసిన రోగులకు పీ. ఈ. ఎస్ హాస్పిటల్ లో ఉచితంగా ఆపరేషన్లు చేయబడును ఈ శిబిరంలో పాల్గొను రోగులు ఆదారు ఆరోగ్యశ్రీ ఇ.హెచ్.ఎస్. పథకం నందు సేవలు పొందుటకు ఎంపికైన లబ్ధిదారులకు పూర్తిగా శాస్త్రచికిత్సలు చేయబడు తుందన్నారు ఈ కార్యక్రమంలో టి. డి. పీ కుటుంబ సభ్యులు పాల్గొని జయప్ర దం చేయాలన్నారు మాజీ సి. ఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పార్టీ అధ్యక్షడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షడు ఆంజనేయరెడ్డి రాష్ట్రఎస్సీ సెల్అధ్యక్షడు మున స్వామీపీ.వీసీతాపతి నరసింహులు టి.విరవిచంద్ర సుబ్రహ్మణ్యం మంజు నాథ్ ఆదిల్‌బాలుశ్రీనివాసులువెంకటరమణరఘుక్లస్టర్‌యూనిట్‌అధ్యక్షలు పాల్గొన్నారు.

## మిద్దెపై నుంచి పడిన చేనేత కార్మికుడు మృతి



మదనపల్లె, ఏప్రిల్ 2, మనం న్యూస్ క్రైమ్: మిద్దెపై నుంచి పడి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న చేనేత కార్మికుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది.పోలీసుల కథనం మేరకు.. సత్యసాయి జిల్లా తలపల మండలం వేపమానిపేట గ్రామానికి చెందిన జి శ్రీనివాసులు (55) కొంత కాలం క్రితం తన భార్య రాధమ్మతో కలసి మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లెకు వచ్చి కాట్లాటపల్లెరోడ్డులో ఉంటూ చేనేత కార్మికుడుగా పనిచేస్తున్నాడు. ఇతను గతనెల 29వతేదీ ఉదయం సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వెళ్లి మిద్దెపైన పిట్టగోడపై కూర్చొన్నాడు. ఈ క్రమంలో అదుపుతప్పి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతన్ని భార్యతో పాటుస్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు. రుయాలో చికిత్సలు పొందుతున్న ఆయనశుక్రవారం రాత్రి మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఒకటో పట్టణ హెడ్ కానిస్టేబుల్ శివ శనివారం తిరుపతికి వెళ్లిమృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## జేపీ వెల్నెస్ ఫౌండేషన్ సహాయంతో అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ



శాంతిపురం, ఏప్రిల్ 2, మనం న్యూస్: శాంతిపురం మండలం మతం గ్రామంలో జేపీ వెల్నెస్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం తో గ్రామ యువత కోరిక మేరకు అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మురళి, ఎంపిటిసి సభ్యుడు, జేపీ వెల్ నెస్ ఫౌండేషన్ అధినేత జయప్రకాష్, గ్రామస్థులు పాల్గొన్నారు అన్నార్థులు, పేదల ఆకలి తీరుస్తున్న జేపీ వెల్నెస్ ఫౌండేషన్ శాంతిపురం మండల కేంద్రంలో గత 79 రోజులుగా అన్నదానకార్యక్రమం నిర్వహిస్తున్న జేపీవెల్ నెస్ ఫౌండేషన్ సేవలను అందిస్తోంది.శుచి, శుభ్రత, నాణ్యత, తో రాజీ పడకుండా పేదలుకు కడుపు నిండా భోజనం అందిస్తున్న తీరు మండలంలో సర్వత్రా చర్చనీయాంశం అయింది. పేదలు భోజనం చేసే సమయంలో ఎండ వాన, గాలికి గురికాకుండా చల్లని నీడలో భోజనం చేయడానికి ఒక హాలును అద్దెకు తీసుకుని గాలి వెలుతురు కోసం ఫ్యాన్లు, లైట్లు అమర్చి భోజనం అందిస్తున్నారు. అంకిత భావం కలిగిన సిబ్బంది అలుపెరుగని సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.తన జీవితకాలం రాజకీయాలకు అతీతంగా, లాబాపేక్ష లేకుండా సామాజిక సేవలో లీనమౌతానని ఫౌండేషన్ అధినేత జయప్రకాష్ పౌర సమాజానికి తన అభిమతాన్ని తెలిపారు.

# ''విసిగిన'' కాంగ్రెస్ శ్రేణులు..!

**- నాయకుల పట్ల భరోసా కోల్పోతున్న కార్యకర్తలు**

**-పట్టించుకోని నేతల పట్ల విరక్తి.... క్యాడర్‌ను రక్షించుకునే తత్వం కనిపించక గందరగోళం**

**-అభద్రతతో పార్టీకి దూరమవుతున్న శ్రేణులు**

**-అందరు నేతలే... ఆదుకునేందుకు ముందుకురాని నాయకగణం**

**-ఉమ్మడి జిల్లాలో.... హస్తం తీరు తెగిన గాలి పటమేనా**





సూర్యాపేట ఏప్రిల్ 02 మనం ప్రతినిధిః వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఉత్సవ పతనాలను..... చవిచూసింది, చూస్తుంది... దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీగా గుర్తింపును సొంతం చేసుకున్న ఆ పార్టీ రానురాను... కాలక్రమంలో ఊహించని ఆటు పోట్లు... ఎదుర్కోంటుంది..... మారుతున్న కాలానికి.... అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవ డంలో విఫలమవుతుందనే అపవాదులను ఏదుర్కోంటుంది.... కొత్త తరాలను ఆకట్టుకునేలా దిశగా ఆ పార్టీ నాయకత్వం అడుగులు వేయడంలేదనే విమర్శలు లేకపోలేదు..... నేటి యువత హృదయాలను దోచుకునే రితీలో కూడా ప్రయత్నాలు చేయకపోవడం గమనార్హం....... కాంగ్రెస్ పార్టీకి తిరిగి పునరుజ్జీవనం కలిగించేందుకు హస్తం పార్టీ జాతీయ నాయకత్వం.... దక్కా..... ముక్కిలు తింటుందేకాని క్యాడర్‌లో సవరోత్స వాన్ని నింపే దిశగా పావులు కలపడంలో విఫలం అవుతుంది.... అనేది బహిరంగ రహస్యం... సముద్రమంత సైన్యమున్న పార్టీ మాదంటు గొప్పలు చెప్పుకునే నాయకగణం మాత్రం రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని ఆదుకునే దిశగా ముందుకు తీసుకెళ్లలేక పోతుంది..... రాష్ట్ర నాయకత్వాన్ని ముళ్ల కర్రతో పోడుస్తు.... ముందుకు తీసుకెళ్లలేక ఆపసోపాలు పడుతుంది...ప్రజలే మా బలం..... బలగం అనే చెప్పుకునే సినీయర్ నేతలు సైతం నేడు పార్టీలో ఆయరాం.... గయరాంలా తమ మనుగడను సాగించుకునే పరిస్థితి ఏర్పడింది... ఈ విషయాన్ని పక్కన పెడితే......... తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా గుర్తింపు ఉన్న కాంగ్రెస్ పార్టీలో సరైన నాయకత్వం లేక ఉన్న నేతల మద్య సఖ్యత లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారి ఆ పార్టీ శ్రేణులను కలవర పెడుతుంది...... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీరు తెన్నులు ఇలా ఉంటే..... ఇక ఉమ్మడి జిల్లా నల్లగొండ విషయానికి వస్తే ఆడిందేఆట, పాడింతే పాట అన్నచందంగా ఆ పార్టీ నాయకులు విస్మరిస్తు కార్యకర్తలను పట్టించుకోనితీరు, పార్టీ మనుగడను ప్రమాదకర పరిస్థితిలోకి నెట్టివేసే పరిస్థితి ఏర్పడింది.... ఉమ్మడి జిల్లాలో రానురాను పార్టీ పరిస్థితి దయనీయంగా తయారు అయింది.... పార్టీ సీనియర్ నేతలం సూదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహిస్తున్నమంటు గొప్పలు చెప్పుకునే నాయకులు గ్రామ కమిటీలు ఇప్పటికి వేయకపోవడం, కొన్ని వేసిన కొత్తవారికి అవకాశం ఇవ్వకపోవడం..... ఓడిన అభ్యర్థులను కనీసం పట్టించుకోవడంలేదనే అపవాదు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినిపిస్తుంది..... ఇంకా కొంతమంది కిందిస్థాయి క్యాడర్ ఆస్తులు అమ్ముకుని ఆర్థికంగా చితికి పోవడం ప్రతి నియోజకవర్గంలో ఎటు చూసిన కనబడుతుంది.... అదే కాకుండా బడా నేతలమని చెప్పుకునే నాయకులు కనీసం ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాలలో పార్టీ సెకండ్ క్యాడర్‌ను ఎదగనీయకపోవడం.... నేడు ఆ పార్టీకి నియోజకవర్గాలలో గొడ్డలి పెట్టుగా మారిందనటంలో సందేహంలేదు.... అడపదడపా నియోజకవర్గంలో పర్యటిస్తు వెళ్లడమే తప్ప క్యాడర్‌ను పట్టించుకోవడంలేదని ఆపవాదు కొంతమంది నేతల తీరుపై బహిరంగంగానే అస హనం వెళ్లగక్కుతున్నారు..... ఇక హుజుర్‌నగర్ బైఎలెక్షన్ నాటినుండి మొదలుకొని మొన్న జరిగిన మునుగోడు బైపోల్ వరకు.... ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో కొందరు నేతలు కోవర్టు రాజకీయం చేస్తున్నారని ఆ పార్టీ నేతలే బహిరంగ సభలో విమర్శించడం చూసాము.... మరికొన్ని సెగ్మెంట్‌లో అధికార బిఆర్ఎస్ పార్టీకి తొత్తుల్లాగా వ్యవహరిస్తున్నారనేఆపవాదుకూడా లేకపోలేదు.... నేతల తీరే ఇలా ఉంటే.... కిందిస్థాయి కార్యకర్తలు క్యాడర్ ఏం చేయాలో తెలియని పరిస్థితిలో అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. మరికొందరు చేసేదేమిలేక ఇతర పార్టీలకు వలసలు మొదలు పెట్టారు. ఈ మద్య కాలంలో గ్రామ,మండల, పట్టణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఉదయం గలటా, సాయంత్రం గ్లాసుఆట అనే చందంగా అధికార పార్టీకి అనుకులంగా వ్యవహ రిస్తున్నారనే విషయం ఆ పార్టీ నేతల నుండే బహిర్గతం అవుతుంది..... ఇక కాంగ్రెస్ పార్టీ నండి గెలుపొందిన సర్పంచ్‌లు ఎంపిటిసిలు ఆసెగ్మెంట్ నాయకుని తీరు చూసి అసహ్యించు కునే పరిస్థితి దాపరించింది... ఇటీవల..... కోదాడ శాసన సభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ స్వగ్రామమైన నడిగుడెం మండలం కర్విరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచ్ పదవి నిర్వాహణ విషయంలో అటుపోట్లను ఎదుర్కోంటు అనేక ఇబ్బందులు పడ్డా ఏ కాంగ్రెస్ నాయకుడు అటువైపుకు చూడకపోవడం గమనార్హం. అధికార పార్టీ ఒత్తిడితో సస్పెండ్ అయిన తనకు న్యాయం జరిగేందుకు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది.... కనీసం సర్పంచ్‌కు న్యాయం జరిగేలా ఏ నాయకుడు స్పందించకపోవడం విశేషం.... న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంతో ఆ సర్పంచ్ ఊపిరిపిల్చుకున్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఆ గ్రామ ప్రథమపౌరురాలి సమస్యపై కనికరం చూపక పోవడం స్థానికంగా చర్చనీయంశం అయింది..... ఇక కొన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు తార స్థాయికి చేరుకుంది.... రాష్ట్ర నాయకత్వం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన.... రెండు చీలీ ఎవరి కార్యక్రమాలను వారే నిర్వహించుకోవడం చూస్తే నా నవ్వి పోదురుగదా నాకేమి సిగ్గు అన్నచందంగా నాయకుల తీరు ఉందని సొంతపార్టీ నేతలే విమర్శిస్తున్నారు... ఇదే పరిస్థితి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆ పార్టీ నాయకత్వం ఊహించని పరిణామాలను ఎదుర్కోనే పరిస్థితులు కనుచూపుమేరలో కనిపిస్తున్నాయి....

# దేశానికి దిక్సూచిగా తెలంగాణ: ప్రభుత్వ విప్ రేగా

**- కరకగూడెం మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి...**

**- రూ.5 కోట్ల 80 లక్షల పనులకు శంకుస్థాపన.**

**- ప్రజలకు కష్టం రాకుండా చూడడమే నాయకునిగా నా లక్ష్యం**

**- గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుంది.**

**- ప్రజా నాయకుడికి ఘన స్వాగతం పలికిన మండల ప్రజలు..**



కరకగూడెం, ఏప్రిల్ 2 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరై వివిధ రకాల పనులకు శంకుస్థాపన చేశారు. ఆదివారం మండల పరిధిలో విస్తృతంగా పర్యటించి చిరు మళ్ళ మీదగా ఐలాపురం వరకు వరదలతో దెబ్బతిన్న రోడ్డు పనుల కోసం 60 లక్షల రూపాయలు నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, సమత్ భట్టుపల్లి గ్రామంలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణం కోసం సుమారు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట ్టనున్న నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, రేగళ్ల గ్రామం మీదగా పడిగాపురం వెళ్లే రహదారి పై హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం సుమారు 3 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, రేగళ్ల గ్రామపంచాయతీ పరిధిలో మద్దెలగూడెం, పడిగాపురం, మాదన్న గూడెం , గ్రామాలలో నూతనంగా 24 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించుకున్న 3 అంగన్వాడి కేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.సీఎం కేసీఆర్, ఆశీస్సులతోనే పినపాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నదని అన్నారు, నియోజకవర్గంలోని పలు సమస్యలను సీఎం కేసీఆర్, దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించి అభివృద్ధి కోసం నిధులు విడుదల చేశారని అట్టి నిధులతో, పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నట్లు తెలిపారు, ఈ మధ్యకాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం 300 కోట్ల రూపాయలను సీఎం కేసీఆర్ ,మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు, పల్లెల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు, బీ ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి చెం దుతున్నదని తెలిపారు, సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు, సీఎం కేసీఆర్ కృషితోనే దేశంలో రాష్ట్రం సుస్థిర అభివృద్ధి సాధి ంచిందని అన్నారు, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయం విద్య వైద్యం ఉపాధి రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని వర్గాల మన్ననలు ఆదుకుంటూ అభివృద్ధి ప్రదాతగా నిలిచారని అన్నారు, ఉమ్మడి రాష్ట్ర పాలనలో కన్నీరు మిగిల్చిన పాలకులు వ్యవసాయాన్ని స్వరాష్ట్రంలో కన్నుల పండగల మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అని అన్నారు , తెలంగాణలో రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్, దళిత బంధు పథకంతో దళితుల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతుందని, అన్నారు.సంక్షేమ పథకాల అమలుతో రైతుల జీవితాలలో వెలుగులు నిండివ్యవసాయంవృద్ధి చెందుతున్నదని అన్నారు, సీఎం కేసీఆర్ చేపట్టిన అద్భుతమైన సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరిగి దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు, సీఎం కేసీఆర్ తన ఆర్థిక విధానాలతో ప్రతి గ్రామపంచాయతీలకు పునర్జీవన కల్పించారని అన్నారు, రైతుబంధు పథకం ద్వారా వ్యవసాయాన్ని పండగల చేశాడని కొనియాడారు, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించిన ఘనత సీఎం కేసీఆర్ దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఎంపీపీ రేగా కాళిక, మార్కెటింగ్ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, సర్పంచ్ ఊకె రామనాథం, ఎంపీటీసీ ఎలిపెద్ది శైలజ, మునీంద్ర, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ, సంజీవరెడ్డి, అన్ని పంచాయతీల సర్పంచులు, కరకగూడెం మండలం బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ యువజన విభాగం నాయకులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటూరి యువసేన జాతీయ స్థాయి పోటీలు

**- తెలంగాణలో రైతు రాజ్యం కొనసాగుతున్నది**

**- ఎంపీలు,ఎమ్మెల్సీ ,ఏంఎల్ ఏ**

**-జన సంద్రం మధ్య విజేతలకు బహుమతులు**





కూసుమంచి, ఏప్రిల్ 2 (మనం న్యూస్) : ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచేరువు లో శ్రీరామ నవమి సందర్భంగా పాలేరు ఏం ఎల్ ఏ నేతృత్వం లో, ఇంటూరి యువసేన అధ్వర్యంలో. డిసిసి బి డైరెక్టర్ ఇంటురీ శేకర్, జడ్పీటిసి బేబీ పర్యవేక్షణలో మార్చి 30 న ప్రారంభం అయిన జాతీయ స్థాయి ఏ ద్దులు, మహిళా కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి.అదే రోజు రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి ఎంపి లు నామ నాగేశ్వర రావు,వద్దిరాజు రవిచంద్ర, ఏం ఎల్ ఏ కందాల తో పాటు ఏం ఎల్ సి తాతా మధుసూధన్,డిసిసి బి ఛైర్మెన్ కురాకుల నాగ భూషణం తదితరులు హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జీళ్లచెరువు జనసంద్రంగా మారింది. వేలదిగా తరలి వచ్చారు. కార్యక్రమం లో ఇంటురి బేబీ శేఖర్ తో పాటు ,ఖమ్మం రూరల్ జెడ్ పి టిసి ప్రసాద్, ఎంపీపీ ఉమా, బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు. ఎడ్ల పందేలు,కబడ్డీ పోటీలకు ఎంపీ లు ,నామ నాగేశ్వర రావు, రవిచంద్ర ఎమ్మెల్సీ మధుతో కలిసి హాజర య్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్య మంత్రి కే.చంద్రశేఖర రావు నాయకత్వంలో రైతు రాజ్యం కొనసాగుతున్నదని, దండుగ అనుకున్న వ్యవసాయాన్ని ఆయన పండుగ అని ఆచరణలో నిరూపించిన మహానేత అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. రైతులు,వ్యవసాయ రంగం కోసం ఈ తొమ్మిదేళ్ల పాలనలో నాలుగున్నర లక్షల కోట్లు ఖర్చు చేశారని వివరించారు. ఉచిత విద్యుత్,ఉచిత సాగునీరు,పంట పెట్టుబడిగా ఎకరాకు ఏటా 10వేల చొప్పున ఉచితంగా అందించడం,రైతుబీమాను అమలు చేయడం ఒక్క తెలంగాణలో తప్ప దేశంలో మరెక్కడా కూడా లేదన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెర్వు సీతారామ చంద్రస్వామి ఆలయం చెంత శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఎడ్ల పందేలు,బాలికల కబడ్డీలకు అతిథి లగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,అందుకే దేశంలోని రైతులు,అన్ని వర్గాల ప్రజలు మహానేత కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు.ఎడ్ల పందేలు, కబడ్డీ పోటీలలో విజేతలైన వారికి ఎంపీ లు నామ ,వద్దిరాజు , ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డితో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోసి మంచి మండల ఎంపీపీ భానొత్ శ్రీనివాస్ నాయక్. సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు. చైర్మన్ బాలకృష్ణ రెడ్డి. బి ఆర్ఎస్ జిల్లా నాయకులు మళ్లీడి వెంకన్న బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ఆశిప్ పాషా. గ్రామ సర్పంచ్ కొండా సత్యం ఎంపీటీసీ శ్రీను. ఎమ్మెల్యే పి ఏ శ్రీనివాసరెడ్డి, మోరే ప్రశాంత్. కూసుమంచి గ్రామ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు. బుచ్చిబాబు. రాము. ఉమేష్. శివాలయం చైర్మన్ కొక్కిరేణి వీరస్వామి. సోషల్ మీడియా అధ్యక్షుడు వడిత్య బాలకృష్ణ. పాలేరు నియోజకవర్గ పార్టీ నాయకులు. ప్రజాప్రతినిధులు. అధికారులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్..

**- కలెక్టర్ శశాంక**



మహబూబాబాద్, ఏప్రిల్ 2 (మనం ప్రతినిధి): సమాజంలో జరిగే అక్రమాలను ఎదుర్కొని నిరుపేదల బాసటగా నిలిచిన మహనీయుడు గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప వ్యక్తి అని జిల్లా కలెక్టర్ శశాంక కొనియాడారు.ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ పాపన్న చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... గౌడ కులంలో జన్మించి శివ భక్తుడిగా పేరుగాంచి కులాల కతీతంగా సమాజ హితం కోరే సర్దార్ సర్వాయి పాపన్న అందరి వాడుగా గుర్తింపబడ్డారని, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచి అన్యాయాలను అక్రమాలను ఎదుర్కొంటూ గొప్ప పోరాటయోధుడుగా పేరొందారన్నారు.జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ లో జన్మించిన సర్వాయి పాపన్న గౌడ్ కుల వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న తరుణంలో తురుష్క ఆగడాలను సహించలేక గెరిల్లా సైన్యాన్ని సమకూర్చుకొని తురుష్కుల పై 1687 నుండి 1724 వరకు తిరుగుబాటు చేసి దాడులను అరికట్టారన్నారు. సమాజ హితం కోరే పాపన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవలకు అంకితం కావాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు బిసి సంక్షేమ అధికారి నరసింహస్వామి సహాయ బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ జిల్లా సంక్షేమ హాస్టల్ సంఘం జిల్లా సెక్రటరీ అర్జున్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండగాని వేణు కల్లుగీ కార్మిక సంఘం అధ్యక్షులు యమగాని వెంకన్న సభ్యులు గౌని వెంకన్న గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయిపాపన్న ఆశయసాధకుడు కేసీఆర్

**మంత్రి గంగుల కమలాకర్**




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 2 (మనం న్యూస్): మూడు వందల సంవత్సరాల కంటే ముందే బహుజన రాజ్యం కోసం గోల్కొండ కోటను అధిరోహించి సింహాసనాన్ని వశపరుచుకున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధకులు సిఎం కెసిఆర్ అని రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ లో సర్వాయి పాపన్న 313 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన మంత్రి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఒక గౌడ కులానికే కాకుండా బిసి సామాజిక వర్గంలోని అన్ని కులాలకు సహకరించిన ధీరుడని, పెత్తందారులను ఎదిరించి పేదప్రజలకు అండగా నిలిచి ఆదుకున్నారని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆయన పౌరుషాన్ని ప్రతఒక్కరు ఆదర్శంగా తీసుకుని రాజ్యాధికా రమే లక్ష్యంగా ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న ఆశయాలను, ఆయన సిద్ధాంతాలకు అత్యంత విలువనిస్తూ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు, జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ , సర్దార్ సర్వాయి పాపన్నగౌడసంఘం నాయకులు కలర్ సత్తన్న, సింగం సత్తయ్యగౌడ్, కట్ల సత్తయ్యగౌడ్, గౌడ శంఖారావం పత్రిక ఎడిటర్ శ్రీనివాస్ గౌడ్, తరుణ్ గౌడ్, కార్పొరేటర్‌లు కోటగిరి భూమగౌడ్, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్, ఐలందర్ యాదవ్, ముత్యం శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

**- ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి**



కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 (మనం న్యూస్: సబ్బండ వర్గాలకు ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచి, నాటి నిజాం నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరును స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పిలుపునిచ్చారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మీ, జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే, అడిషనల్ కలెక్టర్ చహాత్ బాజ్ పేయిలతో కలిసి ఆయన సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోని వెనుకబడిన వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పాపన్న పోరాటం సాగించిన తీరు ఆదర్శణీయమన్నారు. బహుజన రాజ్యం కోసం ఆయన మూడు వందల ఏళ్ల క్రితమే పోరాటం సాగించి, గోల్కొండ సింహాసనాన్ని అధిరోహించిన ధీరోధాత్తుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశం, ఎంపిపి అరిగెల మల్లికార్జున్, జడ్పీటిసి సభ్యులు అరిగెల నాగేశ్వర్ రావు, జిల్లా రైతు బంధు అధ్యక్షులు జగ్గ గౌడ్, మాజీ ఎంపిపి బాలేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లాలోని గౌడ సంఘం నాయకులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్‌రైజర్స్‌పై రాజస్థాన్ ఘన విజయం

## 72 పరుగుల తేడాతో విజయం

## దుమ్ములేపిన రాజస్థాన్ బౌలర్లు

హైదరాబాద్: ఐపీఎల్-16 సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమితో ఆరంభించింది. ఉప్పల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్‌పై రాజస్థాన్ 72 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు సాధించింది. కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 131 పరుగులే చేసింది. సమద్ (32) టాప్ స్కోరర్. మయాంక్ అగర్వాల్ (27) పరుగులు చేశాడు. రాజస్థాన్



బౌలర్లలో చాహల్ 4, ట్రెంట్ బౌల్ట్ 2, అశ్విన్, జేసన్ హోల్డర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు తొలి ఓవర్‌లోనే గట్టి షాక్ తగిలింది. అభిషేక్ శర్మ (0), రాహుల్ త్రిపాఠి (0)లను ట్రెంట్ బౌల్ట్ పెవిలియన్‌కు పంపాడు. మయాంక్ అగర్వాల్, హ్యారీ బ్రూక్ మరో వికెట్ పడకుండా నిలకడగా ఆడారు. చాహల్ వేసిన ఏడో ఓవర్లో చివరి బంతికి బ్రూక్ (13) క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. కొద్దిసేపటికే హోల్డర్ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ (1) హెట్మెయిర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అశ్విన్ వేసిన తర్వాతి ఓవర్‌లోనే గ్లెన్ ఫిలిప్స్ (8) ఆసిఫ్‌కు చిక్కాడు. చాహల్ వేసిన 11 ఓవర్‌ల మయాంక్ అగర్వాల్ బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాటపట్టాడు. దీంతో హైదరాబాద్ 52/6 పీకల్లోతు కష్టాల్లో పడింది. చాహల్ వేసిన 14వ ఓవర్‌లో చివరి బంతికి అదిల్ రషీద్ (18) స్టంపౌటయ్యాడు. ఆఖరిలో సమద్ (32), ఉమ్రాన్ మాలిక్ (19) ధాటిగా ఆడినా ఫలితం లేకపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ బ్యాటర్లలో జోస్ బట్లర్ (54; 22 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు) విధ్వంసానికి తోడు యశస్వీ జైస్వాల్ (54; 37 బంతుల్లో 9 ఫోర్లు), శాంసన్ (55; 32 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులు) కూడా అర్ధ శతకాలతో మెరిశారు. హైదరాబాద్ బౌలర్లలో ఫజల్ హక్ ఫారూఖి, నటరాజన్ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. ఉమ్రాన్ మాలిక్ ఒక వికెట్ తీశాడు.

# క్రికెట్ దిగ్గజం సలీమ్ దురానీ కన్నుమూత



న్యూఢిల్లీ: టీమ్ఇండియా క్రికెట్ దిగ్గజం సలీమ్ దురానీ కన్ను మూశారు. అనారోగ్య కారణాలతో తుది శ్వాస విడిచినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో తన సోదరుడు జహంగీర్ దురానీతో సలీమ్ ఉంటు న్నారు. తొడ ఎముక విరగడంతో ఈ ఏడాది జనవరిలో శస్త్రచికిత్స జరిగింది. అయితే ఇటీవల క్యాన్సర్ బారిన పడటంతో పరిస్థితి విషమంగా మారింది. ఇవాళ కన్నుమూశారు.కాబూల్‌లో 1934లో జన్మించిన సలీమ్ 1960 నుంచి 1973 వరకు భారత్ తరపున టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 29 టెస్టులు ఆడి.. 50 ఇన్నింగ్స్‌లలో ఒక సెంచరీ, ఏడు హాఫ్ సెంచరీలతో 1,202 పరుగులు సాధించాడు. 1961-62 సీజన్‌లో ఇంగ్లాండ్‌ను ఐదు టెస్టుల సిరీస్‌లో 2-0 తేడాతో భారత్ ఓడించడంలో సలీమ్ దురానీ కీలక పాత్ర పోషించాడు. తన ఆటతోనే కాకుండా డ్రెస్సింగ్ స్టైల్, ఆడంబరమైన జీవనశైలితో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అఫ్గాన్‌లో జన్మించి భారత్‌లో టెస్టు క్రికెట్ ఆడిన ఏకైక ఆటగాడు సలీమ్ దురానీ. ఆయన మృతిపై టీమ్ఇండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి సంతాపం తెలియజేశాడు. ''భారత క్రికెట్ చరిత్రలో అత్యంత కలర్‌ఫుల్ ఆటగాడు సలీమ్ దురానీ. అతడి ఆత్మకు శాంతి కలగాలి. ఓం శాంతి'' అని ట్వీట్ చేశాడు. అలాగే ప్రధాని మోదీ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన జయదేవ్ ఉనాద్కత్

## తొలి భారత క్రికెటర్‌గా రికార్డు



న్యూఢిల్లీ: ఐపీఎల్ చరిత్రలో భారత పేసర్ జయదేవ్ ఉనాద్కత్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్లో అత్యధిక జట్ల తరపున ఆడిన ఆటగాడిగా జయదేవ్ నిలిచాడు. ఇప్పటివరకూ ఇతడు ఐపీఎల్లో మొత్తం 7 జట్ల తరపున ఆడాడు. తొలుత 2010లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఇతడు ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అనంతరం 2013లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకి ప్రాతినిధ్యం వహించాడు. ఆ జట్టు తరపున ఆ ఒక్క సీజన్ మాత్రమే ఆడిన అతడు.. 2014లో ఢిల్లీ డేర్ డెవిల్స్ తరపున రంగంలోకి దిగాడు. 2016 సీజన్ వరకూ ఆ జట్టుకి ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత 2017లో పుణే సూపర్ జెయింట్స్, 2018లో రాజస్థాన్ రాయల్స్‌కు పప్రాతినిధ్యం వహించాడు. రాజస్థాన్ జట్టుకి కీలక బౌలర్‌గా అవతరించడంతో.. నాలుగు సీజన్ల పాటు రాజస్థాన్ యాజమాన్యం అతడ్ని రిటెయిన్ చేసింది. అంటే.. నాలుగు సీజన్ల పాటు రాజస్థాన్ తరపున అతగడు ఆడాడు. అయితే.. ఐపీఎల్-2022కు ముందు రాజస్థాన్ అతడ్ని రిలీజ్ చేసింది. అప్పుడు నిర్వహించిన మెగా వేలంలో.. ముంబై ఇండియన్స్ జట్టు అతడ్ని కొనుగోలు చేసింది. అయితే.. అతడు పెద్దగా ఇంపాక్ట్ చూపకపోవడంతో, ముంబై కూడా అతడిని ఐపీఎల్-2023 సీజన్‌కు ముందు విడిచిపెట్టింది. ఐపీఎల్-2023 మినీ వేలంలో లక్నో జట్టు అతడ్ని సొంతం చేసుకుంది. ఇలా అతడు ఏడు జట్ల తరపున ఆడిన భారత ఆటగాడిగా రికార్డ్ నెలకొల్పాడు. అయితే.. ఈ జాబితాలో అగ్రస్థానంలో మాత్రం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ ఉన్నాడు. ఇప్పటివరకూ ఫించ్ ఐపీఎల్‌లో మొత్తం 8 జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.

# పగ తీర్చుకున్న శ్రీలంక..

## షాక్‌లో న్యూజిలాండ్ టీమ్



ఆక్లాండ్: ఆక్లాండ్ వేదికగా శ్రీలంక, న్యూజిలాండ్ మధ్య తొలి టీ20 థ్రిల్లర్ సినిమాను తలపించింది. సూపర్ ఓవర్‌కు దారి తీసిన ఈ మ్యాచ్‌లో అంతిమంగా విజయం శ్రీలంకనే వరించింది. 197 విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో సరిగ్గా 196 పరుగులు మాత్రమే చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. సూపర్ ఓవర్‌ను వేసే బాధ్యత లంక కెప్టెన్ స్పిన్నర్ తీక్షణకు అప్పజెప్పాడు. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ రెండు వికెట్ల నష్టానికి కేవలం 8 పరుగులు మాత్రమే చేసింది. ఇక 9 పరుగుల లక్ష్యంతో దిగిన శ్రీలంక.. మూడు బంతుల్లోనే ఛేదించింది. లంక బ్యాటర్ అసలంక సిక్స్, ఫోర్‌తో మ్యాచ్ ఫినిష్ చేశాడు. దీంతో మూడు టీ20ల సిరీస్‌లో శ్రీలంక 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

**అసలంక, పెరీరా సూపర్ ఇన్నింగ్స్**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. లంక బ్యాటర్లలో కుశాల్ పెరీరా(45 బంతుల్లో 53), అసలంక(41 బంతుల్లో 67) అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం 197 పరుగుల లక్ష్య ఛేధనలో కివీస్ కూడా ధీటుగా బదులిచ్చింది. డారిల్ మిచెల్(66), ఆఖరిలో సోధి(4 బంతుల్లో 10 పరుగులు) కీలక ఇన్నింగ్స్ ఆడటంతో న్యూజిలాండ్ మ్యాచ్‌ను టైగా ముగించింది.అయితే సూపర్ ఓవర్‌లో మాత్రం విజయం లంకవైపే నిలిచింది. ఇక ఈ ఏడాది కివీస్ పర్యటనకు వెళ్లిన శ్రీలంకకు ఇదే తొలి విజయం. ఈ విజయంతో వన్డే సిరీస్ ఓటమికి లంక బదులు తీర్చుకున్నట్లైంది. ఇక ఇరు జట్ల మధ్య రెండో టీ20 డునెడిన్ వేదికగా ఏప్రిల్ 5న జరగనుంది.

# సురేశ్ రైనా అత్తామామల హత్యకేసు నిందితుడి ఎన్‌కౌంటర్



ముజఫర్‌నగర్: మాజీ క్రికెటర్ సురేశ్ రైనా కుటుంబీకుల హత్య కేసులో నిందితు డిని పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్.. ముజఫర్‌నగర్‌లోని షాపుర్‌లో శనివారం జరిగింది. 2020 ఆగస్టు 19న పఠాన్‌కోట్ లోని క్రికెటర్ సురేశ్ రైనా అత్త, మామ ఇంట్లో రషీద్ చోరీకి పాల్పడ్డాడు. నిందితులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన సురేశ్ రైనా మామ అశోక్ కుమార్, అత్త ఆశా, బావమరిది కౌశల్ కుమార్‌లను రషీద్ తీవ్రంగా గాయపరిచాడు. అశోక్ అక్కడికక్కడే మృతి చెందగా.. ఆశా, కౌశల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ కేసులో ఇద్దరు నిందితులను గతేడాది సెప్టెంబరులో పోలీసులు పట్టుకున్నారు. వారిని విచారించగా రషీద్ పేరు బయటకొచ్చింది. అప్పటికే రషీద్ పరారీలో ఉన్నాడు. 'శనివారం కొందరు నేరస్థులు షాపుర్‌కు వచ్చినట్లు ఇన్‌ఫార్మర్ నుంచి మాకు సమాచారం అందింది. దీంతో పోలీసులు, ఎస్వోజీ బృందం అప్రమత్తమైంది. సోరం-గోయ్‌లా రహదారిపై దుండగులు పోలీసులపై కాల్పులు జరిపారు. పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపగా నిందితుడు రషీద్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే షాపుర్‌లోని సీహెచ్‌సీకి తరలించాం. అప్పటికే నిందితుడు మరణించి నట్లు వైద్యులు ధ్రువీకరించారు'' అని పోలీసులు తెలిపారు.

# మన ఐపీఎల్‌కే ఆ క్రేజ్..


## అప్పుడు వాళ్లను వీర బాదుడు బాదుతాను అన్నాను.. కానీ : సెహ్వాగ్



న్యూఢిల్లీ:ప్రపంచంలో ఎక్కడా లేని క్రేజ్ మన ఐపీఎల్‌కే ఉంది. ప్రపంచవ్యాప్తంగా టాప్ ప్లేయర్లు ఇందులో ఆడేందుకు ఉత్సాహం చూపిస్తుంటారు. ప్రతీ సీజన్‌కు ఎంతో ఆదరణను పెంచుకుంటూ వస్తోన్న ఈ టోర్నీ.. టీమ్ఇండియాలోనే కాకుండా ప్రపంచ క్రికెట్‌లోనూ ఎన్నో మార్పులు తీసుకువచ్చింది. అయితే.. ఈ టోర్నీ ప్రారంభమైనప్పుడు ఇంత ఆదరణ వస్తుందని ఎవరూ ఊహించలేదు. తొలి ఐపీఎల్ ఆడిన సమయంలో తన అనుభవాలను మాజీ డ్యాషింగ్ ఓపెనర్ సెహ్వాగ్ తాజాగా ఓ క్రీడా ఛానల్తో పంచుకున్నాడు. ''ఐపీఎల్‌కు ముందు మేమంతా టీమ్ఇండియా కోసం ఆడేవాళ్లం. అయితే ఈ టోర్నీ ప్రారంభమయ్యాక.. ఆటగాళ్లు విడిపోయి ఆయా జట్లకు ఆడేవారు. నా జట్టులో కొంత మంది ఆడితే.. మరికొంతమంది వేరే జట్లకు ఆడేవారు. ముఖ్యంగా చెప్పాలంటే.. జహీర్ ఖాన్, ఆశిష్ నెహ్రా, హర్భజన్ నాకు క్లోజ్ ఫ్రెండ్స్. 'నెట్స్‌లో ఎంతో ప్రాక్టీస్ చేశావు కదా.. ఐపీఎల్లో మ్యాచ్‌కు రా.. నిన్ను వీర బాదుడు బాదుతా' అని నేను వారితో సరదాగా అనే వాడిని'' అని సెహ్వాగ్ చెప్పాడు.అయితే ఐపీఎల్‌లో అలాంటిదేమి జరగలేదని సెహ్వాగ్ వివరించాడు. 'జహీర్ ఖాన్ నన్ను ఔట్ చేశాడు. నెహ్రా, హర్భజన్ కూడా నా వికెట్ తీశారు. అయితే.. నేను వారిపై మంచి ఇన్నింగ్సే ఆడాను. ఐపీఎల్ వచ్చాక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. సొంత జట్టు సభ్యులపైనే ఆడాల్సి వచ్చింది' అని తెలిపాడు.ఇక ప్రేక్షకుల గురించి మాట్లాడుతూ.. ఢిల్లీలో ఢిల్లీ జట్టుకు మద్దతిచ్చే బదులు.. అభిమానులు సచిన్, ద్రవిడ్, గంగూలీ, ధోనీల కోసం కేకలు వేసేవారని అప్పటి పరిస్థితులను గుర్తు చేసుకున్నాడు ఈ మాజీ డ్యాషింగ్ ఓపెనర్.ప్రస్తుతం ఐపీఎల్ 16వ సీజన్ జరుగుతోంది. కరోనా పరిస్థితుల తర్వాత.. తొలిసారి ప్రేక్షకుల మధ్య హోం గ్రౌండ్స్‌లో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. గతేడాది ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ తొలి మ్యాచ్‌లోనే సీఎస్కేను మట్టికరిపించి బోణీ కొట్టింది.

# టోర్నీలోని మిగతా మ్యాచుల్లో కేన్ విలియమ్సన్ ఆడడు

## గుజరాత్ టైటాన్స్ ప్రకటన




న్యూఢిల్లీ: గతేడాది ఛాంపియన్‌గా నిలిచి ఐపీఎల్ 16వ సీజన్ను ఘనంగా ప్రారంభించిన గుజరాత్ టైటాన్స్‌కు షాక్ తగిలింది. మినీ వేలంలో కొనుగోలు చేసిన కేన్ విలియమ్సన్ గాయం కారణంగా మిగతా టోర్నీకి దూరమవుతున్నట్లు గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం ప్రకటించింది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో జరిగిన టోర్నీ తొలి మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు కేన్ కాలికి గాయమైంది. దీంతో బ్యాటింగ్‌కు రాకపోవడంతో అతడి స్థానంలో సాయి సుదర్శన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఎంపిక చేసుకుని బ్యాటింగ్ ఆడించింది. ఇప్పుడు వైద్య పరీక్షల అనంతరం గాయంపై గుజరాత్ కీలక ప్రకటన చేసింది.''టాటా ఐపీఎల్ 2023 సీజన్‌కు కేన్ విలియమ్సన్ దూరమవుతున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయపడటంతో అతడికి విశ్రాంతి అవసరమని వైద్యబృందం తెలిపింది. త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం'' అని గుజరాత్ టైటాన్స్ పేర్కొంది. మినీ వేలంలో కేన్‌ను గుజరాత్ రూ. 2 కోట్లకు దక్కించుకుంది. గతేడాది వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నాయకత్వం వహించిన కేన్‌ను ఈసారి గుజరాత్ సొంతం చేసుకుంది. మిడిలార్డర్‌లోకీలకమవుతాడని భావించినప్పటికీ గాయం కారణంగా వైదొలగడం గుజరాత్‌కు షాకింగ్ లాంటి నిర్ణయమవుతుందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.

# నేను అందంగా లేనని ట్రోల్స్ చేశారు : ఉపాసన



ముంబయి: పెళ్లైన కొత్తలో తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు నటుడు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన చెప్పారు. శరీరాకృతిపరంగా తనపై పలువురు నెగెటివ్ కామెంట్స్ చేశారని అన్నారు. ట్రోల్స్ ఎదురైనప్పటికీ తాను ఏమాత్రం కుంగుబాటుకు గురికాలేదని.. ప్రస్తుతం తానొక ఛాంపియన్‌గా ఫీలవుతు న్నానని తెలిపారు. తాజాగా ముంబయిలో ఓ మీడియాతో మాట్లాడిన ఉప్సీ.. చరణ్‌తో తన రిలేషన్ గురించి ఆసక్తికర విషయాలు తెలిపారు. ''చరణ్ నేనూ కామన్ ఫ్రెండ్స్ వల్ల పరిచయమయ్యాం. మొదటి నుంచి తను నన్ను ఏదో ఒక విషయంలో ఛాలెంజ్ చేస్తూనే ఉండేవాడు. నేను కూడా తనకి సవాళ్లు విసిరేదాన్ని. అలా, మేమిద్దరం మరింత ఉన్నతంగా ఎదిగాం. మా మధ్య ప్రేమ మొదలైంది.మేమిద్దరం ప్రాక్టికల్గా ఆలోచిస్తుంటాం. 'నువ్వు ప్రేమలో పడటం కాదు.. ప్రేమలో వికసిస్తుంటావు' అని చరణ్ నాతో చెప్పాడు. ఆ మాట విని నేనెంతో ఆనందించా. రాను రాను చరణ్ చెప్పిన మాట నిజమేన నిపించింది. ఎందుకంటే ప్రతిరోజూ నా జీవిత భాగస్వామి నుంచి ఏదో ఒక విషయం నేర్చుకుం టూనే ఉన్నాను.నా ఆంటీ, సోదరి మా పెళ్లి విషయంలో కీలకపాత్ర పోషించారు. ఎందుకంటే మా ఇద్దరివి భిన్నమైన కుటుంబనేపథ్యాలు. నమ్మకం, ప్రశంసలు, కొన్ని సమయాల్లో రాజీలు పడుతూ మా బంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నాం'' ''చిన్నప్పటి నుంచి ప్రతి ఒక్కరూ నన్ను ఏదో ఒక విషయంలో జడ్జ్ చేస్తూనే ఉండే వారు. సమాజంలో ఉన్న ప్రతిఒక్కరూ ఇలాంటివి ఎదుర్కొన్నవారే. శరీరాకృతి, బ్యాక్‌గ్రౌండ్ ఇలా పలు విషయాల్లో విమర్శలు ఎదుర్కొం టాం. పెళ్లైన కొత్తలో నేనూ బాడీ షేమింగ్ ఎదుర్కొన్నా. నేను అందంగా లేనని, బాగా లావుగా ఉన్నానని, డబ్బు కోసమే చరణ్ నన్ను పెళ్లి చేసుకున్నాడని మాట్లాడారు. ఇలాంటి విమర్శలు చేసిన వాళ్లను నేను నిందించాల నుకోవడం లేదు. ఎందుకంటే, వాళ్లకు నాగురించి ఏమీ తెలియదు. అందుకే వాళ్లు అలా మాట్లాడి ఉండొచ్చు. గడిచిన పదేళ్లలో వాళ్లకు నా గురించి తెలిసింది. దానివల్ల ఇప్పుడువాళ్లకు నాపై అభిప్రాయం మారిపోయింది. విమర్శలను మనం తీసుకునే విధానంలో ఉంటుంది. ట్రోల్స్ వచ్చాయని నేను కుంగిపోలేదు. వాటిని జయించా. ఇప్పుడు నా విషయంలో నేను ఎంతో ఆనందంగా ఉన్నా. ఈ రోజు నేనొక ఛాంపి యన్గా ఫీలవుతున్నా. ఎందుకంటే ఆ విమర్శలను ఎలా ఎదుర్కొన్నానో నాకు మాత్రమే తెలుసు. నేను మరింత ధైర్యవంతురాలినయ్యాను'' అని ఉపాసన వివరించారు.

# ఆ బాధ నుంచి నేనింకా కోలుకోలేదు..




విడాకులు, మయోసైటిస్.. ఇలా తన జీవితంలో ఎదురైన క్లిష్ట పరిస్థితులపై ఇటీవల తరచూ స్పందిస్తున్నారు నటి సమంత. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె వైవాహిక బంధానికి స్వస్తి పలికిన నాటి రోజులను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఆ రోజులను ఆమె చీకటి క్షణాలుగా పేర్కొన్నారు. ఆ బాధ నుంచి తానింకా పూర్తిగా కోలుకోలేదంటూ వ్యాఖ్యానించారు. 'శాకుంతలం' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు సామ్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందులో భాగంగా.. విడాకులు తీసుకున్నప్పుడు తనపై వచ్చిన ట్రోల్స్ గురించి అడగ్గా.. ''ఆ సమయంలో నేను.. నా మనసుకు నచ్చినట్లు రియాక్ట్ అయ్యానంతే. అప్పుడు నాకు మద్దతుగా నిలిచినవారికి ధన్యవాదాలు'' అని సమంత తెలిపారు.

**కన్నీళ్లు చూశా..!**

''స్వతంత్ర భావాలు కలిగిన బలమైన మహిళగా మీరందరూ నన్ను అభివర్ణించవచ్చు. కానీ, నన్ను నేను అలా అనుకోవడం లేదు. నేనూ ఎన్నో కష్టాలు, కన్నీళ్లు, బాధలనూ చూశా. 'నాకు మంచే జరుగుతుందా?' అంటూ రోజూ మా అమ్మని అడుగుతూనే ఉండేదాన్ని. క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు చీకటి రోజులు చూశా. పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తుండేవి. ఆ ఆలోచనలు నన్ను నాశనం చేయకూడదని నిర్ణయించుకున్నా. ముందుకు అడుగు వేశా. కుటుంబసభ్యులు, స్నేహితులు నా వెంటే ఉన్నారు. వాళ్ల వల్లే నేను ఇప్పుడు ఇక్కడ ఉన్నాను. అయితే, ఆ బాధ నుంచి నేనింకా పూర్తిగా కోలుకోలేదు. ముందుతో పోలిస్తే చీకటి రోజులు ఎంతో తగ్గాయనే నమ్ముతున్నా. క్లిష్టమైన పరిణామాలు ఎదుర్కొన్న తర్వాతే మనలోని ధైర్యం పెరుగు తుంది. ఎప్పటికీ ఆ క్షణాలు అలాగే ఉండిపోవని తెలుసుకోవాలి'' అని సమంత వివరించారు.

## మనం సినిమా

# 'నాటు నాటు'కు ఆలియా భట్, రష్మిక స్టెప్పులు



ముంబయిలో నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ ప్రారంభో త్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్ స్టార్స్ సైతం హాజరయ్యారు. రెండో రోజు కూడా ఆదే స్థాయిలో పలువురు బాలీవుడ్ తారలు వేదికపై సందడి చేశారు. వారికి ఇష్టమైన పాటలకు స్టెప్పులు వేస్తూ హల్ చల్ చేశారు. వరుణ్ ధావన్, షారుఖ్ ఖాన్, రణవీర్ సింగ్, ఆలియా భట్, రష్మిక మందన్న ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్‌కు స్టెప్పులతో అదరగొట్టారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది.ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్‌కు రష్మికతో కలిసి ఆలియా భట్ స్టెప్పులతో అదరగొట్టేసింది. ఒకే వేదికపై ఇద్దరు స్టార్ హీరోయిన్స్ డ్యాన్స్ చేయడంతో అభిమానులు చప్పట్లతో హోరెత్తించారు. పలువురు బాలీవుడ్ తారలు సైతం వేదికపై డ్యాన్స్ చేశారు. రణవీర్ సింగ్ సైతం ప్రియాంక చోప్రాతో కలిసి స్టెప్పులేశారు. వరుణ్ ధావన్ డ్యాన్స్ చేస్తూ జిగి హడిద్ ను చేతులపై ఎత్తుకుని సందడి చేశారు. రెండు రోజుల పాటు సాగిన ఈ ఈవెంట్ లో పెనెలోప్ క్రజ్, టామ్ హాలండ్, జెండయా, సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, సబా ఆజాద్, దుల్కర్ సల్మాన్, కరణ్ జోహార్, కరీనా కపూర్, సైఫ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.ఆలియా భట్, రష్మిక మందాన చేసిన డ్యాన్స్ కు నెటిజన్స్ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇద్దరు స్టార్ హీరోయిన్స్ ఇలా కలిసి చేయడం సంతోషంగా ఉందంటూ విభిన్న రకాల కామెంట్స్ చేస్తున్నారు. సౌత్, నార్త్ హీరోయిన్స్ ఒకే ఈవెంట్ లో డ్యాన్స్ చేశారంటూ మరికొందరు సోషల్ మీడియాలో పోస్ట్ లు పెడుతున్నారు.

# 'బలగం' చూసి కన్నీళ్లు పెట్టుకున్న గ్రామస్థులు



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు అద్దంపడుతూ తెరకెక్కిన సరికొత్త చిత్రం 'బలగం'. చిన్న సినిమాగా విడుదలైన ఇది.. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగా ణలో భారీ ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే పాత రోజులను గుర్తు చేస్తూ.. తెలంగాణలోని పలు పల్లెటూర్లలో ఈ సినిమాని వీధుల్లో తెరలు కట్టి ప్రదర్శిస్తున్నారు. తాజాగా ఓ ఊరిలో ఈ చిత్రాన్ని తెర కట్టి ప్రదర్శించగా.. దానిని చూసిన గ్రామస్థులందరూ భావోద్వేగానికి గురయ్యారు. సినిమా క్లైమాక్స్‌కు వచ్చేసరికి ప్రతి ఒక్కరూ కన్నీరు పెట్టుకుంటూ కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోను ఓ నెటిజన్ ట్విటర్ వేదికగా షేర్ చేశాడు. 'బలగం' జనాల్లోకి వెళ్లిందని అన్నాడు. దీనిపై సినిమా హీరో ప్రియదర్శి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'జబర్దస్త్' కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకున్న వేణు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ప్రియదర్శి - కావ్యా కల్యాణ్‌రామ్ జంటగా నటించారు. దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాక ంపై హన్షిత్, హర్షిత దీనిని నిర్మించారు. విడుదలైన కొన్నిరోజుల్లోనే ఇది రెండు అంతర్జాతీయ అవార్డులను సైతం సొంతం చేసుకుంది. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్, బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ సినిమాటోగ్రఫీ విభాగాల్లో లాస్‌ఏంజిల్స్ సినిమాటోగ్రఫీ అవార్డులను ఇది అందుకుంది.

# సీనియర్ నటుడు కాస్ట్యూమ్స్ కృష్ణ కన్నుమూత





ప్రముఖ సినీ నటుడు కాస్ట్యూమ్స్ కృష్ణ తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. చెన్నైలోని తన స్వగృహంలోని కన్నుమూశారు. ప్రముఖ సినీ నటుడు, నిర్మాత కాస్ట్యూమ్స్ కృష్ణ కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ఆదివారం చెన్నైలోని తన స్వగృహంలోని తుది శ్వాస విడిచారు. విజయనగరం జిల్లా లక్కవరపు కోటకు చెందిన కృష్ణ.. కోడి రామకృష్ణ దర్శకత్వంలోని 'భారత్ బంద్' చిత్రంతో నటుడిగా వెండితెరకు పరిచయం అయ్యారు. ఆ తర్వాత విలన్, సహాయ పాత్రల్లో నటించి మెప్పించారు. అంతే కాకుండా చాలా సినిమాలకు కాస్ట్యూమ్ డిజైనర్‌గా కూడా పనిచేశారు. సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు పొందిన కాస్ట్యూమ్స్ కృష్ణ అసలు పేరు మాదాసు కృష్ణ. 1980ల్లో వచ్చిన ఎన్టీఆర్, ఏఎన్నార్, చిరంజీవి, వాణిశ్రీ, జయసుధ, జయప్రద, శ్రీదేవి లాంటి అగ్ర నటీనటులకు కాస్ట్యూమ్స్ అందించారు. నిర్మాతగానూ తన అదృష్టం పరీక్షించుకున్న కాస్ట్యూమ్స్ కృష్ణ.. ఇప్పటి వరకు 8 చిత్రాలను నిర్మించారు. దీంతో పాటు 'అల్లరి మొగుడు', 'దేవుళ్లు', 'విలన్', 'మా ఆయన బంగారం', 'శాంభవి ఐపీఎస్', 'పుట్టింటికి రా చెల్లి' లాంటి హిట్ సినిమాల్లో నటించారు కాస్ట్యూమ్స్ కృష్ణ. కాగా, పెళ్లిపందిరి చిత్రం తర్వాత సినిమాలకు దూరంగా ఉన్నారు కాస్ట్యూమ్స్ కృష్ణ.కాస్ట్యూమ్ డిజైనర్‌గా బిజీగా ఉన్న కృష్ణలో ఓ నటుడిని చూశారు దివంగత సీనియర్ దర్శకుడు కోడిరామకృష్ణ. ఆయనకు నటించాలనే ఆసక్తి లేకపోయినప్పటికీ ఎలాగో ఒప్పించారు. అలా కాస్ట్యూమ్స్ కృష్ణ భారత్ బంద్ సినిమాలో విలన్గా నటించారు. తొలి చిత్రంలోనే తనదైన విలనిజంతో ఆయన ఆకట్టుకున్నారు. తర్వాత నటుడిగా మళ్లీ ఆయన వెనుదిరిగి చూసుకోలేదు. నటుడిగా ఉన్న సమయంలోనే నిర్మాతగానూ మారారు. కృష్ణతో అశ్వత్థామ, అరుంధతి (పాత ఇసనిమా), పెళ్లి పందిరి వంటి సినిమాలను నిర్మించారు.కాస్ట్యూమ్స్ కృష్ణ మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. కాస్ట్యూమ్స్ కృష్ణ మరణ వార్త విని బాధ కలిగిందని.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానంటూ నిర్మాత దిల్ రాజు ట్వీట్ చేశారు. సినీ ఇండస్ట్రీలో వరుస విషాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మలయాళ నటుడు ఇన్నోసెంట్(75) కన్నుమూశారు. మార్చి 3వ తేదీ నుంచి కేరళ.. కొచ్చిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. కరోనా ఇన్ఫెక్షన్, శ్వాసకోశ వ్యాధులు, వివిధ అవయవాల వైఫల్యం వల్ల ఇన్నోసెంట్ మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు ఓ ప్రకటనలో వెల్లడించాయి. అంతకుముందు.. ఫిబ్రవరి 2న తెలుగు చిత్ర పరిశ్రమ దిగ్గజ దర్శకుడు, కళా తపస్వి కె.విశ్వనాథ్ కన్నుమూశారు.

# పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన 'కాంతార' హీరో



'కాంతార' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు హీరో రిషబ్ శెట్టి. భాషతో సంబంధం లేకుండా భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నాడు. తాజాగా ఈ క్రేజీ హీరోకు సంబంధించిన ఓ వార్త కన్నడ నాట చర్చనీయాంశంగా మారింది. రిషబ్ త్వరలోనే రాజకీయాల్లోకి రానున్నాడనే వార్త గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. తాజాగా ఈ విషయంపై కాంతార హీరో క్లారిటీ ఇచ్చాడు.ట్విట్టర్‌లో రిషబ్ ఫొటో షేర్ చేసిన ఓ జర్నలిస్ట్ 'రిషబ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. ఇది ఈ రోజు అతిపెద్ద వార్త' అని రాసి రిషబ్‌ను ట్యాగ్ చేశారు. ఆ ట్వీట్‌కు రిషబ్ రిప్లై ఇస్తూ.. ''నేను రాజకీయాల్లోకి రానున్నానంటూ వస్తోన్న వార్త నిజం కాదు. ఇది రూమర్ మాత్రమే. నేను పాలిటిక్స్‌లోకి రావడం లేదు'' అని స్పష్టం చేశారు. ఇప్పటికే కొంతమంది తన పార్టీలో చేరారని కూడా రాస్తున్నారంటూ నవ్వుతున్న ఎమోజీలను రిషబ్ పోస్ట్ చేశారు. 'మీరు రాజకీయాల్లోకి రండీ మేము మద్దతు ఇస్తామని' కొందరు అభిమానులు కామెంట్స్ పెట్టగా.. రిషబ్ వారికి కూడా రిప్లై ఇచ్చారు. తనకు రాజకీయపరమైన మద్దతు వద్దన్నారు. తన సినిమాలను ఆదరిస్తే చాలని చెప్పారు. తనపై ఇంత ప్రేమాభిమానాలు చూపుతోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం ఈ ట్వీట్లు సోషల్‌మీడియాలో వైరలవుతు న్నాయి. చిన్న సినిమాగా విడుదలై కోట్లు వసూళ్లు చేసిన 'కాంతార' సినిమా రెండో భాగం కోసం సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇటీవల ఈ సీక్వెల్‌పై రిషబ్ మాట్లాడారు. రెండో భాగం సీక్వెల్ కాదని ప్రీక్వెల్ అని పేర్కొన్నారు. దానికి ముందు జరిగిన సంఘటనలను రెండో భాగంలో చూపనున్నట్లు చెప్పారు. అలాగే పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రీక్వెల్‌ను 2024లో విడుదల చేసే అవకాశమున్నట్లు చెప్పారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.